# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 27-03-2024 | సంపుటి: 17 | సంచిక: 17 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## గాజాలో కాల్పుల విరమణకు ఐరాస ఆదేశం

**రంజాన్ వేళ ఐరాస భద్రత మండలి తీర్మానం**



గాజా,మార్చి26: తొలిసారి గాజాలో కాల్పుల విరమణపై ఐక్యరాజ్యసమితి కీలక తీర్మానం చేసింది. ముస్లింల పవిత్ర పండుగ అయిన రంజాన్ మాసం సందర్భంగా గాజాలో కాల్పులు విరమించాలని కోరుతూ మిగతా 2లో..

## బీఆర్ఎస్‌కు మరో షాక్

**మైనంపల్లితో మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి భేటీ**
**త్వరలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునే అవకాశం**



హైదరాబాద్,మార్చి26: బీఆర్ఎస్ నుంచి వలసలు కంటిన్యూ అవుతన్నాయి. ఇప్పటికే చాలా మంది నేతలు అధికార కాంగ్రెస్, బీజేపీ వైపు వెళ్లిపోయారు.. ఇంకా వెళ్లిపోతున్నారు కూడా. తాజాగా ఈ జాబితాలోకి నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కూడా మిగతా 2లో..

# తీహార్ జైలుకు కవిత

**ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు 14రోజుల రిమాండ్**

- కోర్టు ఆదేశాలతో తీహార్ జైలుకు తరలించిన పోలీసులు
- కడిగిన ముత్యంలా బయటికి వస్తా
- ఇది మనీలాండరింగ్ కేసు కాదు..
- పొలిటికల్ లాండరింగ్ కేసు
- తాత్కాలికంగా జైల్లో పెడతారు
- మా ఆత్మ స్థైర్యాన్ని దెబ్బ తీయలేరు
- తప్పుడు కేసు, ఇది రాజకీయ కుట్ర

**మీడియాతో కవిత కీలక వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ,మార్చి26: ఢిల్లీ లిక్కర్ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు రౌస్ అవెన్యూ కోర్టు మంగళవారం 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఏప్రిల్ 9 వరకూ ఆమెకు రిమాండ్ విధించగా.. అధికారులు ఆమెను తీహార్ జైలుకు తరలించారు. ఈ కేసులో కస్టడీ ముగియడంతో ఈడీ అధికారులు మిగతా 2లో..

# టార్గెట్ 14 ఎంపీ సీట్లు..

- 100 రోజుల పాలనకు లోక్‌సభ ఎన్నికలు రెఫరెండం
- అన్నివర్గాలకు కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం
- సర్వేల ఆధారంగానే ఎంపీ అభ్యర్థులను ఎంపిక
- క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయం సేకరించాం

**చేవెళ్ల నియోజకవర్గ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్,మార్చి26: తెలంగాణలో 14 ఎంపీ సీట్లు గెలవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ వ్యూహాలకు పదునుపెడుతోంది. తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించింది. జనజాతర పేరుతో నిర్వహించే ఈ సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ పాల్గొననున్నారు. తుక్కుగూడ బహిరంగ సభ ద్వారా ఎన్నికల శంఖారావాన్ని పూరించాలని కాంగ్రెస్ భావిస్తోంది. మరోవైపు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా బలాబలాలపైనే కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే మాల్కాజ్ గిరి లోక్ సభ నియోజకవర్గ క్యాంపు ఆఫీస్ లో చేవెళ్ల నియోజకవర్గ నాయకులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల లోక్ సభ అభ్యర్థి రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన నేతలు ఈ భేటీకి హాజరయ్యారు. తెలంగాణలో 14 ఎంపీ సీట్లు గెలవాలని మిగతా 12లో..



# వేసవి తాగునీటికి కొరత లేదు


- రిజర్వాయర్లలో తగుమోతాదులో నీరు
- కలెక్టర్లతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్,మార్చి26: రాష్ట్రంలోని మూడు ప్రధాన రిజర్వాయర్లలో సరిపడా నీటి లభ్యత ఉందని.. ప్రస్తుత వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి స్పష్టం చేశారు. తాగునీటి సరఫరాపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటికే 'సమ్మర్ యాక్షన్ ఎ÷-లాన్'ను రూపొందించి జిల్లాలకు నిధులు విడుదల చేయాలని చెప్పారు. మిగతా 12లో..

## 40 ఏండ్ల రాజకీయ జీవితంలో నిజాయితీగా ఉన్నా

- మీడియా వాస్తవాలు తెలుసుకుని రాయాలి
- తనపై కేసులు పెట్టాలని అనేకమంది ప్రయత్నాలు
- విజయ్ ఎవరో నాకు పరిచయం లేదు

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



హైదరాబాద్,మార్చి26: మీడియా వాస్తవాలు తెలుసుకుని రాయాలన్నారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు . తన 40 ఏండ్ల రాజకీయ జీవితంలో నిజాయితీగా ఉన్నాయని అన్నారు. మిగతా 12లో..

# ఫోన్ ట్యాపింగ్‌లో రెండో బాధితున్ని నేనే

**రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు**




హైదరాబాద్,మార్చి26: ఫోన్ ట్యాపింగ్‌పై మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌లో మొదటి బాధితుడు సీఎం రేవంత్ రెడ్డి అయితే.. రెండో వ్యక్తిని తానేనన్నారు రఘునందన్ రావు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డ ఇద్దరు మాజీ మంత్రులు సోమవారం సమావేశమయ్యారని, వారు విదేశాలకు పారిపోవడానికి ప్లాన్ చేసుకుంటున్నారని, ఆ ఇద్దరి పాస్ పోర్టులు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్, %మీాజ% నవీన్ రావులను అరెస్ట్ చేయాలన్నారు. బీఎల్ సంతోష్ ను మిగతా 12లో..

## ఫోన్ ట్యాపింగ్‌తో ఆఫీసర్ల సొంత పనులు

- భారీగా అక్రమ ఆస్తులు కూడబెట్టుకున్న అధికారులు!!
- టాపింగ్ వ్యవహారంలో వెలుగులోకి సంచలన విషయాలు

హైదరాబాద్,మార్చి26: ఫోన్ టాపింగ్ వ్యవహారంలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్‌తో ఆఫీసర్లు తమ సొంత పనులను చక్కబెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ ద్వారా మిగతా 12లో..



# తుది దశకు కాంగ్రెస్ అభ్యర్థుల లిస్ట్..

**సామాజిక సమీకరణాలు, సర్వేల ఆధారంగా ఎంపిక**

**ఆశావహుల మధ్య నెలకొన్న పోటాపోటీ**



హైదరాబాద్,మార్చి26: అబ్ కీ బార్.. చార్ సౌ పార్.. అంటూ దేశవ్యాప్తంగా నినదిస్తోన్న భారతీయ జనతా పార్టీ.. తెలంగాణలో డబుల్ డిజిట్ టార్గెట్‌తో లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమైంది. 17 స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించింది. అటు బీఆర్ఎస్ సుదీర్ఘ కసరత్తు, చర్చలు, వడపోతల అనంతరం విడతల వారీగా అభ్యర్థులందరి పేర్లను వెల్లడించింది. అయితే కాంగ్రెస్ మాత్రం అభ్యర్థుల ప్రకటనలో వెనకబడి పోయింది. ఇప్పటిదాకా రెండు లిస్ట్‌లు ప్రకటించింది. అందులో 9మంది పేర్లను మాత్రమే ఫైనల్ చేసింది. మిగతా 8 స్థానాలను పెండింగ్‌లో పెట్టింది. ఆ సెగ్మెంట్‌లలో ఆశావహుల మధ్య పోటాపోటీ నెలకొంది. ఆత్రం సుగుణ.. డాక్టర్ సుమలత.. వీళ్లిద్దరూ ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు. సీటు కేటాయిస్తే కచ్చితంగా గెలిచి చూపిస్తామని కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. నిజామాబాద్‌లో జీవన్ రెడ్డి, సునీల్ రెడ్డి మధ్య పోటాపోటీ నెలకొంది. ఎవరి స్టైయిల్‌లో వాళ్లు అధిష్ఠానాన్ని మిగతా 12లో..

**తెలంగాణలో ఎంపీ అభ్యర్థుల్ని ప్రకటించి ఎన్నికల సంగ్రామానికి బీజేపీ, బీఆర్ఎస్ సిద్ధమయ్యాయి. కాంగ్రెస్ మాత్రం రెండు విడతల్లో 9మంది అభ్యర్థులను మాత్రమే ప్రకటించింది. మరో 8 స్థానాలను పెండింగ్‌లో పెట్టింది. ఆ 8 స్థానాల కోసం 16మంది ఆశావహులు పోటీపడుతున్నారు. మరి అధిష్ఠానం ఎవరిని ఫైనల్ చేస్తుంది? వాళ్ల పేర్లను ఎప్పుడు అనౌన్స్ చేయబోతోంది? అన్న దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది.**

# సంపాదకీయం

## ఎంతకాలమీ పర్యావరణ విధ్వంసం !

దేశంలో ఎండలు ముదరుతున్నాయి. పట్టణాల్లో ఎండల తీవ్రత తీవ్రంగా ఉంటోంది. గ్రామాల్లోనూ ఎండలు మంటపుట్టిస్తున్నాయి. మంచినీటి కొరత, సాగునీటి కొరత తీవ్రంగా మారింది. కోతుల బెడద కారణంగా గ్రామాల్లో ఇంటిముందున్న చెట్లను నరికి వేసారు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయమయ్యింది. పచ్చదనం అన్నది లేకుండా పల్లెల్లో ఉన్న చెట్లను ఎక్కడిక్కడ నరికి వేశారు. గతంలో ఇంటిముందు ఉండే చెట్లను కూడా డబ్బుకోసం అమ్ముకున్నారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా చెట్లను తెగనరికి వేస్తున్నారు. అందుకే తెలుగు రాష్ట్రాలు ఎండవేడిమికి అతలాకుతలం అవుతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజు రోజుకూ పెరిగి పోతున్నాయి. మండే ఎండలకు తోడు పలురాష్ట్రాల్లోను తాగునీటికి కటకట ప్రారంభం అయింది. మూడునుంచి నాలుగు డిగ్రీలు సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా నమోదవు తుండటంతో ప్రజలు బేజారెత్తుతున్నారు. ఉదయం నుండే మొదలవుతున్న ఎండవేడిమి సాయంత్రం అయినా ఎక్కడా తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలో మన వాతావరణంలో మార్పులు రావడం లేదు. చల్లదనం కోసం కూలర్లు, ఎసిలు వాడుతున్నారు. దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతోంది. ఇదే సందర్భంలో కాలుష్యాన్ని కొని తెచ్చుకుంటున్నాం. మొక్కలు నాటడం,పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న విషయాలను పక్కన పెట్టాం. అందమైన ఇల్లు కట్టుకుంటున్న వారు సైతం నాలుగు మొక్కలు నాటాలన్న స్పృహ లేకుండా పోతున్నది. ఇంతకాలం మొక్కలు నాటేందుకు కొందరు చేసిన ప్రయత్నాలు..కేవలం ఫోటోలకు పోజులిచ్చే కార్యక్రమంగా మారింది. తమ ఇళ్లల్లోనే ఓ మొక్కను నాటి గ్రీన్ ఛాలెంజ్ అని ప్రచారం చేసుకున్నారు. నిజానికి గ్రీన్ ఛాలెంజ్ అంటే గ్రామాల రూపురేఖలు మారాలి. కానీ అలా జరగడం లేదు. ప్రస్తుత పరిస్తితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పు కోవాలి. అడవులను నరకడం, కాంక్రీట్ జంగల్‌ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు ఇందుకు కారణ మయ్యాయి. దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగిస్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా విధ్వంసం జరుగుతున్నా దానిని అడ్డుకునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటి లే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. అంటువ్యాధుల నివారణకు పరిశుభ్రత ముఖ్యమని హెచ్చరిస్తున్నా ప్రజలు చలించడం లేదు. అకాల వర్షాలు..తట్టుకోలేని ఎండలు..తట్టుకోలేని చలిగాలులు మనలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. పాలకులకు ఇవేవీ పట్టడం లేదు. ఎందుకంటే ఉన్నన్నాళ్లూ పదవి అనుభవించి.. తదుపరి ఏమైతే మాకేంటన్న ధోరణిలో ఉన్నారు. కరోనాతో గత రెండేళ్లపాటు పరిశుభ్రత, పారిశుద్యానికి పెద్దపీట వేశారు. పరిసరాల ను ఎప్పటి కప్పుడు క్లీన్ చేయిం చారు. వీధులను శానిటైజ్ చేసే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టారు. సెకండ్ వేవ్ అంతకన్నా తీవ్రంగా ఉన్నా ...థర్డ్‌వేవ్ అంతంతమాత్రంగానే ముగియడంతో మళ్లీ యధాతథ స్థితికి వచ్చారు. ముందులాగా పారిశుధ్య పనులు లాంటివి ఎందుకనో చేయడం లేదు. ప్రజలను వారి మానాన వారిని వదిలేశారు. దీంతో కాలుష్యం మళ్లీ పెరుగుతోంది. ఎక్కడిక్కడ చెత్తకుప్పలు పేరుకు పోతున్నాయి. ప్లాస్టిక్ వాడకంతో కాలువల్లో అవన్నీ నిండి మురుగునీటి పారుదల అస్తవ్యస్తంగా తయారయ్యింది. దేశ వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. ప్రజలు కూడా చెత్తను బయటకు విసిరేసి చోద్యం చూస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యత కాదన్న రీతిలో కాలం గడిపేస్తున్నారు. చెత్త పేరుకుపోయిందని ..అందుకు ప్రభుత్వానిదే బాధ్యతన్నట్లుగా దీరాలు తీస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం లాంటి విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దగా పట్టింపు లేకుండా ఉన్నాయి. అందుకే ఏటా మొక్కలు నాటుతున్నా..భూగర్భ జలాలు ఇంకేలా చేస్తున్నా.. ఏయేటికాయేడు దేశంలో ఎండలు మండిపోతున్నాయి. పర్యావరణ విధ్వంసం పై దృష్టి పెట్టకపోవడంతో భానుడు చెలరేగిపోతున్నాడు. ఎండ వేడిమి, వడగాడ్పు లతో ప్రజలు అల్లాడి పోతున్నారు. ఉత్తరభారతం అయితే మరీ నిప్పుల కొలిమిలా తయారవుతోంది. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ యేడు చలికాలం వణికిస్తే..ఎండాకాలం ఉడికిస్తోంది. ఇలాంటి విపరీత వాతావరణ పరిస్థితులకు మనం చేస్తున్న విధ్వంసం కారణమని గుర్తించడం లేదు. పాలకులతో పాటు.. ప్రజలు కూడా ఇందుకు బాధ్యులే. కొన్ని రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. మేఘాలు తొలగిపోయి పూర్తిగా పొడి వాతావరణం ఏర్పడడంతో సూర్యుని కిరణాలు నిటారుగా తాకుతుం డటంతో రేడియేషన్ పెరిగి భూమి బాగా వేడెక్కి ఉష్ణోగ్రతలు పెరుగు తున్నాయి. మే వరకు ఇదే పరిస్థితి కొనసాగనుందని వాతావరణశాఖ నిపుణులు చెబుతున్నారు. దీనిని కనీసం కొంతయినా తగ్గించడానికి కొంతమేరకు అయినా పరిసరాల పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలి. ఇందుకోసం నిరంకుశంగా అయినా ప్రభుత్వాలు ప్రజలను హెచ్చరించాలి. ప్రచండ భానుడి ప్రతాపానికి దేశం అల్లాడుతోందని ఊరుకుంటే ఇకముందు కూడా ఇలాగే ఉంటుంది. ప్రధానంగా గతంలో ఎన్నడూ లేని విధంగా మంచినీటి సమస్య కూడా తీవ్రం అయ్యింది. ఇలాగే మనం ముందుకు సాగితే దేశం ఎడారిగా మారుతుందనడంలో సందేహం లేదు. ఏటా ఎండాకాలం బాధలను వానాకాలంటో గుర్తుంచుకోక పోవడం వల్ల మంచినీటి సమస్యలు పునరావృతం అవుతున్నాయి. తాగునీరు కాదుకదా రోజువారీ వాడకానికి సరిపడా నీటికి కూడా కటకట తప్పడం లేదు. ప్రధాన జలాశయాలు అడుగంటి పోవడంతో భూగర్భ జలాలు పాతాళానికి చేరుకుంటున్నాయి. పాలకులు కూడా కఠినంగా చర్యలు తీసుకుని పర్యావరణ విధ్వంసాన్ని ఆపకపోతే రానున్న రోజులు మరింత భయంకరంగా ఉండడం ఖాయమని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తు న్నారు. ఇంతకాలం మనం చేసిన విధ్వంసం కారణంగానే అన్ని ప్రాంతాల్లో సాధారణం కన్నా మించి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కనీసం ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటుతూ పోయినా కొంతయినా ఉపశమనం లభించేది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే కరోనాలాంటి వైరస్‌లు ఇకముందు కూడా దాడి చేస్తాయని గుర్తించాలి. ప్రభుత్వాలను తిడుతూ కూర్చునే బదులు మన ఇంటినుంచే పరిశుభ్రత అన్నది అలవాటు కావాలి. మంచి అలవాట్లను ఊరూవాడా విస్తరింప చేసుకోవాలి.

## కర్నాటక బీజేపీలో మళ్లీ 'గాలి' రాజకీయం !

బెంగళూరు, మార్చి 26:
ఎట్టకేలకు గాలి జనార్ధన్ రెడ్డి ఘర్ వాపసీ చేశారు. మరోసారి కమలం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీ తరఫున గతంలో ఎమ్మెల్సీ గా మంత్రిగా పని చేసిన నేపథ్యం ఉన్న జనార్ధన్ రెడ్డిని ఆ పార్టీ చాలా కాలం కిందట సస్పెండ్ చేసింది. మైనింగ్ కేసుల వ్యవహారం అప్పుడే జనార్ధన్ రెడ్డికి తమకు సంబంధం లేదని గొప్పగా చెప్పింది కమలం పార్టీ. అయితే అప్పట్లో ఆ సస్పెన్షన్ కేవలం జనార్ధన్ రెడ్డి మీదే. బీజేపీలో ఆయన అనుచరగణం మాత్రం కొనసాగింది.జనార్ధన్ రెడ్డి సోదరుడు, ఇతర కుటుంబ సభ్యులు, ఇంకా అనుచరులు అంతా బీజేపీలో ఎంపీ, ఎమ్మెల్యే హోదాల్లో కొనసాగారు. కీలక నేతలుగానే వ్యవహరించారు. అయితే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో జనార్ధన్ రెడ్డి బీజేపీ అభ్యర్థిత్వాన్ని డిమాండ్ చేశారు. కానీ కమలం పార్టీ నో చెప్పింది! జనార్ధన్ రెడ్డికి గానీ ఆయన భార్యకు గానీ టికెట్ కేటాయింపుకు బీజేపీ నో చెప్పింది. దీంతో జనార్ధన్ రెడ్డి సొంత కుంపటి పెట్టుకున్నారు. తను, తన భార్య, మరి కొందరు అనుచరులను బరిలోకి దించారు. అయితే సొంత కుటుంబీకులే ఆయన వెంట నడవలేదు. జనార్ధన్ రెడ్డి సోదరుడికి, అనుచరుడిగా పేరున్న శ్రీరాములుకు బీజేపీ టికెట్లు దక్కాయి. అయితే జనార్ధన్ రెడ్డి దెబ్బకు బీజేపీకి చుక్కలు కనిపించాయి. బళ్లారి ప్రాంతంలో పలు సీట్లలో జనార్ధన్ రెడ్డి తిరుగు బాటు వల్ల బీజేపీకి తీరని నష్టం జరిగింది. బీజేపీని ధిక్కరించి గాలి ఎమ్మెల్యేగా నెగ్గారు. బీజేపీ తరఫున పోటీ చేసిన ఆయన కుటుంబీకులు, మాజీ అనుచరులకు ఓటమి తప్పలేదు! బళ్లారి టౌన్లో కూడా జనార్ధన్ రెడ్డి భార్య ఓట్లు చీల్చడంతో కాంగ్రెస్ విజయం సునాయాసం అయ్యింది. మరి ఈ అనుభవం నేపథ్యంలోనో ఏమో కానీ.. జనార్ధన్ రెడ్డితో బీజేపీ రాజీకొచ్చింది. ఎమ్మెల్యే హోదాలోని జనార్ధన్ రెడ్డి తన పార్టీని బీజేపీలోకి విలీనం చేశారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికలప్పుడు తిరుగుబాట్లు చేసిన వారిని బీజేపీ బుజ్జగించుకుంటోంది. జగదీష్ షెట్టర్ ను తిరిగి చేర్చుకుంది, ఇప్పుడు జనార్ధన్ రెడ్డితో రాజీని చేసుకుంది. మరి వచ్చే ఎన్నికల్లో గాలి ప్రభావం ఏ మేరకు ఉంటుందో చూడాలి!

# తీహార్ జైలుకు కవిత

మొదటిపేజీ తరువాయి..

ఆమెను ఉదయం న్యాయస్థానం ఎదుట హాజరు పరిచారు. మళ్లీ తమ కస్టడీకి ఇవ్వాలని కోర్టును ఈడీ కోరగా అందుకు నిరాకరించిన న్యాయస్థానం కవితకు రిమాండ్ విధించింది. ఇప్పటికే రెండుసార్లు కస్టడీకి ఇచ్చామని.. మరోసారి ఇవ్వలేమని పేర్కొంటూ రిమాండ్ విధించింది. మరోవైపు, కవిత బెయిల్ పిటిషన్ పై ఉత్కంఠ కొనసాగుతోంది. తన పిల్లలకు పరీక్షలు ఉన్నందున మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కవిత కోర్టును కోరారు. అయితే, దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన ఈడీ అధికారులు కేసు దర్యాప్తు పురోగతిలో ఉందని.. పలువురు నిందితులను ఇంకా ప్రశ్నిస్తున్నట్లు న్యాయస్థానానికి వివరించారు. ఇరువైపులా వాదనలు విన్న కోర్టు.. బెయిల్ పిటిషన్ పై ఏప్రిల్ 1న విచారణ చేపట్టనున్నట్లు వెల్లడించింది. కవితను మళ్లీ తమ కస్టడీకి అప్పగించాలని ఈడీ అధికారులు న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. 'కవిత సమాజంలో చాలా పలుకుబడి ఉన్న వ్యక్తి. ఆమెకు బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉంది. సాక్ష్యాధారాలను ధ్వంసం చేసే అవకాశం ఉంది. దీని వల్ల దర్యాప్తునకు తీవ్ర విఘాతం కలుగుతుంది. లిక్కర్ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. కవిత పాత్రకు సంబంధించి లోతైన దర్యాప్తు చేస్తున్నాం. ఆర్థిక నేరాల దర్యాప్తు చాలా కఠినమైనది. పథకం ప్రకారమే ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారు. కవితను జ్యుడీషియల్ కస్టడీకి పంపాలి.' అని ఈడీ కోర్టుకు తెలిపింది. అయితే, ఇప్పటికే రెండుసార్లు కవితను కస్టడీకి ఇచ్చామని.. మరోసారి కుదరదని కోర్టు స్పష్టం చేసింది. కవితకు ఏప్రిల్ 9 వరకు రిమాండ్ విధించింది. మంగళవారం ఉదయం కోర్టుకు హాజరు పరిచిన క్రమంలో కవిత మీడియాతో మాట్లాడారు. 'నాపై తప్పుడు కేసు పెట్టారు. ఇది మనీ లాండరింగ్ కేసు కాదు.. పొలిటికల్ లాండరింగ్ కేసు. ఈ కేసులో కడిగిన ముత్యంలా బయటకు వస్తా. తాత్కాలికంగా నన్ను జైలులో పెట్టొచ్చు. కానీ నా ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీయలేరు. ఇప్పటికే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తి బీజేపీలో చేరాడు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మరో వ్యక్తి బీజేపీలో చేరారు. మూడో వ్యక్తి రూ.50 కోట్లు బాండ్ల రూపంలో బీజేపీకి ఇచ్చారు.' అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. కాగా, కోర్టుకు వెళ్తున్న సమయంలో జై తెలంగాణ.. జై కేసీఆర్ అంటూ ఆమె నినాదాలు చేశారు. కోర్టుకు హాజరుపరిచిన సమయంలో కవిత మీడియాతో మాట్లాడారు. ఇది మనీలాండరింగ్ కేసు కాదు.. పొలిటికల్ లాండరింగ్ కేసు అని అని అన్నారు. ఈ కేసులో కడిగిన ముత్యంలా బయటకు వస్తానని చెప్పారు. తాత్కాలికంగా జైల్లో పెడతారు..మా ఆత్మ స్థైర్యాన్ని దెబ్బ తీయలేరు అని అన్నారు. తప్పుడు కేసు, ఇది రాజకీయ కుట్ర అని చెప్పారు. మనీ లాండరింగ్ కేసు కాదిది, పొలిటికల్ లాండరింగ్ కేసు లా ఉందన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తి బీజేపీ లో చేరారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న మరో వ్యక్తి బీజేపీ కూటమి లో పోటీ చేస్తున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న మూడో వ్యక్తి బీజేపీకి 50 కోట్ల విరాళాలు ఇచ్చారని తెలిపారు ఎమ్మెల్సీ కవిత.



# పాక్‌లో ఆత్మాహుతి దాడి

## ఐదుగురు చైనా ఇంజనీర్లు మృతి

ఇస్లామాబాద్,మార్చి26: పాకిస్థాన్ లో మరో ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ దాడిలో ఐదుగురు చైనా జాతీయులు మృతి చెందారు. వీరిలో పాటుగా ఓ స్థానికూడా మరణించాడు. చైనీస్ ఇంజనీర్లు ప్రయాణిస్తున్న కాన్వాయ్ పై దాడి జరిగింది. దీంతో అందులో ఉన్న వారు అక్కడికక్కడే మరణించారు. పాకిస్థాన్ లోని ఖైబర్ పఖ్తుంక్వా ప్రావిన్స్ లో ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ దాడిలో ఐదుగురు చైనీస్ ఇంజనీర్లు మృతి చెందారు. వారు ప్రయాణిస్తున్న కాన్వాయ్ పై దాడి జరిగిన క్రమంలో భారీ పేలుడు సంభవించింది. దీంతో చైనీయులతో పాటుగా ఓ స్థానికుడు మరణించినట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. ఈ ఆత్మాహుతి దాడిపై సమాచారం అందిన వెంటనే.. స్థానిక పోలీసులు అక్కడికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. ఇస్లామాబాద్ నుంచి దాసులో తమ క్యాంప్ నకు చైనా ఇంజనీర్ల కాన్వాయ్ వెళుతుండగా పేలుడు పదార్థాలు నింపిన వాహనం వారి కాన్వాయ్ ను ఢీకొట్టింది. చైనీస్ కాన్వాయ్ లోయలోకి పడపోయి.. భారీగా మంటలు వ్యాపించాయి. దీంతో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో కొందరు కాన్వాయ్ నుంచి ప్రాణాలతో బయటపడ్డారని పాక్ పోలీసులు తెలిపారు. అయితే దాసు ప్రాంతంలో గతంలో కూడా చైనా జాతీయులను లక్ష్యంగా చాలా దాడులు జరిగాయి. అయితే ఈ ఆత్మాహుతి దాడి ఘటనను పాకిస్థాన్ దేశాధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ తీవ్రంగా ఖండించారు. చైనా జాతీయుల మృతికి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. పాక్ లోని ఎన్ని వ్యతిరేక శక్తులు ఉన్నాసరే పాక్-చైనా మధ్య స్నేహాన్ని దెబ్బతీయలేవని జర్దారీ వెల్లడించారు. ఈ ఆత్మాహుతి దాడికి తమదే బాధ్యత అని ఇంకా ఏ ఉగ్రవాద సంస్థ కూడా అధికారికంగా ప్రకటన చేయలేదు. దీంతో పాక్ పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు.ఇదే ప్రాంతంలో 2021లో బస్ పై బాంబు దాడి జరగగా.. 9 మంది చైనా జాతీయలతో పాటుగా మరి కొంద మంది పాక్ జాతీయులు మరణించారు. ఇక 2023 ఆగస్ట్ లో పాకిస్తాన్ లోని బెలూచిస్తాన్ ప్రావిన్స్ లో చైనా ఇంజనీర్ల కాన్వాయ్ పై సాయుధ రెబెల్స్ దాడి చేశారు.

# వాలంటీర్ల జీవితాలు మారుస్తా

## యువతకు సామాజిక బాధ్యత ఉండాలి

## వైసీపీ ప్రభుత్వ పాలనలో ఉపాధి, ఉద్యోగాల కొరత

## జాబ్ కేలండర్ పేరుతో యువతను మోసం చేస్తున్న జగన్

## టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



కుప్పం,మార్చి26 :
కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తున్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు యువతతో భేటీ అయ్యారు. యువతకు సామాజిక బాధ్యత ఉండాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక యువత ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏటా జాబ్ కేలండర్ విడుదల చేస్తామని సీఎం వైఎస్ జగన్ యువతను మోసం చేశారని చంద్రబాబు విమర్శించారు. గత ఐదేళ్లలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టలేదని మండిపడ్డారు. ఎన్నికల ముందు మాత్రం డీఎస్సీ పేరుతో హడావుడి చేస్తున్నారని విమర్శించారు. గ్రూప్-1 ఉద్యోగాలను నచ్చినవారికి ఇచ్చుకున్నారని ఆరోపించారు. ఏపీని క్షాపాడుకునేందుకు పొత్తులు పెట్టుకున్నామని చంద్రబాబు తెలిపారు. టీడీపీ, జనసేన , బీజేపీ అందుకే కలిశాయన్నారు. జెండాలు వేరైనా.. అజెండా మాత్రం ఒక్కటేనని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.వైసీపీ నేతలు భూములు కొల్లగొడుతున్నారని చంద్రబాబు ఆరోపించారు. సర్వే నంబర్స్ మార్చి ప్రజల భూములను ఆక్రమించుకుంటున్నారని తెలిపారు.



సొంత నియోజకవర్గం కప్పంలోనూ తనకు బెదిరింపులు తప్పటం లేదన్నారు. ఇక ఏపీలో సామాన్యుల పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలన్నారు. ఏపీలో ఖనిజ సంపదను వైసీపీ నేతలు దోపిడీ చేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయని మండిపడ్డారు. ఇలా అడ్డదారుల్లో డబ్బు సంపాదించడమే లక్ష్యంగా వైసీపీ నేతలు ఉన్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో జే బ్రాండ్ మద్యాన్ని నిషేధిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఏపీని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. తన హయాంలో యువతకు ఐటీ ఉద్యోగాలతో కొత్తదారి చూపించానని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అక్రమార్కుల చేతుల్లో పడితే చాలా ప్రమాదకరమని చంద్రబాబు హెచ్చరించారు. పారదర్శకంగా జరగాల్సిన పాలనలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపించారు. టెండర్స్ లోనూ అక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి నియోజకవర్గానికి అభివృద్ధి ప్రణాళిక రూపొందిస్తామని చంద్రబాబు ప్రకటించారు. మండల కేంద్రాల్లో వర్క్ స్టేషన్లు నిర్మిస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఇంటి నుంచే పని చేసుకునే వెసులుబాటు కల్పిస్తామని చెప్పారు. వాలంటీర్లు నెలకు రూ.30 వేల నుంచి రూ.50 వేలు సంపాదన వచ్చేలా వారికి స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా శిక్షణ ఇస్తామన్నారు. వారి జీవితాలు మారుస్తామన్నారు.

# బీఆర్ఎస్‌కు మరో షాక్

మొదటిపేజీ తరువాయి..

చేరిపోయారు. మంగళవారం మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో ఆయన భేటీ అయ్యారు. ఆయన నుంచి క్లారిటీ రావడంతో రేపో మాపో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలుస్తోంది. మదన్‌రెడ్డి పార్టీ మారడం వెనుక కారణాలు చాలానే ఉన్నాయని ఆయన వర్గీయులు చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మెదక్ ఎంపీ సీటు ఇస్తామని బీఆర్ఎస్ హామీ ఇచ్చిందట. ఇటీవల వెల్లడించిన జాబితాలో ఆయనకు కాకుండా వెంకట్రామిరెడ్డిని అభ్యర్థిగా ప్రకటించడంతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారట. ఈ కారణంగానే ఆయన కారు నుంచి దిగిపోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటికే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి. తన అనుచరులతో మంతనాలు కూడా సాగించారని, ఇప్పుడున్న పరిస్థితుల్లో కేడర్ నిలబడాలంటే పార్టీ మారడమే బెటరని సంకేతాలిచ్చినట్లు చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందే మదన్‌రెడ్డి పార్టీ మారాలని భావించారు. నర్సాపూర్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా రెండుసార్లు గెలుపొందారు మదన్‌రెడ్డి. మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలని భావించారు. కాకపోతే ప్రస్తుతం ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి రూపంలో ఆయనకు చుక్కెదురైంది. అప్పట్లో సునీతకు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వడంతో ఆయన కినుక వహించారు. కొద్ది రోజులపాటు ఆయన ఎవరితో మాట్లాడలేదు, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. ఈలోగా బీఆర్ఎస్‌కు చెందిన నేతలు ఆయనతో మంతనాలు సాగించడంతో కాస్త మెత్తబడ్డారు. తాజా పరిణామాలతో పార్టీ మారేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది.

# గాజాలో కాల్పుల విరమణకు ఐరాస ఆదేశం

మొదటిపేజీ తరువాయి..

ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి డిమాండ్ చేసింది. ఈ మేరకు తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానంలో హమాస్ లో బందీలై ఉన్న వారిని తక్షణమే విడుదల చేయాలని పేర్కొంది. ఈ తీర్మానానికి భారీ మెజార్టీ లభించింది. 15 సభ్యదేశాల్లో 14 దేశాలు అనుకూలంగా స్పందించాయి. అయితే గతంలో ఎన్ని తీర్మానాలు ప్రవేశపెట్టినా ఆమోదం కాలేదు. వీటో అధికారంతో ఉన్న వ్యతిరేక సభ్యదేశాలు తీర్మానాన్ని వ్యతిరేకించాయి. తాజాగా యుద్ధం మొదలైన 5నెలల తర్వాత కాల్పుల విరమణకు భద్రతా మండలి తీర్మానం ఆమోదించడం ఇదే తొలిసారి. ఐక్యరాజ్య సమితి ఆమోదించిన తీర్మానంపై ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. భద్రతా మండలి తీర్మానాన్ని



తక్షణమే అమలు చేయాలని, కాల్పుల విరమణ పాటించాలని అన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. '5 నెలలుగా ఎదురుచూస్తున్న ఈ తీర్మానాన్ని భద్రతా మండలి ఆమోదించింది. రంజాన్ పండుగ సందర్భంగా గాజాలో వెంటనే కాల్పుల విరమణ చేపట్టాలి. అంతేకాకుండా వెంటనే హమాస్ లో ఉన్న బందీలను విడుదల చేయాలి. తీర్మానాన్ని పాటించకపోతే క్షమించడం కుదరదు' అని కార్యదర్శి ఆంటోనియో పేర్కొన్నారు.ఇజ్రాయిల్‌కు అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక సూచన చేశారు. గాజాపై కాల్పులు విరమించాలని కోరారు. ఇజ్రాయెల్‌కు అంతర్జాతీయ మద్దతు తగ్గిపోతుందని హెచ్చరించారు. ఈ క్రమంలో సూచనలను తప్పక పాటించాలని కోరారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో చేసిన తీర్మానంతో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తన అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నారు. భద్రత మండలి తీర్మానాన్ని అమెరికా అడ్డుకోకపోవడంతో పాటు మద్దతు తెలపడంపై నిరాశ వ్యక్తం చేశారు. హమాస్ లో బంధీలైన వారిని విడుదల చేసే నిబంధనలకు అమెరికా అడ్డుకోకుండా సహకరించడంపై ఆయన విముఖత వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అమెరికా తీరుపై జాతీయ భద్రతా విభాగ అధికారి జాన్ కిర్బీ మాట్లాడారు. కాల్పుల విరమణ, బందీల విడుదలే తమ డిమాండ్ అన్నారు. కాగా, వాషింగ్టన్ నుంచి తమ రాయబారులను వెనక్కి తీసుకుంటామన్న ఇజ్రాయెల్ హెచ్చరికలను కూడా అమెరికా పట్టనట్లు ఉండడం గమనార్హం.

# డెల్ లో భారీగా ఉద్యోగుల తొలగింపు

## 6000 మంది ఉద్యోగులపై వేటు

న్యూఢిల్లీ,మార్చి26: టెక్ దిగ్గజాలు లేఆఫ్స్ ను కొనసాగిస్తూనే ఉన్నాయి. ఓవైపు ఉద్యోగుల సంఖ్యను కుదిస్తూనే హైరింగ్‌ను కూడా పరిమితంగా చేపడుతున్నట్టు డెల్ తెలిపింది. వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా డెల్ 6000 మంది ఉద్యోగులపై వేటు వేసింది. గత రెండేండ్లుగా తన కంప్యూటర్లను ఎక్కువ మంది ప్రజలు కొనుగోలు చేయకపోవడంతో ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తున్నట్టు డెల్ తెలిపింది. అమ్మకాలు పడిపోవడంతో ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టిన క్రమంలో ఉద్యోగులపై వేటు వేయక తప్పలేదని కంపెనీ వర్గాలు చెబుతున్నాయి. ఇక పీసీలతో పాటు క్లైంట్స్ సొల్యూషన్స్ గ్రూప్ నుంచి ఏడాది మొత్తానికి రాబడి పెరుగుతుందని డెల్ అంచనా వేస్తోంది. అయితే ఏడాది చివరి మూడు నెలల్లో ఈ రంగం నుంచి రాబడి 12 శాతం పడిపోయింది. రాబోయే రోజుల్లో కొంత గడ్డు పరిస్థితులు ఎదురైనా తమ ప్రోడక్ట్స్ కు మెరుగైన డిమాండ్ ఉంటుందని డెల్ అంచనా వేస్తోంది. కాగా ఉద్యోగులకు డెల్ ఇటీవల చేసిన హెచ్చరికలకు టెకీల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. ఇప్పటికీ ఇంటి నుంచి పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రమోషన్ల విషయంలో పరిగణనలోకి తీసుకోబోమని డెల్ స్పష్టం చేసింది. ఉద్యోగులు తిరిగి కార్యాలయాల నుంచి పని చేయడం ప్రారంభించాలని డెల్ కోరింది.



## ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత



**మందమర్రి , మార్చి 26(ప్రజాజ్యోతి) :**
ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విధి నిర్వహణలో విధిగా రక్షణ సూత్రాలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని ఏరియా రక్షణ అధికారి ఎం. రవీందర్ తెలిపారు. మంగళవారం మందమర్రి ఏరియా కేకే5 గనిపై నిర్వహించిన రక్షణ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పని స్థలాలను పక్కా పర్యవేక్షించుకోవాలని అన్నారు. గనిలో ప్రతి ఉద్యోగి ఏకాగ్రతతో విధులు నిర్వహించాలని, పరధ్యానం అప్రమత్తతో పనులు చేస్తే ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. కార్మికుల ఆరోగ్యమే కంపెనీకి శ్రీరామరక్ష అని చెప్పారు. ఇటీవల మందమర్రి శ్రీరాంపూర్ ఏరియాలలో ప్రమాదాలు జరిగి ఓ కార్మికుడు మృతిచెందగా మరొక కార్మికుడు రెండు కాళ్లు తీసివేయడం జరిగిందని చెప్పారు. గని లోపల హాల డ్రైవరు తాడు కమ్మర్ మేస్త్రి సమన్వయంతో పని చేసుకోవాలన్నారు. ఇటీవల శ్రీరాంపూర్ లో తాడు మరమ్మతు చేసే పనులకు వెళ్లిన తాడు కమ్మర్ ఉద్యోగి హాల డ్రైవర్ సమన్వయం లోపించడంతో ప్రమాదం జరిగిందని తెలిపారు. ప్రమాదాలు లేని సింగరేణి లక్ష్యంగా పని చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్మికులలో రక్షణ పై మరింత అవగాహన పెంచే కార్యక్రమాలకు యాజమాన్యం పూనుకుందన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తి యాజమాన్యం ప్రధాన లక్ష్యమని చెప్పారు. అధికారులు ఉద్యోగులు రక్షణతో కలిసికట్టుగా పని చేస్తూ ప్రమాద రహిత ఉత్పత్తిని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ అల్లావుద్దీన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హాలో లంబాడ [బంజార] చలో నిర్మల్.

**జాదవ్ అశోక్ నాయక్ లంబాడ ( బంజార) జేఏసీ జిల్లా అధ్యక్షులు.**

**నిర్మల్ మార్చి 26 ( ప్రజాజ్యోతి )**



నేడు నిర్మల్ జిల్లా కేంద్రంలో టీఎన్జీవో భవన్లో మధ్యాహ్నం 12 గంట లకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ పరిధిలోని లంబాడ( బంజా ర) మేధావులు, నాయకులు, విద్య వంతులు, సామాజిక సేవా పరులతో. చర్చించడం జరుగుతుంది.రాజకీయంగా జరుగుతున్న అన్యాయాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో రానున్న ఎన్నికల్లో లంబాడ ( బంజార) ల పాత్ర, ఎవరికి మద్దతు పలి కాలనే అంశాలపై ఆలోచన చేద్దాం. అందరి అభిప్రాయాలు, సలహాలు, సూచనలు పంచుకుందాం.. రండి నేడు టీఎన్జీవో భవన్లో సమావేశం చెద్దాం. తర్వాత లంబాడాల ( బంజరాల) పోరు గర్జన పై చర్చ, భవిష్య త్తు కార్యాచరణ రూపొందన చేయబడునని లంబాడ జేఏసీ జిల్లా అధ్యక్షులు జాదవ్ అశోక్ నాయక్ తెలిపారు.

## కాంగ్రెస్‌తోనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యం

**కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్.**

**నిర్మల్ మార్చి 26( ప్రజాజ్యోతి )**

కాంగ్రెస్ పార్టితోనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చేర్మెన్ బాణావత్ గోవింద్ నాయక్ అన్నారు. పేదవాడి ఇంటి నిర్మాణానికి ఇసుక ఆర్థిక భారన్ని తగ్గిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్ కు ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో అయన మాట్లాడారు ప్రజలకు మేలు జరిగే విషయం అని అన్నారు, పేదవాడి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అడుగులు వేసే సమయం ఆసన్న మైందని అన్నారు. సియం ఏనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు ఎంపీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలాన్నారు.


## ఈతకు వెళ్లి ఒకరి మృతి

**నేరడిగొండ మార్చి 26 (ప్రజాజ్యోతి ):**



మండలంలోని వాగ్దారి గ్రామంలో హెూలీ సంబరాలు జరుపుకొని కడెం వాగులోఈతకు వెళ్లిన వ్యక్తి పాటిల్ భారత్ (51) నార్నూర్ మండలం గంగాపూర్,వాసి నీట మునిగి చనిపో యాడని ఎస్సై శ్రీకాంత్ పేర్కొన్నారు, ఎస్సై కథనం ప్రకారం కూలి పనుల నిమిత్తం వాగ్దారి గ్రామానికి వచ్చిన పాటిల్ భారత్, హెూలీ పండుగను జరుపుకొని ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయాడని ఆయన అన్న కుమారుడు పాటిల్ గౌతం,ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవ పంచనామ నిమిత్తం బోథ్ ఆసుపత్రికి తరలించి శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని పేర్కొన్నారు.

## నర్సరీ అభివృద్ధి పనుల పరిశీలన



**నేరడిగొండ మార్చి 26 (ప్రజా జ్యోతి ):**
మండలంలోని కొరటికల్ బి గ్రామపంచాయతీ లో నిర్వహిస్తున్న నర్సరీలను మండల అభివృద్ధి అధికారి రాజు వీర్ పరిశీలించాడని ఏపీవో వసంత్ రావు, పేర్కొన్నారు అనంతరం ఎంపీడీవో పలు సూచనలు చేశారని రానున్న సంవత్సరానికి కావలసిన మొక్కలను ఈ నర్సరీల లో అభివృద్ధి పరచాలని స్థానిక క్షేత్రస్థాయి సహాయకులు, పంచాయతీ సెక్రటరీలకు సూచించాడని పేర్కొన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి

**ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగావినియోగించుకోవాలి**
**బెల్లంపల్లి ఏసిపి రవికుమార్**





**రామకృష్ణాపూర్, మార్చి 26, ప్రజా జ్యోతి**

శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ కోరారు. రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాసులు (ఐజి, ఐపీఎస్) ఉత్తర్వుల మేరకు, మంచిర్యాల జిల్లా డీసీపీ అశోక్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, బెల్లంపల్లి సబ్ డివిజన్ ఏసిపి రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టణ పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు పోలీసు వారి నియమనిబంధనలు, సూచనలు పాటిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోని పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, సర్కిల్ ఎస్సైలు రాజశేఖర్, ఆంజనేయులు, ప్రవీణ్ కుమార్ తో పాటు 100 మంది కేంద్ర బలగాలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నిజామాబాదు జిల్లాలో ధమ్మపద ఫెస్టివల్ సక్సెస్

**నిర్మల్ మార్చి 26( ప్రజా జ్యోతి )**






బౌద్ధ సంప్రదాయంలో ఫాల్గుణ పౌర్ణమికి చాలా ప్రాముఖ్యత ఉంది. భారత దేశంలో బౌద్ధాన్ని తిరిగి పునరుజ్జీవనం చేసిన ఆచార్యుల్లో ఒకరైన బుద్ధరకి?త భంతేజీ వీరు మణిపూర్ రాష్ట్రంలో 1922లో జన్మించారు. మెకానికల్ ఇంజినీరింగ్ చదివి ఆర్మీలో చేరారు. రెండవ ప్రపంచ యుద్ధం లో జరిగిన విధ్వంసానికి చలించి పోయా రు. 1947లో చంద్రమణి భంతే (అనంతరం అంబేడ్కర్ వీరి నుంచి దీక్ష పొందారు) వద్ద భిక్షు దీక్ష తీసుకొన్నారు. శ్రీలంక బర్మాలో బౌద్ధాన్ని అభ్యసించారు. 1956లో బర్మాలో జరిగిన ఆరవ సంగీతిలో పాల్గొన్నారు. అదే ఏటా బెంగుళూరులో మహాబోధి సొసైటీని స్థాపించి బౌద్ధానికి ఎనలేని సేవ చేసిన భంతేజీ 2013లో నిర్వాణం పొందారు. దేశంలోనే కాకుండా పలు విదేశాల్లో ధమ్మం ప్రచారం చేశారు. పాళీలోని



బుద్ధుని బోధనలను దక్షిణాది రాష్ట్రా భాషల్లోకి అనువాదానికి పూనుకున్న గొప్ప తత్వవేత్త అని భంతే ధమ్మరకి?త కొనియాడా రు. సోమవారం ఉదయం నిజమా బాద్ జిల్లాలోని మోర్తాడ్ మండలంలో గల తిమ్మా పూర్ గ్రామంలో మొక్షానంద విహార్ సంస్థ పాకులు ప్రఖ్యాత పాళీ భాష పండితులు భంతే ధమ్మరకి?త, బుద్ధ రకి?త భంతేజీ పై జీవిత విశేషాలను విచ్చేసిన ఉపాసకులకు సవిస్తరంగా వివరించారు.

ఇట్టి ఫెస్టివల్ కు విశేష అతి థులుగా హైదారాబాద్ నుంచి మహాబోధి బుద్ధ విహార్‌కి చెందిన ప్రము ఖులు ఉపాసకులు చెన్నూరి ఆంజనేయ రెడ్డి (మాజీ ఐపిఎస్ అధి కారి), ముంబై నుంచి మూ ల్ నివాసి మాలజీ, నిర్మల్ జిల్లా నుండి భార తీయ బౌద్ధ మహాసభ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాడోళ్ళ క్రాంతి కిరణ్, స్థానిక అంబ ేడ్కరైట్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## లోకేశ్వరం మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి.

**తెలంగాణ విద్యార్థి పరిషత్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొట్టూరి ప్రవీణ్ కుమార్.**

**జిల్లా అదనపు కలెక్టర్ పైజాన్ అహమ్మద్ కు వినతి పత్రం అందజేత.**

**నిర్మల్ మార్చి 26 ( ప్రజాజ్యోతి)**



నిర్మల్ జిల్లాలోని లోకేశ్వరం మండల కేంద్రంలో గల ఎస్సీ హాస్టల్ లో పలు సమస్యలతో కొట్టుమిట్టాడుతుంది. నేను భైంసా డివిజన్ టి ఎన్ జి ఓ ప్రెసిడెంట్ ను నన్ను ఎవరు ఏమి చేయలేరు .ఎవరికి చెప్పిన భయపడేది లేదు ఏం చేసుకుంటారో చేసుకోండి ..అంటూ వార్డెన్ ఘాటు మాటలు మాట్లాడుతున్నాడు.వార్డెన్ నిర్లక్ష్యం రెగ్యులర్గా రాకపోవడం వంటి కారణాలతో విద్యార్థులు నానారకాల అవస్థలకు గురవుతున్నారు, అదే గురువారం రోజున జిల్లా శాఖ అధికారి వచ్చినప్పటికీ అక్కడే హెూస్టల్ ఉన్న కుళ్లిపోయిన కూరగాయలతో వంట చేయడం ఆ కూరగాయలను తినలేక సగం కడుపుతో ఆకలి మంటతో విద్యార్థులు ఎన్నో అవస్థలు పడుతున్నారు, హాస్ట ల్ వార్డెన్ కు సంప్రదించగా కావాల నే ఆరోగ్య సమస్యలు ఉన్నాయని విద్యార్థులను తల్లిదండ్రులను స్థానికులను మభ్యపెడుతున్నాడు రాకపోవడం వార్డెన్ సరిగా రావడం లేదంటూ విద్యార్థులు అంటున్నారు అలాగే 90% విద్యార్థులు ఉన్నటువంటి లోకేశ్వరం హాస్టల్లో కనీసం రెండే మూత్రశాలలు ఉన్నాయని అన్నారు హాస్టల్ పరిసరాలు మరియు గదులు, దుమ్ము ధూళితో ఉన్నందున విద్యార్థు లు అనారోగ్యానికి గురవుతున్నారు. అదే సాయంత్రం భోజనం పెట్టేటప్పుడు వార్డెన్ రెగ్యులర్ గా లేకపోవడం , రాత్రి సమయంలో విద్యార్థులు అనారోగ్యానికి గురి అయితే కనీసం వారి గూర్చి ఎవరు పట్టిం చుకొనే నాదుడే లేరనివిద్యార్థులు ఆందోళన చెందుతున్నారు నైట్ వాచ్మెన్ సరిగా రాకపోవ డంతో స్థానికులు కూడా ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు .అలాగే పాడుబడిన బెడ్స్ పైనే విద్యా ర్థులు పడుకుంటున్నారు .కొత్త బెడ్స్ వచ్చిన వాటిని వేరే గదిలో తలం వేసి పెట్టారు వాటిని సదరు వార్డెన్ కు విద్యార్థులు అడిగిన ఇవ్వడం లేదని తమరు దృష్టి సారించి ఆ వార్డెన్ పై చర్యలు తీసుకొని ఆ వార్డెన్ ని సస్పెండ్ చేసి వేరే రెగ్యులర్ వార్డెన్ ను నియమించాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ తరపున కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ కొట్టూరి ప్రవీణ్ కుమార్, నిర్మల్ పట్టణ కో కన్వీనర్ జాదవ్ మిథున్ ,బుకే కృష్ణ ,తదితర టీజీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని పాత కేంద్రం లోనే నిర్వహించాలి



**నేరడిగొండ మార్చి 26 (ప్రజాజ్యోతి ):**
గత కొన్ని రోజులుగా ఎవరికి తెలియకుండా గుట్టుచప్పుడుగా అంగన్వాడి సెంటర్ ను ఒక స్థలం నుండి ఇంకో స్థలానికి మార్చి విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుని, యధావిధిగా గత 20 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న కేంద్రంలోనే నిర్వహించాలని మంగళవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల,కు వినతి పత్రం సమర్పించామని సావర్గం గ్రామస్తులు పేర్కొన్నారు, ఐసిడిఎస్ సూపర్వైజర్, మాట్లాడుతూ విద్యార్థులకు లబ్ధిదారులకు ఇబ్బంది కలుగకుండా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో జాదవ్ భీమ్రావు, రామారావు, మద్దెల స్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నీటి సరఫరాలో అంతరాయం

**నేరడిగొండ మార్చి 26 (ప్రజా జ్యోతి ):**
అదిలాబాద్, బోథ్, నియోజకవర్గాల వ్యాప్తంగా మిషన్ భగీరథ పైప్ లైన్లు, మోటార్ల, మరమ్మత్తులు చేయడం జరుగుతున్నందున, గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారులు, ఆయా గ్రామాల మండలాల ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అంతరాయాన్ని గమనించి సహకరించాలని, అదిలాబాద్ డివిజన్ గ్రిడ్ అధికారి ఈ ఈ, పి గోపీచంద్, ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## వ్యవసాయ పొలంలో నీళ్లు పెట్టడానికి వెళ్లి మృతుడైన ఎర్రమంజిల్ తిరుపతయ్య

**ఆత్మకూర్ ప్రజా జ్యోతి మార్చ్ 26**
అమరచింత మండల పరిధిలోని సింగంపేట గ్రామానికి చెందిన ఎర్రమంజిల్ తిరుపతయ్య సోమవారం వ్యవసాయ పొలంలో పొలానికి నీరు పెట్టడానికి వెళ్లి సోమరోగం రావడంతో అక్కడికక్కడే మృతి చెందారు ఆయనకు భార్య కూతురు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు ఆయనను మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఆయన భౌతిక గాయానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు మరియు ఈ కార్యక్రమంలో రహమతుల్లా పరమేష్ నల్గొండ శ్రీను ఎస్టిడి శీను దస్తగిరి అజ్మతుల్లా ఈర్లదిన్నె శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం పట్టివేత



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,మార్చి 26 (ప్రజా జ్యోతి):**
పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని ఊట్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల చిన్నపోర్ల గ్రామంలో రంగం రవి అనే వ్యక్తి కిరాణం షాప్ లో అక్రమంగా మద్యం నిల్వ ఉంచాడన్న పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహిం చారు. ఇట్టి దాడులలో 20.091/- రూపాయల విలువ గల 39.36 లిటర్ల మద్యాన్ని పట్టుకుని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరి గిందని తెలి పారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్ని కల కోడ్ అమల్లో ఉన్నందున అక్రమ ంగా తన కిరాణా దుకా ణంలో మద్యం నిల్వ ఉంచిన రంగం రవి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. ఊట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా బెల్టు షాపులలో మద్యం అక్రమంగా నిల్వ ఉంచిన, అమ్మిన,సరఫరా చేసిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొవడం జరుగుతుందని హెచ్చరించారు.



## నేటి యువత సైబర్ నేరాలు,మత్తు పదార్థాల దూరంగా ఉండాలి

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,మార్చి 26 (ప్రజా జ్యోతి):**
మంగళవారం కృష్ణ మండలంలోని గుడెబల్లూర్ గ్రామంలో జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పోలీసు కళా బృందం ఆధ్వర్యంలో ప్రజలకు పోలీస్ కళాబృందం వారు సైబర్ నేరాలు,మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి,అంటరానితనం, మూఢనమ్మకాలు,బాల్య వివాహాలు,షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు,సీసీ కెమెరాల పై మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాబృందం పోలీసులు సురేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు మత్తు పదార్థాలైన డ్రగ్స్ గంజాయి, గుట్కా, మద్యపానం మొదలవాటుకి దూరంగా ఉండాలని మత్తు పదార్థాలు సేవించడం వల్ల అనారోగ్య కారణాల పాలవుతారని మరియు ఆర్థికంగా కుటుంబాలు దెబ్బతింటాయని, మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం అవుతాయని కావున ప్రజలు మత్తు



పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. మరియు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా తస్మాత్ జాగ్రత్త పడాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. దొంగతనాల నిర్మూలన గురించి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలు చేయడానికి భయపడతారని అలాగే గ్రామాలలో అసంఘటిత కార్యక్రమాలు నివారించడానికి అవకాశం ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, గ్రామ పెద్దలు,కళాబృందం సభ్యులు కానిస్టేబుల్స్ సురేందర్ గౌడ్,శేఖర్,రుక్య నాయక్, హెూంగార్డు లింగం తదితరులు పాల్గొన్నారు.

# మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతం

**జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్**




**వనపర్తి ప్రతినిధి, మార్చి 26(ప్రజాజ్యోతి):** పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు పి. ఒ , ఎ.పి. ఒ ల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. మంగళ వారం కలెక్టరేట్ లోని ఎన్. ఐ .సి. హాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్, సంబంధిత అధికారులతో కలిసి పోలింగ్ సిబ్బంది పి. ఒలు, ఎ .పి. ఒ లు, ఓ.పి. ఒ ల,మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో 556 పోలింగ్ కేంద్రాలు(ఆగ్జిలరీ పోలింగ్ స్టేషన్లతో కలిపి) ఉన్నాయని చెప్పారు .జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించేందుకు ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారితో పాటు ఇద్దరు ఓపిఓలను కేటాయించామన్నారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం 45 శాతం అదనపు సిబ్బందితో కలుపుకొని 745 మంది ప్రిసైడింగ్ అధికారులు, 786 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 1702 మంది ఒ.పి. ఒ లను ఎన్నికల నిర్వహణకు ర్యాండమైజేషన్ ద్వారా సిబ్బంది కేటాయింపు జరిగినట్లు తెలిపారు. వీరితో పాటు ఎన్నికలు పారాదర్శంగా నిర్వహించేందుకు 148 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగింది.పోలింగ్ సిబ్బందికి ఏప్రిల్ 1 నుండి 4 వరకు శిక్షణ కార్యక్రమం పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అద నపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ మొదటి వారంలో వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**



**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 26 :** యాసంగి 2023-24 వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి మంగళవారం జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ఎం. వెంకటేశ్వర్లు జిల్లా ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు, సిఎంఆర్ డెలివరీ, తాగునీటి ఎద్దడి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సి. ఎస్. సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికారులు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని తెలిపారు. జిల్లాలో ఏప్రిల్ మొదటి వారంలో అన్ని మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పంట కోతలకు అనుగుణంగా ప్రారంభించాలని అన్నారు.ఎక్కడ ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోకుండా చూడాలని, అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహిస్తూ రైతుల వద్ద నుంచి మద్దతు ధరపై ఎక్కడ ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మౌళిక వసతులు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఏర్పాటు చేయాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం పాటించాలన్నారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైస్ మిల్లర్ల వద్ద హమాలీల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని కోరారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని తీసుకుని వచ్చే విధంగా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖరీఫ్ 2023-24 సీజన్ కు సంబంధించి సీఎంఆర్ రా - రైస్ భారత ఆహార సంస్థకు సకాలంలో డెలివరీ చేసే విధంగా రైస్ మిల్లులను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమా వేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారిని రేవతి, డి ఆర్ డి ఓ నర్సింగరావు, డిపిఓ శంకర్ సింగ్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ ప్రసాద్ రావు, వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, మిషన్ భగీరథ ఈ ఈ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుధారాణికి డాక్టరేట్



**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 26:** జన్యు శాస్త్రంలో చేసిన పరిశోధనలకు గాను సుధారాణికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది.వివరాల్లోకి వెళ్తేగద్వాల జిల్లా మేలచెర్వు గ్రామం భాగ్యమ్మ మరియు ఏసేపుల రెండో కుమార్తె కే సుధారాణి, ఉస్మానియా యూనివర్సిటీలోని జన్యు శాస్త్ర విభాగంలో క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఫైటో ఎక్స్ట్రాక్ట్ ఫర్ యాంటీ ఏపీలెప్టిక్ యాక్టివిటీ ఆఫ్ అకాలిఫా ఇండికా అనే అంశంపై పరిశోధనలు జరిపి ఔషధ మొక్కల ప్రాముఖ్యత, మూర్ఛ వ్యాధిని తగ్గించుటలో వాటి ప్రాధాన్యతలపై పరిశోధనలు చేసి, వాటిని మూర్ఛ వ్యాధి వచ్చిన ఎలుకలపై ప్రయోగించి జన్యుపరమైన మార్పులు గమనించినట్లు, సుధారాణి తన పరిశోధన గ్రంథంలో సమర్పించినట్లు,అందుకుగాను, ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. సుధారాణికి డాక్టరేట్ రావడం వల్ల పరిశోధన విద్యార్థులు తల్లిదండ్రులు బంధుమిత్రులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.సుధారాణికి డాక్టరేట్ వచ్చిన సందర్భంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం అభినం దించారు.ఈ సందర్భంగా సుధారాణి తన పరిశోధనలకు సహకరించిన ప్రొఫెసర్ రోజా రాణికి పరిశోధక విద్యార్థులకు తన చదువులో ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రతీ ఓటర్ ఓటు హక్కు వినియోగించు కోవాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్**
**– స్వీప్ ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన చైతన్య ర్యాలీ**




**మహబూబ్ నగర్ మార్చి 26 ( ప్రజాజ్యోతి బ్యూరో )** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ పట్టణంలో స్వీప్ ఆధ్వర్యంలో (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమాల్లో భాగంగా మంగళ వారం ఓటరు అవగాహన చైతన్య ర్యాలీ నిర్వహించారు. డి.ఎస్.ఏ స్టేడియం వద్ద స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. పట్టణంలో డీఎస్ ఏ స్టేడియం నుండి ప్రారంభమైన ర్యాలీ బస్ స్టాండ్, తెలంగాణ చౌరస్తా మీదుగా ప్రధాన వీధుల్లో ప్రజలను చైతన్య పరుస్తూ ముగిసింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో "ఓటు" చాలా విలువైనదని, ప్రతీ ఓటరు ఎన్నికలలో పాల్గొని ఓటు హక్కు ను వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. రాబోయె పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ర్యాలీ లో భాగంగా అందరికీ వినిపించేలా పలు నినాదాలిచ్చారు. "ఓటు హక్కు... ప్రజల హక్కు", "నిర్భయంగా ఓటేద్దాం...ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం", "ఓటేసే బాధ్యత....మనందరి బాధ్యత", " ఓటరు చైతన్యం.. ప్రజాస్వామ్య ప్రభంజనం", వంటి నినాదాలతో హోరెత్తించారు.జిల్లా స్వీప్ కార్యక్రమాల నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. స్వీప్ నోడల్ అధికారి డా . శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ తెలంగాణఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఓటర్లను చైతన్య పరిచే కార్యక్రమంలో భాగంగా "స్వీప్" ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటర్లలో చైతన్యం తీసుకు రావడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం పలు కార్యక్రమాలు రూపొందించిందని , 18 సం. దాటిన ప్రతి ఒక్కరూ కొత్త ఓటరుగా నమోదు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్.డి. ఓ నవీన్,జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్ , జిల్లా పౌర సంబంధాల అధికారి అధికారి పి.శ్రీనివాస్, ఎల్.డి.యం. భాస్కర్, ఇంటర్ విద్యాశాఖ, పాఠశాల విద్యాశాఖ అధికారులు,ఉద్యోగులు,బూత్ లెవల్ అధికారులు ఉద్యోగులు, కళాకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# ఎం.ఎల్.సి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్ మార్చి 26 ( ప్రజాజ్యోతి బ్యూరో )** ఈ నెల 28 న జరుగనున్నమహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజక వర్గ శాసన మండలి ఊప ఎన్నిక పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ అధికారులను ఆదేశించారు.మంగళ వారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం (ఎం.పి.డి. ఓ) లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రం వద్ద 100 మీ ల పరిధి మార్క్ చేసి బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రం లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శి వేంద్ర ప్రతాప్, జడ్.పి.సి.ఈ.ఓ రాఘవేంద్ర రావు, అర్.డి.ఓ.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్**



**వనపర్తి ప్రతినిధి, మార్చి26(ప్రజా జ్యోతి):** పోస్టల్ బ్యాలెట్ , హోమ్ ఓటింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. 85 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన ఓటర్లు, దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ తోపాటు పోలింగ్ సిబ్బంది, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఇచ్చే ప్రక్రియ పకడ్బందీగా జరిగేందుకు మంగళవారం ఉదయం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోస్టల్ బ్యాలెట్, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ హోమ్ ఓటింగ్ ఎవరికి ఇవ్వాలి, పోస్టల్ బ్యాలెట్ ఎవరికి వస్తుంది అనేది అధికారులకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. 85 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన వారు, దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ కల్పించడం జరుగుతుందని అందుకు సంబంధిత ఓటర్లకు ఫారం 12డి ఇవ్వాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులకు అనుగుణంగా ఎన్నికల రోజు కంటే ముందే గుర్తించిన హోమ్ ఓటర్ల ఇంటికి వెళ్ళి ఓటింగ్ వేయించాల్సి ఉంటుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎన్నికల రోజున విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బంది, ఈ ప్రక్రియలో పాల్గొనే డ్రైవర్లు, కండక్టర్లు, పోలీస్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు, సర్వీస్ ఓటర్లకు ఫారం 12 అందించి దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేశన్ సెంటర్లో ఓటింగ్ వేసేవిధంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఫెసిలిటేశన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వచ్చే ఇతర జిల్లా,ప్రాంత సిబ్బందికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం జరుగుతుంద న్నారు. అవగాహన లేకపోవడం చేత పోస్టల్ బ్యాలెట్లు కొన్ని చెల్లకుండ ఉంటున్నాయని ఈసారి ఒక్క ఓటు కూడా చెల్లని ఓటు పడకుండా పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు.వయస్సు పైబడి ఆరోగ్యం సహకరించక, దివ్యంగులు పోలింగ్ స్టేషన్ వరకు నడవలేక, లేదా ఎన్నికల విధులు నిర్వహిస్తూ పోలింగ్ స్టేషన్ వెళ్లి ఓటు వేయలేని పరిస్థితిలో ఒక్క ఓటరు మిగిలి పోవద్దని సూచించారు.దీనికొరకు పకడ్బందీగా ఓటర్లను గుర్తించడం వారికి ఫారం 12 లేదా 12 డి అందించి జిల్లాలో అత్యధికంగా ఓటింగ్ శాతం పెంచాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి సురేష్, తహశీల్దార్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తిరుమల మహేశ్

**వనపర్తి ప్రతినిధి, మార్చి 26 (ప్రజా జ్యోతి):** తెలంగాణ కో-ఆపరేటివ్ యూని యన్ లిమిటెడ్ మాజీ డైరెక్టర్ ,ప్రముఖ బిల్డర్ తిరుమల మహేశ్ సోమవారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. మాజీ మంత్రి, ప్రణాళిక సంఘం వైస్ ప్రెసిడెంట్ జి.చిన్నారెడ్డి ఆధ్వర్యం లో సీఎంను కలిశారు.తిరుమల మహేశ్ చేస్తున్న సామాజిక సేవలను సీఎంకు చిన్నారెడ్డి వివరించారు.దీంతో సీఎం కాంగ్రెస్ పార్టీలోకి తిరు మల మహేశ్ ను ఆహ్వానించారు.వనపర్తితో పరిచ యాలు ఉన్న సీఎం తిరుమల మహేశ్ ను ఆప్యాయ ంగా పలుకరించారు.త్వరలో వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీప్ దాస్ మున్సి సమక్షంలో తిరుమల మహే శ్ తన అనుచరులతో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.బీసీ సామాజిక వర్గంలో బలమైన నేతగా తిరుమల మహేశ్ కు మంచి పేరుంది.



# ఒక్క అవకాశం ఇవ్వండి మోదీ ఆశీస్సులతో అభివృద్ధి చేసి చూపిస్తా

**– బిజెపి పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్**





**వనపర్తి టౌన్, మార్చి 26(ప్రజా జ్యోతి):** కేంద్రంలో మరొకసారి మోడీ ప్రభుత్వం లక్ష్యంగా బిజెపి 400 సీట్లలో నాగర్ కర్నూల్ పార్లమెంటు ఉండేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఉందని నాగర్ కర్నూల్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ ఫంక్షన్ హాల్లో అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన బీజేపీ వనపర్తి అసెంబ్లీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి గెలిస్తే దేవరకొండ గద్వాల రైల్వే లైను సాధిస్తానని, వనపర్తి పట్టణం మీదుగా జాతీయ రహదారి, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు చేయిస్తానని ఆయన పేర్కొన్నారు. యువతకు ఉపాధి లక్ష్యంగా మోడీ ఆశీస్సులతో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు మాట్లాడుతూ.. గత 30 ఏళ్లుగా శాసన సభ్యునిగా మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ఎక్కడ కూడా ఒక రూపాయి కొరకు చేయి చాచలేదని అవినీతికి ఆస్కారం లేని ప్రజాసేవ లక్ష్యంగా పనిచేశానని పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో దేశ సేవ చేయడానికి పోతుగంటి భరత్ ప్రసాద్ మీ ముందుకు వస్తున్నారని పెద్ద మనసుతో అందరూ దీవించి పార్లమెంటు సభ్యునిగా అవకాశం ఇవ్వాలని కోరారు. జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ.. 6 గ్యారంటీల మాటున 420 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక హామీ నెరవేర్చలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు కష్టాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో అవినీతి రాజ్యమేలుతుందని, నిన్న హైదరాబాదులో హోలీ పండుగ సందర్భంగా హోలీ ఆడుతున్న బంజారా కమ్యూనిటీకి చెందిన ప్రజలను ఒక వర్గం వారు అకారణంగా దాడి చేయడం కాంగ్రెస్ సంస్కృతిని గుర్తు చేస్తుందని చెప్పారు. హైదరాబాదు నియోజకవర్గంలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాధవి లత గెలుస్తున్నారని అక్కసుతో కాంగ్రెస్ అండతో మజిలీస్ గుండాల దాడిని బిజెపి తీవ్రంగా ఖండించారు. ఈ దాడికి ప్రతిఫలం రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాజయం తప్పదని ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధివైపు అడుగులు వేయాలని అశాంతికి కారణమైన వారిని వారిపై చర్య తీసుకోకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, డి సి సి బి డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి, రాష్ట్ర గిరిజన మోర్చా నాయకులు మంగ్యా నాయక్, గద్వాల జిల్లా అధ్యక్షులు పి రామచంద్రారెడ్డి, నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఇల్లేని సుధాకర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, డా. ఏ. రాజ వర్ధన్ రెడ్డి, మున్నూరు రవీందర్, మెంటపల్లి పురుషోత్తం రెడ్డి, బి శ్రీశైలం, జ్యోతి, రమణ, అక్కల రామన్ గౌడ్, కే మాధవరెడ్డి, కుమారస్వామి, సీతారాములు, వెంకటేశ్వర్ రెడ్డి, సుమిత్రమ్మ, గౌన్ హేమారెడ్డి, బాశెట్టి శ్రీనివాసులు, విష్ణువర్ధన్ రెడ్డి, చిత్తారి ప్రభాకర్, దాసరాజు ప్రవీణ్, బచ్చు రాము, పెద్దిరాజు, చెన్నయ్య, మనివర్ధన్, గొర్ల బాబురావు, బోయల రాము, బుచ్చిబాబు గౌడ్, రాజశేఖర్ గౌడ్, అశ్విని, రాధ, కల్పన, కదిరే మధు, కొమ్ము సామేలు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ తగాదాలో మహిళకు జైలు శిక్ష

**మరిపెడ, మార్చి26(ప్రజా జ్యోతి ):** భూ వివాదం కేసులో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలానికి చెందిన మహిళకు ఏడాది జైలు శిక్షతో పాటుగా జరిమాన విధిస్తూ తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జి మట్ల సరిత మంగళవారం తీర్పునిచ్చారు. మరిపెడ ఎస్ హెచ్ఓ షేక్ తాహెర్ బాబా తెలిపిన వివరాల ప్రకారం.. 2014వ సంవత్సరంలో మరిపెడ బంగ్లాకు చెందిన బండి వేణు సర్వే నెంబరు 469 లో 151 గజాల భూమిలో ఇంటి నిర్మాణం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో నాసర్ల ఎల మంచమ్మ అనే మహిళ నిర్మాణానికి అడ్డుపడుతోందని బండి వేణు 2014మరిపెడ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇచ్చారు. దీంతో ఎస్ఐ ఆర్ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారు. కేసు విచారణ అనంతరం కోర్ట్ లో చార్జ్ షీట్ దాఖలు చేసి సాక్ష్యాదారాలను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి. గణేష్ ఆనంద్ వాదించారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ల సరిత నాసర్ల ఎల మంచమ్మకి ఏడాది జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా కోర్టు కానిస్టేబుల్ రామ్ నారాయణ ను తొర్రూరు డీఎస్పీ సురేష్, సీఐ హతిరాం, ఎస్ఐ తాహెర్ బాబా అభినందించారు.

## ఉపాధి హామీ పథకన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుంది..

* వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ


సభ్యురాలు అంబాలస్వరూప

**ఎల్కతుర్తి, మార్చి 26 (ప్రజా జ్యోతి):** పార్లమెంట్లో వామపక్ష పార్టీల పోరాటల కృషి వల్ల వచ్చిన ఉపాధి హామీ పథకన్ని నిర్వీర్యం చేసే కుట్ర బిజెపి పార్టీ చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంబాలస్వరూప అన్నారు.మంగళవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం హనుమకొండ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలను వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంబాలస్వరూప కలిసి వారి సాధకబాధకాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్వరూప మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కొద్ది గొప్పో, ఉపాధి దొరుకుతుంది అంటే అది ప్రజా పోరాటాలతో పాటు పార్లమెంటులోవామపక్షాల కృషి వల్ల వచ్చిన ఉపాధి హామీ పథకం వల్లనే కాని ఈ పథకాన్ని కూడా ఎత్తివేయాలని బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని అన్నారు. కూలీలకు జీవనాధారంగా ఉన్న ఈ పథకానికి బడ్జెట్ తగ్గించారు, ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించేందుకు నిరాకరిస్తున్నారు అని ధ్వజమెత్తారు. ప్రతి వ్యక్తికి వందరోజుల పని దినాన్ని, 200 రోజులకు పెంచి రోజువారి కూలీ, 600 ఇవ్వాలని, ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు లోకిని స్వరూప, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షురాలు ధూంపేట అరుణ, కార్యదర్శి అంబాల మమత, మాటూరి ప్రభులత , రాజ్ కుమార్, తూర్పాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నాగులమ్మకు తొలి పూజ "మండే మెలుగుట"

**నాగులమ్మకు ఆదివాసీ పూజారుల ప్రత్యేక పూజలు**



**మంగపేట,మార్చి26(ప్రజా జ్యోతి):** మంగపేట మండలం వాగొడ్డు గూడెం గ్రామం లో వెలిసిన శ్రీ నాగులమ్మ అమ్మవారికి సుంకు పండగ లో భాగం గా ఆదివాసీ పూజారులు,వడ్డెలు మండే మెలుగుట కార్య క్రమాన్ని ఘనం గా నిర్వహించారు.కార్యక్రమం లో భాగం గా మంగళవారం ఉదయం పాలాయిగూడెం లో ఉన్న గోదావరి నది లో ప్రత్యేక పూజలు చేసిన ఆదివాసి మహిళలు నీళ్ల బిందెలు తో గోదావరి జలాలు తీసుకొచ్చి అమ్మవారికి సంబందించిన అడారాలను ,గంటలను ,మువ్వలను,అకుం కొమ్ములు,గజ్జెలను శుద్ధి చేశారు.అలాగే అమ్మవారికి సంబంధించిన గద్దె లను పుట్ట మట్టితో అలికి పసుపు కుంకుమ లతో అలంకరించారు.అనంతరం ఆలయ ప్రాంగణం లో ఉన్న సమ్మక్క సారక్క ,పగిడిద్దరాజు,ఘడికమారాజు,ఎర్రమ్మ,కంఖ నాగుల గద్దెల వద్ద పూజారులు ,వడ్డెలు డోలు వాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాత్రి 3గంటల సమయం లో మండే మెలుగుట కార్యక్రమాన్ని ఆదివాసీ సంప్రదాయ బద్దం గా, నిర్వహించారు.పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామిజీ ఆధ్వర్యం లో నిర్వహించగా,పూజారులు ,వడ్డెలు బాడిశ నాగరమేష్ ,మడకం లక్ష్మయ్య,సోడి సత్యం ,మూయబోయిన శివ,కుర్సం పుల్లయ్య,ఈసం సమ్మక్క,కోర్స శ్రీకాంత్,చౌలం భవానీ,కట్టం సమ్మక్క, తుర్స చిన్నాబ్బాయి,సోడి శ్రీను,ఇర్స రామకృష్ణ,కొమరం ధనలక్ష్మి, కొమరం పాపరావు,ఆదివాసీ కుల పెద్దలు కుర్సం విష్ణు మూర్తి, మడకం రాజేశ్వర్ రావు,కోర్స ముసలయ్య,కారం సాంబయ్య,మడకం రమేష్,కుర్సం నరేష్ తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న బొమ్మెర గ్రామ ప్రజలు

**పాలకుర్తి,మార్చి 26 (ప్రజాజ్యోతి):**మండలంలోని బమ్మెర గ్రామంలో నివాసం ఉంటున్న పసుల రమేష్, వయస్సు (26) ఇటీవల అనారోగ్యంతో మరణించినాడు. భార్య పసుల శ్యామల, కూతురు జాన్విక 4సం, కుమారుడు శివ 11 నెలల పిల్లలు వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న పోలీస్ కానిస్టేబుల్ పెంతల అశోక్ గ్రామ ప్రజలు మానవతా దృక్పథంతో ఆలోచించి వారి కుటుంబానికి ఎవరికి తోచిన సహాయం 40131రూపాయలు వారి కూతురు జాన్విక పేరు మీద ఎల్ఐసి ఫిక్స్ డిపాజిట్ బాండ్ పేపర్ ను మం గళవారం గ్రామస్తుల సమక్షంలో వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సహాయం అందించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్న పోలీస్ కానిస్టేబుల్ అశోక్‌ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో, దార శంకరయ్య, దేవసాని నరేష్, మారం రవి కుమార్,జోగు గోపి, చినూరి సోమయ్య,కళ్లెం నరసింహులు,జున్ను సంపత్, బోయిని యాకయ్య, జంపాల అనిల్,మేడిద ప్రశాంత్,తదితరులు, పాల్గొన్నారు.

# చేనేత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

* గండ్ర సత్యనారాయణ రావు



**శాయంపేట మార్చి 26 ప్రజా జ్యోతి:** చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని చేనేత కార్మికుల భవనాన్ని సందర్శించి కార్మికులు నేసినటువంటి బట్టలను పరిశీలించారు. అనంతరం కార్మిక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కార్మికులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు పార్లమెంటు ఎన్నికల అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కార్మికుల సమస్యలు తీర్చుతానని హామీ ఇచ్చారు. ఇంతకు ముందు చేనేత సహకార సంఘానికి రావాల్సిన పెండింగ్ బకాయిలు మరియు నిల్వ ఉన్న చేనేత వస్త్రాల గురించి కార్మికుల సమస్యలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాను, మళ్లీ కూడా తన దృష్టికి తీసుకెళ్లి చేనేత కార్మికులకు రావాల్సిన పెండింగ్ బకాయిల బిల్లు 20 లక్షల రూపాయలు ఇప్పిస్తామన్నారు.నిల్వ ఉన్న వస్త్రాలను కొనుగో లు చేసే విధంగా చూస్తానన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు చేనేత కార్మికులు నేసినటువంటి వస్త్రాలు వెళ్లే విధంగా చూస్తానన్నారు. చేనేత కార్మికులకు ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామన్నారు. రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన వారికి తప్పకుండా ఇల్లు ఇప్పిస్తామన్నారు.చేనేత సంఘానికి పూర్వ వైభవం తీసుకొస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు.ఎన్నికల ముందు ఇచ్చినటువంటి 6 గ్యారంటీ పథకాలను ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తున్నామని ఇప్పటివరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకం కింద ప్రైవేటు ఆసుపత్రిలో పది లక్షల వరకు ఉచిత వైద్యం అందేలా చేశామన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇచ్చామన్నారు. నిరుద్యోగులకు 1100 వేల టీటీసీ,బిఈడి ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చాం అన్నారు.7000 వేల వైద్య రంగానికి నోటిఫికేషన్ ఇచ్చాం, కానిస్టేబుల్ నోటిఫికేషన్ కూడా ఇప్పటి వరకు ఇచ్చామన్నారు. మిగతా రెండు లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్ కూడా పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఇస్తామన్నారు. ఏప్రిల్ 1 నుండి 500 కే గ్యాస్ ఇచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. మిగతా పథకాలు ఎన్నికల అనంతరం అమలు చేస్తుందన్నారు. ప్రజల యొక్క ఆశీర్వాదం వల్లనే కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకొచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతుందన్నారు. నియోజకవర్గ ప్రజల సహకారం ఎల్లవేళల ఇలానే ఉండాలని అన్నారు. మీ యొక్క సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి వచ్చి వంద రోజులు పూర్తి చేసినందుకు గాను అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలు పార్లమెంట్ ఎన్నికల్లో ఆస్థిత్వాన్ని చాటాలి


* తుడుందెబ్బ పిలుపు

**కొత్తగూడ మర్చి 26(ప్రజాజ్యోతి ):** కొత్తగూడ మండలంలో గ్రామపంచాయతీ ఆవరణలో తుడుం దెబ్బ సమావేశం జరిగింది. తుడుదెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం ను భూర్జవ రాజకీయ పార్టీలు అతి తక్కువగా ఓటు బ్యాంక్ ఉండ బడిన లంబాడా సామాజిక వర్గానికి దార దత్తం చేసినారు అని, ఈ పార్లమెంట్ పరిధిలో ఘనణీయంగా ఓటు బ్యాంక్ కల్గిగిన ఆదివాసీసామాజిక వర్గానికి రాజకీయ సమాధి కడుతున్నారని భూర్జవ రాజకీయ పార్టీలైన అధికార కాంగ్రెస్, బీజేపీ,BRS లు ఆదివాసుల పైన కొనసాగిస్తున్న రాజకీయ కుట్రలను ఆదివాసీ ఓటరులు గమనించి ఈ పార్టీలకు మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. రానున్న సార్వత్రిక ఎంపీ ఎన్నికల్లో తుడుందెబ్బ ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఎంపీ స్థానంలో విద్యా వంతుడు తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా, మైపతి అరుణ్ కుమార్ ను ఇండిపెండెంట్ గా బరిలో నిలుపుతున్నామని ఆదివాసీలని కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలకు బలి చేస్తూ అన్నీ రంగాల్లో వెనుకబాటుకు గురి చేస్తున్న దోపిడీ భూర్జవ పెట్టుబడి దారి రాజకీయ పార్టీలను ఆదివాసీల ప్రాంతం నుండి తమ ఓటు ద్వారా తరిమి కొట్టి ఆదివాసీలను రాజకీయంగా విముక్తి చేయాలనీ పిలుపునిచ్చారు.అదే విధంగా మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం దొడ్డి దారిన ST రిజర్వేషన్ అయిందని గతంలో భద్రాచలం ST ఎంపీ స్థానం ఉండేదనీ అప్పుడు ఆదివాసీలు మాత్రమే ఈ స్థానంలో ఉంటూ అదివాసుల సమస్యల పై పార్లమెంట్ లో మాట్లాడే అవకాశం ఉండేది అని అడ్డదారిలో రాజకీయ కుట్రలో భాగంగా మహబూబాబాద్ ను ఎంపీ స్థానం చేయడం వల్ల ఆదివాసీలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబాటుకు గురైనరానిఅన్నారు.రానున్న ఎన్ని కల్లో తుడుందెబ్బ అభ్యర్థి గెల్పించుకొని రాబోయే రోజుల్లో జరగనున్న డీ లిమిటేషన్ లో భద్రాచలం కేంద్రంగా ఎంపీ స్థానం గా ఏర్పాటు చేసేందుకు పోరాడుతామణి ఈ ఎన్నికల్లో ఆదివాసీల కు మహబూబాబాద్ పార్లమెంట్ సీటు ఏ పార్టీ కూడ కేటాయంచకుండా అడవి బిడ్డల మనోభావాలను దెబ్బ తీసిన భూర్జవ రాజకీయ పార్టీల కు ఆదివాసీలు తగిన బుద్ధి చెప్పాలని ప్రథమంగా ఆదివాసీలకు జరుగుతున్న నష్టం పట్ల యువత ఆలోచన చేసి తుడుం దెబ్బ ఉద్యమం లో కలసివచ్చి ఆదివాసీ గూడెలలో పర్యటిస్తూ జాతి ప్రజలను చైతన్య పరచి తుడుందెబ్బ అభ్యర్థి ని గెల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కుంజ నర్సింగరావు, కుంజ క్రిష్ణ,సిద్దబోయిన లక్ష్మీ నారాయణ, మధుకర్, నగేష్ లు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలి

* ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మార్చ్ 26:** కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుఅన్నారు. మంగళవారం రోజున భూపాలపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం(ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా)లో భూపాలపల్లి ఎమ్మెల్యే అధ్యక్షతన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధికార ప్రతినిధి సుజాత పాల్, ఏఐసిసి ఓబీసీ సెల్ కో ఆర్డినేటర్, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి కత్తి వెంకటస్వామి, స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, రాష్ట్ర నాయకులు కటంగూరి రాం నర్సింహా రెడ్డి, ఇతర ముఖ్యులు పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ,ప్రధాని నరేంద్ర మోడీ ఆపరేట్ చేస్తున్న దర్యాప్తు సంస్థలు వాటిని వెంటనే ఎలక్షన్ కమిషన్ నిలిపివేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికునిలా పనిచేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... కష్టపడ్డ ప్రతి కార్యకర్తను నాయకులను కంటికి రెప్పలాగా కాపాడుకుంటా ప్రతి ఒక్కరికీ, ఏదో ఒక్క విధంగా లాభం చేకూర్చే విధంగా అండగా వుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా నాయకులు రామ్ నర్సింహారెడ్డి, గాజర్ల అశోక్,టౌన్ పార్టీ అధ్యక్షులు దేవన్ మరియు జిల్లా నాయకులు చాల్లురి సమ్మయ్య, క్యాతరాజు సాంబమూర్తి, పిప్పాల రాజేందర్, మరియు వివిధ మండలాల నాయకులు కౌన్సిలర్లు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని నేతా కార్మికులకు చేనేత మిత్ర అమలు చేయాలి

**చేనేత జౌళి శాఖ కమిషనర్ కార్యాలయంలో మెమొరండం అందజేత,**



**శాయంపేట మార్చి 26 ప్రజా జ్యోతి :** రాష్ట్రంలోని చేనేత కార్మికులకు చేనేత మిత్ర అమలు చేయాలని, మరియు సిరిసిల్ల మరియు ఇతర ప్రాంతాల్లో మూతపడ్డ పవర్లూమ్ పరిశ్రమలు తెరిపించాలని మంగళవారం తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా అనుమకొండ జిల్లా కార్యదర్శి వంగర సాంబయ్య తెలంగాణ చేనేత జౌళి శాఖ కమిషనర్ హైదరాబాద్ కార్యాలయంలో మెమోరాండం అందజేశామన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో అధిక జనాభా కలిగిన బీసీ వర్గంలో కటిక పేదరికం అనుభవిస్తున్న కులస్తులు పద్మశాలీలు మాత్రమే అన్నారు.రేక్కాడితే గాని డొక్కాడని పరిస్థితులు ఉన్నాయి సరియైన ఉపాధి లేక ఎన్నో కుటుంబాలు రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్న కులం ఏదైనా ఉందంటే అది పద్మశాలీలే అన్నారు. ఏ ప్రభుత్వం ఇప్పటివరకు ఉపయోగపడే పథకాలు ఏమి తీసుకురాలేదు అగ్గిపెట్టెలో ఇమిడి చీరలు నేసి ప్రపంచానికి చేనేత కళాబైవాన్ని చాటి చెప్పిన ఘనత మన నేతన్నలదని అన్నారు. చేనేత రంగంలో అంతటి ఖ్యాతి గడించిన వాళ్లు నేడు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. నేసిన బట్టలకు గిట్టుబాటు లేక బ్రతుకు చిరిగిన వస్త్రమైందని నేటికీ వలస కూలీలుగా దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని ఎలాంటి స్థిరాచర ఆస్తులు లేని సంచార జీవులుగా మారారు అన్నారు. నేతన్నలతోపాటు పవర్ లూమ్స్ నడిపేవారు అత్యంత దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారు. సిరిసిల్ల మరియు ఇతర ప్రాంతాలలో పవర్ లూమ్స్ నడిచేవని ఈ ప్రభుత్వం ఏర్పడిన నుండి పరిశ్రమలు మూతపడ్డాయని కార్మికులు పని లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పవర్ లూమ్స్ నడిపే కార్మికులకు మీటర్ వస్త్రానికి ఒక రూపాయి 40 పైసలు కార్మికుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసే వారిని 2001 నుండి ఇప్పటి వరకు జమ చేయలేదని మూతపడ్డ వస్త్ర పరిశ్రమలు నడిచెట్టు చర్యలు చేపట్టాలని ప్రతి పవర్లూమ్స్ కార్మికుడికి తాత్కాలికంగా ప్రతి నెల 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని కోరారు.గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత మిత్ర ద్వారా ప్రతి చేనేత కార్మికుడికి 2000 రూపాయలు మరియు సహాయకుడికి 500 రూపాయల చొప్పున వారి ఖాతాల్లో జమ చేసే వారని ఈ ప్రభుత్వ వచ్చినప్పటినుండి వారి ఖాతాల్లో జమ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధమైన చర్యలు చేపట్టాలని చేనేత మిత్ర కొనసాగించాలి సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పించాలి కార్మికులు తయారు చేసిన బట్టలను వెంటనే టెస్కోవారు ఖరీదు చేయాలి టెస్కోఆర్ ఖరీదు చేసిన బట్టల బిల్లులు ప్రతి నెల సంఘాలకు చెల్లించాలి గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేత కార్మికులకు త్రిఫ్ట్ పండు కొనసాగించాలి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేనేత సహకార సంఘాల్లో ఉన్న నిల్వ వస్త్రాలను కొనుగోలు చేయాలి. టెస్కో నుండి సంఘాలకు రావాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలి. చేనేత భీమాను కొనసాగించాలి. పై విషయాలను అమలు చేయుటకు ప్రభుత్వంతో చర్చించి నేత కార్మికులను పవర్లూమ్ కార్మికులను ఆదుకొనుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం నూతన కార్యాచరణ కమిటీ ఏర్పాటు

**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మార్చి 26 :** మంగళవారం హైదరాబాదులో నారాయణగూడ పద్మశాలి భవన్ లో తెలంగాణ ప్రాంతీయ పద్మశాలి సమావేశం అఖిలభారత పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ప్రాంతీయ పద్మశాలి రాష్ట్ర నూతన కమిటీ, జిల్లాల వారిగా కార్యవర్గ కమిటీ వేయడం జరిగినది. ఈ కమిటీలో జోగులాంబ గద్వాల జిల్లా పద్మశాలి అధ్యక్షులు పులిపాటి వెంకటేష్ కి రాష్ట్ర పద్మశాలి ఉపాధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రము అందించారు. అఖిల భారత పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి తెలంగాణ ప్రాంతీయ పద్మశాలి అధ్యక్షులు కమర్తపు మురళి చేతులు మీదుగా నియామక పత్రాలు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా జోగులాంబ జిల్లా నుంచి గట్టు దామ వీరన్న.

మహంకాళి శ్రీనివాసులు, దామ భీమరాయుడు రాజోలి ఎల్పుల నరసింహులు కు కూడా కమిటీలో స్థానం కల్పిస్తూ, నియామక పత్రము అందివ్వడం జరిగినది. తెలంగాణ ప్రాంతీయ అధ్యక్షులు నియామక పత్రములు అందివ్వడం జరిగింది.



## హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ పై ఫిర్యాదు

**శాయంపేట మార్చి 26 ప్రజా జ్యోతి :** మండలంలోని పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్,కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న వెంకట్రామనాయక్, మరియు ఖలీల్ పై ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యుడు మారేపల్లి సునీల్ స్థానిక పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశాడు, అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శాయంపేట మండలంలో ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యుడిగా నేను పని చేస్తున్నాను, సోమవారం వన్యప్రాణులను వేటాడుతున్నారని సమాచారం మేరకు పత్తిపాక గ్రామానికి వెళ్లాను అక్కడ ఇద్దరు వేటగాళ్లు ఉడతలను పట్టారు. వారిని పట్టుకొని పోలీసు స్టేషన్ కి తీసుకొచ్చాను,హెడ్ కానిస్టేబుల్ వెంకట్రామనాయక్ జరిగిన విషయం చెప్పమన్నారు,నేను విషయం చెప్పే క్రమంలో తను నా షర్ట్ కాలర్ పట్టుకుని,చాతిలో గుద్దాడు, అసభ్యకరమైన పదజాలంతో దూషించాడు,నా గల్లపట్టి గుంజుకపోయి,మరొక కానిస్టేబుల్ ఖలీల్ కు అప్పచెప్పి, మొద్దుకువేయమని అన్నాడు, ఖలీల్ కూడ అమర్యాదగ తీవ్రమైన పదజాలంతో దూషించాడు,ఆ ఇద్దరు కానిస్టేబుల్ లు నాపైన వేటగాళ్ల చేత అక్రమకేసు పెట్టించారు .నేను ఈ అవమాన భారాన్ని తట్టుకోలేకపోతున్నాను అన్నారు. ఆ ఇద్దరు కానిస్టేబుల్స్ పైన చర్యలు తీసుకోవాలని ఏ ఎస్ ఐ కి దరఖాస్తు ఇచ్చామన్నారు.

## వన్య ప్రాణుల వేటగాళ్ల అరెస్ట్



**శాయంపేట మార్చి 26 ప్రజా జ్యోతి :** వన్యప్రాణుల వేటగాళ్లను అరెస్టు చేసి ఫారెస్టు అధికారులకు అప్పగించామని ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యుడు మారపల్లి సునీల్ తెలిపారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన పడతం సాయి, సిరిగిరి పవన్ ఇద్దరు వేటగాళ్లు సోమవారం స్టోన్ క్రషర్ సమీపంలో ఉడుతలను వేటాడి చంపినట్లు సమాచారం అందుకున్న సునీల్ తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని,అటవిశాఖ ఉన్నతాదికారులకు సమాచారం ఇచ్చి తదనంతరం వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ముందస్థు జాగ్రత్తగ వేటగాళ్లను స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఫారెస్ట్ అధికారులు వచ్చి వేటగాళ్లను అరెస్టు చేసి ఫారెస్టు ఆఫీసుకు తీసుకెళ్లారని తెలిపారు.

## 27న గార్లకు పొంగులేటి,కోరం కనకయ్య, పోరిక బలరాం నాయక్ రాక



**గార్ల,మార్చి26 (ప్రజా జ్యోతి):** గార్ల మండల పరిధిలోని గోపా ల పురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శీతల పర మేశ్వరి నాభి శిల బొడ్రాయి ముత్యాలమ్మ తిరుపతమ్మ ఆంజనే యస్వామి దేవాలయాలలో జీవద్వజస్తంభ ప్రతిష్టాపన మహో త్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం 11 గంట లకు తెలంగాణ రెవిన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇల్లందు శాసనస భ్యులు కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్ల మెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయకులు హాజరుకానున్నారు. కావున గార్ల మండల కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసిలు, ఎంపీటీసీ లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, కాంగ్రెస్ అభిమానులు మండల ప్రజలు అధిక సంఖ్యలో పా ల్గొని ప్రతిష్టాపన మహోత్సవ ఆశీస్సులను పొందగలరనీ గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు అన్నారు.

## ట్రిపుల్ తలాక్‌తో మైనారిటీ మహిళల కష్టాలు, బాధలు తీర్చిందే మేము డీకే అరుణ

- నమ్మి గెలిపించండి.. అండగా నేనుంటా
- మైనారిటీ మహిళల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మహబూబ్ నగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డీకే అరుణ

**మహబూబ్ నగర్ మార్చి 26 ( ప్రజా జ్యోతి బ్యూరో )** త్రిపుల్ తలాక్‌తో మైనారిటీ మహిళల కష్టాలు, బాధలు తీర్చిందే మేము అని గెలిచినా ఓడినా మీ వెంటే.. మీతోనే ఉన్నాను... మీ వెంటే ఉంటాను అని మహబూబ్ నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి అరుణ అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ లోని హనుమాన్పుర, హాబిబ్ నగర్ పరిధిలోని ఖాన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మైనారిటీ మహిళల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ ప్రాంత బిడ్డగా పాలమూరు అభివృద్ధి చేయాలన్న తపన నాకు ఉంది కాబట్టి నమ్మి గెలిపించండి మీకేం బాధ వచ్చినా నేను ఉన్నాను అని భరోసాను ఇచ్చారు. ఇక్కడి నుంచి గెలిచినోళ్లు ఎవరు ఇక్కడి ప్రజలను ఏనాడూ పట్టించు కోలేదని, ఇక్కడి ప్రజలు, మహిళలు, రైతులు, యువత, విద్యార్థుల కోసం నావంతుగా చాలా చేశానన్నారు.అన్నివర్గాల అభ్యున్నతి కోసం మోదీ ప్రభుత్వ పాలన సాగుతోందని ఏ ఒక్క వర్గాన్ని కూడా వేరు చేయకుండా.. నిరుపేదల అభ్యున్నతి కోసం మోదీ పాలన సాగుతోందని హిందూ, ముస్లిం భాయి భాయి అన్న నినాదాన్ని మనమందరం గట్టిగా నమ్మితేనే హ్యాపీ గా ఉంటామన్నారు.

# సాగునీరు లేక ఎండిన వరి పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

తుంగతుర్తి మార్చ్ 26 (ప్రజాజ్యోతి)
సాగునీరు లేక ఎండిన వరి పంటలకు ఎకరాకు రూ.25000/- రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని బీఆర్ఎస్ తుంగతుర్తి మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామ శివారులో ఎండిన పంటలను బీఆర్ఎస్ మండల మరియు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ... గత పది సంవత్సరాల లో ఏ ఒక్కనాడు కూడా గుంట పొలం ఎండిన సందర్భం లేదన్నారు. ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి అబద్దపు వాగ్దానాలతో అధికారాన్ని చేజిక్కించుకొని రైతాంగాన్ని మోసం చేసిందని అన్నారు. రూ.2లక్షలు రుణ మాఫీ,రైతు భరోసా,క్వింటా దాన్యానికి



రూ.500 బోనస్ ఇస్తానని మాట ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు.ఇవన్నీ ఎప్పుడు ఇస్తారో కూడా తెలియని పరిస్థితి లో ప్రజలు, రైతాంగం ఆందోళన లో ఉన్నారని అన్నారు.
రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మోసం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కి తగిన శాస్తి జరిగే విధంగా బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, వెలుగు పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మల్లెపాక రాములు,నాయకులు గొపగాని రమేష్, తడకమళ్ల రవి కుమార్,మల్లేష్, వెంకన్న,రాములు, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం

## డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్

నల్లగొండ మార్చి 26(ప్రజాజ్యోతి):
నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం ఈనెల 30న ఉదయం 11 గంటలకు హుజూర్నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ తెలిపారు.
మంగళవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 28న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో సీఈసీ సమావేశానికి వెళ్లాల్సి ఉండడంతో సమావేశాన్ని 30కి వాయిదా వేయడం జరిగిందని పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ సిఇసి సభ్యుడైనందున ఈ సమావేశానికి వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. 30న రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ,నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సమావేశం యధావిధిగా జరుగుతుందని చెప్పారు. ఎన్నికల సన్నాహక సమావేశానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలోని పార్టీకి



సంబంధించిన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జీలు పాల్గొంటారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించే దిశగా పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ చైర్మన్లు, ఏఐసీసీ, మెంబర్లు, డిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు, సభ్యులు, జిల్లా, బ్లాక్, మండల గ్రామ, పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల అధ్యక్షులు, కార్యదర్శిలు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు,పిఎసిఎస్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు,తాజా మాజీ సర్పంచ్లంతా హాజరుకావాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కత్తుల కోటి, మాజీ కౌన్సిలర్లు మందడి శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ ఇంతియాజ్ అలీ, నాయకులు జూలకంటి సైదిరెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టా రాకేష్, గోలి రవి, పెరిక చిట్టి తదితరులు పాల్గొన్నారు.

# దారావత్ బిచ్చు నాయక్ కుటుంబ సభ్యులకు పరామర్శ.

## మాజీ మంత్రి,సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి.

చివ్వెంల మార్చి 26(ప్రజాజ్యోతి):
చివ్వెంల మండలం గాయంవారి గూడెం గ్రామపంచాయతి బంగారి తండా కి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దారావత్ బిచ్చు నాయక్ పార్థివ దేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి



తెలియజేసిన మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి.ఈ కార్యక్రమం లో మాజీ జెడ్ పి టి సి చింతమళ్ళ రమేష్,మార్కెట్ వైస్ చైర్మన్ దారావత్ వీరన్న నాయక్,గ్రామ శాఖ అధ్యక్షులు జెర్రిపోతుల కృష్ణయ్య గౌడ్,సూర్యాపేట జిల్లా నాయకులు కలకోట్ల సంజీవ,ఎన్ ఎస్ యు ఐ చివ్వెంల మండల అధ్యక్షుడు దేవరకొండ సాయికృష్ణ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే లక్ష్యంగా తుంగతుర్తి సొసైటీ పాలకవర్గం కృషి

## సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి మార్చ్ 26 (ప్రజా జ్యోతి)
తుంగతుర్తి రైతు సేవా సహకార సొసైటీ పాలకవర్గం రైతు సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తుందని సింగిల్ విండో చైర్మన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు సేవ సహకార సంఘం కార్యాలయంలో (సొసైటీ) చైర్మన్ గుడిపాటి సైదులు ఆధ్వర్యంలో మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం ఆదాయ,




వ్యయాలను సీఈవో వందనం వెంకటేశ్వర్లు సభకు వివరించారు. అనంతరం గుడిపాటి సైదులు మాట్లాడుతూ...రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి సకాలంలో ఎమ్మార్పీ ధరలకే ఎరువులు, సబ్సిడీపై విత్తనాలు, రుణాలు పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం సేకరణ చేస్తున్నామని గుడిపాటి తెలిపారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలను చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు. సొసైటీ అభివృద్ధి అంతా పాలకవర్గం, సభ్యులు, రైతులు, ప్రజాప్రతినిధులు, సహకారంతోనే జరుగుతుందన్నారు. రైతులు సొసైటీ ద్వారా చేపట్టే కార్యక్రమాల వినియోగించుకొని సేవలను సద్వినియోగం చేసుకోవాలని, చైర్మన్ గుడిపాటి సైదులు కోరారు. సొసైటీ పరిధిలోని రైతులందరికీ వ్యవసాయానికి సంబంధించి మరిన్ని సేవలను అందించేందుకు కృషి చేస్తామని తెలియజేస్తూ..రానున్న వేసవి కాలంలో రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మోడెం శ్రీలత, డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, పెండెం యాదగిరి, బిక్షం రెడ్డి, మజీద్, ఈదప్ప, రామచంద్రు, పూలమ్మ రామనర్సమ్మ, తోపాటు రైతులు సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 26(ప్రజాజ్యోతి):
సూర్యాపేట జిల్లాలో లోక్ సభా ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో పి.ఓ,ఏ.పి.ఓ ల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.మంగళ వారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్



లో లోక్ సభ ఎన్నికల సందర్భంగా పి.ఓ,ఏ.పి.ఓ ల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పి.ఓ,ఏ.పి.ఓ లకు ఎన్నికల నిర్వహణ,విధివిధానాలపై మాస్టర్ ట్రైనర్స్ తో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఎన్నికల నిర్వహణకు 5664 మంది సిబ్బందిని ఎంపిక చేయడం జరిగిందని అలాగే ర్యాండమైజేషన్ ను మరో రెండు దఫాలుగా చేపట్టడం జరుగుతుందని అన్నారు.అసెంబ్లీ సెగ్మెంట్ల లో ఏర్పాటు చేయనున్న శిక్షణా కార్యక్రమాల్లో పి.ఓ,ఏ.పి.ఓ లు తప్పక హాజరు అయ్యేవిదంగా ఆయా నియోజక అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదిశగా ఏర్పాట్లను చేపట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సి.ఈ.ఓ అప్పారావు,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు,ఏ.ఓ సుదర్శన్ రెడ్డి,నరేందర్,ఈ డి ఎం గఫర్,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఉమామహేశ్వర్

రామన్నపేట మార్చ్ ప్రజా జ్యోతి.
తెలంగాణ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పట్టణానికి చెందిన అప్పం ఉమామహేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే .మధు, ఆర్. ప్రవీణ్, సంయుక్త ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి రాష్ట్ర కమిటీహో తరపున అండగా ఉంటానని తన ఎన్నికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- మీ భవిష్యత్తు బాగుండాలంటే నైతిక ఓటు వేసి మంచి నాయకున్ని ఎన్నుకోండి
- జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన పిలుపు

నల్లగొండ మార్చి 26(ప్రజాజ్యోతి):
ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం మనదే అని, కుల, మత, లింగభేదం తేడా లేకుండా రాజ్యాంగం అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించిందని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. ఓటు అనే ఆయుధం ద్వారా మంచి నాయకున్ని ఎన్నుకుంటే భవిష్యత్తు బాగుంటుందన్నారు.







పలాన వారికి వేయాలని ఎవరో చెప్తే మీరు ఓటు వేయొద్దని, మీ ఆత్మ సాక్షిగా నైతిక ఓటు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా నల్గొండ పట్టణంలో నైతిక ఓటింగ్ పై నాగార్జున కళాశాల మైదానం నుండి స్థానిక గడియారం సెంటర్ వరకు నిర్వహించిన 5 కే రన్ ను జండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆమె స్థానిక గడియారం సెంటర్లో మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఈ ఎన్నికలలో 85 సంవత్సరాలు నిండిన ఓటర్లకు, దివ్యాంగ ఓటర్లకు హెూమ్ ఓటింగ్ సదుపాయం కల్పించిందని, హెూమ్ ఓటింగ్ వేయాలనుకునే ఓటర్లు ఫామ్-12 డి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, లేదా సాక్ష్యం యాప్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు, అంగన్వాడీ టీచర్లు, ఆర్పీలు, పంచాయతీ సెక్రటరీలు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, పోలీసులు, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్న ఈ 5 కే రన్ కు అడిషనల్ ఎస్పీ రాములు నాయక్,జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి నాగిరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు డాక్టర్ పుల్లారావు, డి ఎస్ డి ఓ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మండల ఉపాధ్యక్షుడి ఎన్నిక వాయిదా

కోరం లేకపోవడంతో ఎన్నిక వాయిదా వేసిన ఆర్టీవో
నేడు ఎన్నిక నిర్వహిస్తామని తెలిపిన ఆర్డీవో

కోదాడ టౌన్ మార్చ్ 26 (ప్రజా జ్యోతి)
కోదాడ మండల ఉపాధ్యక్షుడి (వైస్ ఎంపీపీ) ఎన్నిక వాయిదా పడింది. కోదాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎన్నిక నిర్వహించేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాటు చేశారు. ఎన్నికకు ఎన్నికలు రిటర్నింగ్ అధికారిగా ఆర్డీవో సూర్య నారాయణ వ్యవహరించారు. ఉదయం 11:30 నిమిషాల వరకు ఎంపీటీసీలు ఎవరు రాకపోవడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వాయిదా వేశారు. ఇదిలా ఉండగా వైస్ ఎంపీపీ పదవ కోసం ముగ్గురు పోటీపడుతున్నట్లు సమాచారం. వీరిలో తొగర్రాయి ఎంపీటీసీ లిక్కీ గురవమ్మ, చిమిర్యాల ఎంపీటీసీ కలకొండ సౌజన్య, నల్లబండగూడెం ఎంపీటీసీ ఎర్ర మాల క్రాంతి పోటీ పడుతున్నట్టు తెలుస్తుంది. కోదాడ రూరల్ పరిధిలో ప్రస్తుతం 9 మంది ఎంపీటీసీలు ఉన్నారు. వీరిలో ముగ్గురు వైస్ ఎంపీపీ పదవి కోసం పోటీపడుతున్నారు. పదవి తమదంటే తాము అంటూ ఎవరికి వారు అంచనా వేసుకుంటున్నారు. ఎంపీపీ ఎన్నిక ప్రశాంతంగా ముగిసిన, వైస్ ఎంపీపీ ఎన్నిక మాత్రం కాంగ్రెస్ పార్టీకి కొంచెం తలనొప్పిగానే మారింది

# 2026లో మళ్ళీ వస్తామయ్యా ఎర్రబెల్లి శ్రీలింగమంతుల స్వామి

- నాల్గోవ రోజుకి చేరుకున్న ఎర్రబెల్లి జాతర
-ప్రశాంతంగా ముగిసిన శ్రీ లింగమంతుల జాతర
-చివరి రోజు భక్తులతో కిక్కిరిసిన ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతర
-రాష్ట్ర, జిల్లాల నలుమూల నుంచి గత ఏడాది కంటే ఈఏడాది భారీగా తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్న భక్తులు

నిడమనూరు,మార్చి 26(ప్రజాజ్యోతి):
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామి జాతర యాదవులు నిర్వహించే జాతరలో పెద్దగట్టు (దురాజ్పల్లి) తర్వాత నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామి జాతర.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండోస్థానంలో నిలిచింది. రెండేళ్ళకోసారి జరిగే ఈ జాతరకు యాదవులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నామని ఆలయ చైర్మన్ మశిముక్కుమట్టయ్య తెలిపారు. ఈసందర్భంగా ఆలయ



చైర్మన్ మశిముక్కుమట్టయ్య మాట్లాడుతు శనివారం మార్చి23న రాత్రి 8గంటలకు ఎర్రబెల్లి గ్రామయాదవులు మందగంపలతో జాతర మొదలై మంగళవారం 26తే ది సాయంత్రం 5గంటలకు యలమంచమ్మ బోనాలు సమర్పించిన తర్వాత మాణిక్యాలదేవి గొర్రెల మంద ప్రవేశంతో జాతర ముగిసిందని ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామి ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య తెలిపారు.ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతరకు ఉమ్మడి నలగొండ జిల్లాలతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నలుమూల నుంచి భక్తులు వచ్చి ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామికి దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. నాలుగురోజుల పాటు జరిగిన



జాతరలో సోమవారం, మంగళవారం భక్తులు సుమారు 30వేల మందికి పైగా భక్తులు లింగమంతుల స్వామిని దర్శించుకున్నారు. అదే విధంగా ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతర సందర్భంగా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నలుముల నుంచి భక్తులు అధికసంఖ్యలో రావడంతో రహదారిపై ట్రాఫిక్ జామ్ కాకుండా, భక్తులు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా హాలియ సీఐ జి.జనార్ధన్ ఆద్వర్యంలో పోలీస్ బందోబస్తూ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిడమనూరు ఎస్ఐఎస్ ఐ గోపాల్ రావు , ఏఎస్ఐ రమేష్,జోజి, ఆలయ కమిటీ మెంబర్లు, తదితరులు, పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాల్వాయి చంద్రశేఖర్ రెడ్డి, సిద్దునూరి వెంకటేశ్వర్లు ,నాగార్జునసాగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఐతగోని మధు,నిడమనూరు మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి మెరుగు శ్రీను , ఆర్గనైజింగ్ సభ్యులు పగిళ్ల శివ,దూసరి మహేష్ గౌడ్,కొండల్ ,మల్లికంటి కోటేష్ ,జక్కలి లింగయ్య,మశిముక్కురవి, మధుకర్ రెడ్డి ,వట్టికోటి రవి,నర్సయ్య ఎర్రబెల్లి గ్రామ ప్రజలు ,యువకులు, తదితరులు ,పాల్గొన్నారు.ఖ

# కామ్రేడ్ బొమ్మగూని ధర్మభూక్షం 13వ వర్ధంతి.

రామన్నపేట మార్చి 26 ప్రజా జ్యోతి.
రామన్నపేట మండల కేంద్రంలో గీతా పనివారుల సంఘం జాతీయ నాయకుడు తెలంగాణ సాయుధ పోరాట సమరయోధుడు కామ్రేడ్ బొమ్మగూని ధర్మభుక్షంహ13వ వర్ధంతిహకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా నాయకులు పాల్గొని మల్లయ్య ,మండల నాయకులు గంగాపురం వెంకటయ్య ,సీనియర్ కామ్రేడ్స్ వీరమల్ల వెంకటయ్య, ముత్తయ్య గీతా పనివాళ్ల సంఘం నాయకులు లగ్గోని యాదయ్య, గంగాపురం యాదవ్ ,భూపతి ,నరసింహ ,చెరుకు శివరాజ్ కోనూర, సుధాకర్, విరమణ లక్ష్మీనారాయణ, కోనూరి నరసింహ, నోముల వెంకటేష్ ,గంగాపురం యాదగిరి ,శంకర్ ,తదితరులు పాల్గొన్నారు



# గాలి కుంటు వ్యాధి టీకాను సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి మార్చ్ 26 (ప్రజా జ్యోతి)
పశువులలో వచ్చే ప్రమాదకరమైనటువంటి గాలికుంటు వ్యాధి టీకాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి కుమారస్వామి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి పశు వైద్యశాలను ఆకస్మికంగా విచ్చేసి గాలి కుంటు వ్యాధి టీకాలను పరిశీలించారు. అనంతరం ఆన్లైన్ లో టీకాల నమోదును పరిశోధించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... నాలుగు సంవత్సరాలు నిండిన ప్రతి పశువుకు టీకాలను తప్పకుండా వేయించాలన్నారు.. ఈ వ్యాధి గర్భం దాల్చిన పశువుల్లో వచ్చినట్లయితే కడుపులో దూడలు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. పాలిచ్చే పశువులకు ఈ వ్యాధి సోకినట్లయితే పూర్తిగా పాలు తగ్గిపోయే ప్రమాదం ఉ ందన్నారు. ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే ఈ టీకాను రైతులు సద్వినియోగం చేసుకొని తమ పశువులను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రవి ప్రసాద్,డాక్టర్ వెంకన్న, డాక్టర్ నవీన్, డాక్టర్ మమత. సిబ్బంది సుష్మ ,మహేష్, బుచ్చిబాబు, రైతులు బిక్షం ,కిరణ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 26

మాక్లూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం అధికారులు 15 వ,విడత మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి హాజరయ్యారు.మండలంలోని 32 గ్రామ పంచాయతీల పరిధిలో 2002 నుంచి 2023 సంవత్సరం వరకు చేపట్టిన ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు.ఉపాధి హామీ పనుల్లో పని చేయని




కూలీల పేర్లను గుర్తించడం జరిగింది.పని చేయని వారి పేర్లు రాయడంతో పనికి వచ్చే కూలీలు నష్టపోయారని అధికారులు గుర్తించారు.ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని శిక్షణ కలెక్టర్ అధికారులకు సూచించారు.బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎన్ఎంఎస్ పై అవగాహన పెంచుకోవాలని ఆమె పేర్కొన్నారు.కూలీలకు రావాల్సిన డబ్బులు అందించే విధంగా కృషి చేస్తామని వెల్లడించారు.కొత్త వారికి జాబ్ కార్డ్ త్వరగా అందేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ అధికారి సాయగౌడ్, డివిఓ నారాయణ,ఎంపిడిఓ క్రాంతి,ప్రోగ్రాం మేనేజర్ అశోక్ కుమార్,ఎస్టిఎం దత్తు,ఎస్ఆర్పి రాఘవులు,ఏపిఓ ఓంకార్,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

## కందకుర్తి చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 26 :

పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు ఎస్సై ఈ సాయన్న తెలిపారు. రెంజల్ మండలంలోని కందకుర్తి చెక్ పోస్ట్ వద్ద మంగళవారం వాహనాలను తనిఖీ చేసినట్లు ఎస్సై తెలిపారు. వాహనాలలో ప్రయాణికులు 50 వేలకు రూపాయలకు మించి తీసుకపోరాదని, వాటికి సంబంధించిన ఆధారాలను ఉంచుకొని



ప్రయాణించాలన్నారు. అక్రమంగా మద్యం, డబ్బు రవాణా చేసినట్లయితే ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. ఈ తనిఖీ నిర్వహణలో కానిస్టేబుల్ ఓడ్డేన్న, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

## అన్నదానానికి ముందుకు రండి..

–సేవా మార్గమే మానవ జీవితానికి సార్ధకత..

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 26.

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కల్కి నగర్ లో గల శ్రీ పరంజ్యోతి కల్కి భగవాన్ ఆలయంలో మంగళవారం సందర్భంగా గత మూడు



సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం కూడా నిర్వహించడం జరిగింది.నేటి అన్నదాన కార్యక్రమానికి అన్నదాతలుగా గంగెల్లి వీరప్రసాద్ మౌనిక బిక్కనూర్ ముందుకు రావడం జరిగింది.వీరికి శ్రీ పరంజ్యోతి కల్కి సేవా సమితి తరపున సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అన్నదానానికి ముందుకు రావాలని మానవ జీవితానికి సేవతోనే సార్ధకత చేకూరుతుందని అన్నదానం చేయాలనుకున్నవారు ఎర్రం చంద్రశేఖర్ 9849601438 కి సంప్రదించాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు డాక్టర్ బాలు,కొమ్మిరిశెట్టి దిగంబర్, పప్పుల శ్రావణి రాజేంద్రప్రసాద్, పబ్బ జ్యోతి,పాత స్వరూప,కొడిశాల గంగాధర్ ,సిద్ధంశెట్టి సంతోష్ లు పాల్గొనడం జరిగింది.

## తీర్థయాత్ర చేసిన నాయకులు

బిచ్కుంద మార్చి26 (ప్రజా జ్యోతి)

సంవత్సరకాలంలో ముస్లింలు ఎప్పుడైనా మక్కా తీర్థయాత్ర చేస్తే దానిని ఉమ్రాహ్ అంటారు. అరబ్బి భాషలో ఉమ్రాహ్ అంటే పవిత్ర స్థలం సందర్శన. అక్కడ ఇహ్రాం ధరించి కాబా చుట్టూ తవాఫ్ చేయడం, అల్ సఫా, మర్వాహ్ మధ్య సయీ చేయడం. ఇంకో విధంగా చెప్పాలంటే ఇది ఒక చిన్న తీర్థయాత్ర. హజ్ అనేది పెద్ద తీర్థయాత్ర. ఇస్లాం సిద్ధాంతాల ప్రకారం ఉమ్రాహ్ అత్యవసరం కానప్పటికీ పుణ్యకార్యమే. అయితే మండల కేంద్రానికి చెందిన సీనియర్



నాయకుడు షేక్ పాషా సేట్ తో పాటు అన్వర్ సేట్ మరికొందరు శనివారం నాడు సాయంత్రం హైదరాబాద్ ఎయిర్పోర్ట్ నుండి విమానంలో ఉమ్రాహ్ తీర్థయాత్ర కోసం బయలుదేరిన విషయం పాఠకులకు విధితమే. ఈ సందర్భంగా వారు దర్శనం అయిందనీ సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేశారు.

వారికి ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొని అందరూ బాగుండాలని, పంటలు బాగుండాలని, సమాజంలో అందరూ కలిసి మెలిసి ఉండాలని కోరామని పేర్కొన్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జా..

## ఆందోళనలో కొనుగోలుదారులు

## డబ్బులు తిరిగి చెల్లించాలని డిమాండ్

బాల్కొండ,ప్రజాజ్యోతి:

నిజామాబాద్ జిల్లా బాల్కొండ లో కోట్లాది రూపాయల విలువ గల ప్రభుత్వ భూముల్ని కబ్జాల బాగోతాలు ఒక్కోటివెలుగులోకి వస్తున్నాయి. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఆర్మూర్ అర్.డి. ఓ. యన్.టి. అర్.కాలనీలో ప్లాట్స్ పట్టాల వెరిఫికేషన్ ను ఈ నెల 20 నుండి ప్రారంభించారు.గతంలో ఈదే కాలనీలో ప్లాట్స్ ఇప్పిస్తామని ప్రభుత్వ భూ కబ్జా దారులు పేదల వద్ద ఒకోక్కరి వద్ద 40 వెలు వసూలు చేసి పూర్వపు యం.అర్. ఓ ల సంతకాలు ఫోర్జరీ చేసి పూర్వపు సర్వేయర్ ల ద్వారా ప్రభుత్వ భూమినీ కొలతలు చేసి చూయించారని దీంతో లబ్ధి దారులకు ఇచ్చిన ప్లాట్ పట్టా సర్టిఫికేట్స్ నకిలీ వని తేలడంతో పెద ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాము అప్పు చేసి 40 వేలకు పైగాచెల్లించామని ప్లాట్స్ అమ్మిన భూ కబ్జా దారులు మా డబ్బులు మాకు ప్లాట్స్ అమ్మిన తేది నుండి ఈ రోజు వరకు రూ,5/- వంతున వడ్డీతో సహా అసలు చెల్లించాలని లేని పక్షంలో పోలీస్ స్టేషన్ లో మూకుమ్మడి ఫిర్యాదులు చేస్తామని జనార్ధన్,హసీనా, మరియు మోస పోయిన మరి కొందరు పత్రికల ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు.ఇదే కాలంలో ప్రభుత్వం 385 పైగా నిజమైన పట్టాలు జారి చేయగ,నేడు ప్రభుత్వ భూముల్ని ఆక్రమించి నకిలీ 623 పట్టాలు వెలిశాయి అని తెలుస్తుంది.

**రాష్ట్ర సర్వే బృందంతో మళ్ళీ సర్వే చెయ్యాలి: రాష్ట్ర చైర్మన్**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ లో కోట్లాది రూపాయల విలువ గల ప్రభుత్వ భూముల్ని కబ్జాలు చేసిన "భూకబ్జా దారులు ప్రభుత్వం ద్వారా సర్వే చేస్తున్న బృందం"వేనకాలె ఉ ఒడటంలో అర్థం లేదని ప్రస్తుతం నిర్వహించిన సర్వే రద్దు చేసి "రాష్ట్ర భూపరిపాలన సర్వే బృంద గూగుల్ మ్యాప్ ప్రకారంగా సర్వే చెయ్యాలని" బాల్కొండ గ్రామాన్ని దత్తత తీసుకున్న తెలంగాణ రాష్ట్ర నేషనల్ యూత్ ప్రాజెక్ట్, యునైటెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ ఆర్గనైజేషన్,దక్షిణ ఆసియా మైత్రి సదస్సు చైర్మన్ వి.సత్యగౌడ్ ,సెక్రెటరీ నర్సింగ్ రావు, ఈ నెల 22 శుక్రవారం, భూ సర్వే భూమి కొలతలు శాఖ మరియు సమాచార హక్కు కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

**పూర్వపు సర్వేయర్ లను విచారించాలని డిమాండ్**

యన్.టి.అర్.కాలనీలో 1995 నుండి ప్రభుత్వ భూముల్లో భూ కబ్జా దారులు పేదల వద్ద ఒకోక్కరి వద్ద 40 వెలు వసూలు చేసి 1995 నుండి గతంలో పని చేసిన సర్వేయర్ లచే హద్దులు చూపించారని తెలుస్తుంది. అప్పట్లో భూ కబ్జా దారులు వసూలు చేసిన దాంట్లో నుండి పూర్వపు సర్వేయర్స్ ఒక్కో పట్టా దారుల ద్వారా రూ,5,000/- ప్రభుత్వ భూముల్లో ప్లాట్స్ చూపించి నందుకు నజరానా ముట్ట జెప్పునట్లు లబ్ధి దారులు ఆరోపిస్తున్నారు. యన్.టి.అర్.కాలనీలో భూ కబ్జా దారులు



ఇచ్చిన పట్టా సర్టి ఫికేట్స్ నకిలీ వని తేలడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఇది ఇలా ఉ ఒడగా 1995 నుండి 2023 వరకు బాల్కొండ లో పని చేసిన సర్వేయర్ లతో శాఖ పరమైన విచారణ చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర నేషనల్ యూత్ ప్రాజెక్ట్, యునైటెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ ఆర్గనైజేషన్,దక్షిణ ఆసియా మైత్రి సదస్సు చైర్మన్ వి.సత్యగౌడ్,సెక్రెటరీ నర్సింగ్ రావు డిమాండ్ చేస్తున్నారు.

**బాల్కొండ లో నిర్వహించిన సర్వే బోకస్ ఏనా ?**

బాల్కొండ లో గత ఫిబ్రవరి 1 నుండి నేటి రోజు వరకు ప్రభుత్వ భూముల గుర్తింపు సర్వే లో అనేక లోటు పాట్లు జరుగుతున్నాయని సత్య గౌడ్,నర్సింగ్ రావు అవేదన వ్యక్తం చేశారు.సర్వే నంబర్ 1327,1329,1330,31, 32 మరియు 1333 లో 224.19 గుంటల భూమి ఉండాలి కాని భూ కబ్జా దారుల చేతుల్లో వందల ఏకరాలు కబ్జాలకు గురైనట్లు తెలుస్తోందని, ప్రస్తుతం మిగిలింది కొద్ది మాత్రమే ప్రభుత్వ భూములు మిగిలి ఉ న్నాయనితెలుస్తుంది. ఇది ఇలా ఉండగా బాల్కొండ లో సర్వే బృందానికి అధికారి అయిన వెంకటేశ్వర్లు, ముందుగా గూగుల్ మ్యాప్ తో సర్వే చేసినప్పుడు సరియైన హద్దులు పెట్టడం జరిగింది. ఇలోగ సర్వే బృందానికి అధికారి అయిన వెంకటేశ్వర్లు, వేరే పార్టీ ముఖ్య రాజా కీయ నాయకుడి ఒత్తిడికి గురై ఆ రాజ కీయ నాయకుడి అను చరులైనా ప్రభుత్వ భూముల్ని భూ కబ్జాలు చేసిన వారితో "అమామ్యా " లోపాయి కారి ఒప్పందాలు చేసుకొని రీ సర్వే పేరుతో (పది రోజుల తర్వాత)ముందుగా పెట్టిన హద్దులను మార్చివేసి మళ్ళీ హద్దు రాళ్ళను ప్రభుత్వ భూమిని కుదింపు చేసి మార్చు పెట్టడంతో వివిధ పత్రికల్లో వార్తలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడంతో నిజామాబాద్ నుండి అసిస్టెంట్ డైరెక్టర్ భూమి కొలతలు అధికారి తేది 20-,03-2024 రోజు బాల్కొండ కు వచ్చి విచారణ చేపట్టడం జరిగింది.ఈ వ్యవహారం అంతా సర్వే నెంబర్ 1327,లో ఒక ఏకరం భూమి భూ కబ్జా దారులకు వదిలి వేశారని తెలుస్తుంది,అలాగే 1333 సర్వే నంబర్ లోని ప్రభుత్వ భూమి ముక్కిడి,ఫకీర్ గుట్టలను జే.సి.బి తో త్రవ్వగా మైందానంగా ఏర్పడ్డ ఖాళీ స్థలాలను ఆక్రమించి వ్యవసాయ పొలాలను చేసుకోవడంతో కొన్ని వందల ఏకరాల ప్రభుత్వ భూమిని భూ కబ్జా దారులకు వదిలి వేసి హద్దు రాళ్ళను మార్చి వేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

**లివివాద పరమైన డివిజనల్ సర్వేయర్**

బాల్కొండ లో జరుగుతున్న సర్వే బృందానికి అధికారి అయిన వెంకటేశ్వర్లు,గతంలో బోధన్ డివిజన్ లో కూడా అనేక ఆరోపణలు ఉన్నాయి వాటిలో బాగంగా బోధన్ లోని ఏడపల్లి మండలం అలి సాగర్ రోడ్డు భూ వివాదంలో వెంకటేశ్వర్లు ప్రమేయం ఉందని విచారణ జరిపిన పూర్వపు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వెంకటేశ్వర్లు ని సస్పెన్షన్ కు గురి చేశారు,ఈ విషయం వివిధ దిన పత్రిక లతో పాటు ఈనాడు పత్రికల్లో తేది 03-03-2022 లో వార్తలు కూడా వచ్చాయి.పూర్వపు రాష్ట్ర మంత్రి కే.టి.అర్. బంధువు అని చెప్పు కుని నిజామాబాద్ ఆర్య నగర్ లో ప్రభుత్వ భూమితో పాటు అక్కడ ఉన్న చెరువు నాల ను కూడా ఆక్రమించిన అనేక ఆరోపణల గురించి కథనాలు వివిధ పత్రికల్లో 09-04-2021 వచ్చాయి.ఇంతే కాకుండా గతంలో కూడా ఏ.సి.బి వివాదం లో ఉన్నారని తెలిసింది.

లిబాల్కొండ తహాశిల్ దార్ ఇలా చేస్తే బాగుంటుంది

బాల్కొండ లోని ఎన్.టి.అర్ కాలనీ లో ప్రభుత్వ భూముల్ని ఆక్రమించి నకిలీ పట్టాలు ఇచ్చిన భూ కబ్జా దారుల భారత పట్టాల%శీ%టే ముందుగబాల్కొండ తహాశిల్ ద్వారా వివిధ పత్రికల్లో ఎన్టీఆర్ కాలనీలో ఉన్న పట్టా దారులు ప్రతి ఒక్క లబ్ధిదారుడు వాళ్ల దగ్గర ఉన్నటువంటి పట్టా జిరాక్స్ కాపీని తహశిల్ కార్యాలయంలో గడువు లోగ అందజేయాలని కావున ప్లాట్ పత్రాలు కలిగి ఉన్నవారు పట్ట జిరాక్స్ ని జమ చేయకుంటే మీ పట్టాని రద్దు చేసినట్టే అవుతుందని,కావున మీరు మీ పట్టలను జమ చేస్తే సరైన విచారణ చేసి మీ పట్టణాన్ని మళ్ళీ తిరిగి మీకు అప్పగి స్తా%శీ% అని ప్రకటన ఇస్తే డూప్లికేట్ పట్టాలు అన్ని బయటికి వస్తాయని తద్వారా బాల్కొండ ప్రజలను న్యాయం చేసినట్టుగా ఉంటుంది ప్రభుత్వ భూమిని కాపాడినట్టుగా ఉంటుందని అసలు నకిలీ పట్టా ల బాగోతం బయటికి వస్తుందనీ ప్రజలు పలు యువజన సంఘాల వారు బాల్కొండ తహాశిల్ దార్ కు విజ్ఞప్తి చేస్తున్నారు.ఇది ఇలా ఉండగా బాల్కొండ ప్రభుత్వ భూముల విషయంలో కూడా రాష్ట్ర పోలీస్ శాఖ ద్వారా రహస్య విచారణ చేసి వాటికి ఏ యం.అర్. ఓ పట్టా చేశారు ? అవి అసలా ? నకిలీ పట్టా లా ? అన్ని రకాల పాట్టాలు సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్ ద్వారా పరిశీలన చేస్తే నిజ నిజాలు బయటికి వస్తాయని నర్సింగ్ రావు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూముల్ని వదిలేసి హద్దు రాళ్ళు పాత దంతో మతలబు ఏమిటో అల్ల కొండ ఖిల్లా లో ఆగమై తిరుగుతున్న బెతాలునికే ఎరుక అని ప్రజలు యువ జనలు ముక్కు మీద వేలేసుకుం టున్నారు.ఇది ఇలా ఉండగా ఇల్లు నిర్మించిన వారు వాటిని మార్కెట్ ధరకు రెండింతల కు అమ్ముకోవడం, ప్రభుత్వ భూముల్ని ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడంతో భూ కబ్జా దారులు మూడు పువ్వులు ఆరు కాయలు గా చెలామణి అవుతూ బెంజి కార్లో దర్జాగా తిరుగు తున్నరని ప్రజలందరికీ తెలుసు.

## కోటగిరి మండల కేంద్రంలో చలివేంద్రం ప్రారంభోత్సవం

కోటగిరి, మార్చ్26, ప్రజా జ్యోతి

కోటగిరి మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద ఎండాకాలం ప్రజల దాహాన్ని స్వేద తీర్చడం కోసం అభయ హస్తం ఫౌండేషన్ మాజీ సర్పంచ్ బర్ల గంగారం మంగళవారం ఏర్పాటు చేసినటువంటి చలివేంద్రాన్ని కోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షాహిద్ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొత్తపల్లి ప్రాథమిక సహకార సంఘ అధ్యక్షులు సునీల్ కుమార్ చౌదరి మాట్లాడుతూ మండల కేంద్రంలో అభ్యాసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం చాలా పెద్ద నిర్ణయం అన్నారు ఫౌండేషన్ తరపున ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తామన్నారు వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు దాహం తీర్చడం ప్రధాన కర్తవ్యం అని అభయస్తం ఫౌండేషన్ స్వార్థకం చేసుకోవడం వివిధ రకాల సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమానికి కృషి చేసిన మాజీ సర్పంచ్ బర్ల గంగారం వారి కుమారులు బర్ల మధుకర్ వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు

ఈ సందర్భంగా బర్ల మధుకర్ మాట్లాడుతూ మండల కేంద్రానికి ప్రతి గ్రామం నుంచి ప్రజలు ఎక్కువగా వస్తారని ప్రజలకు వడదెబ్బ తగలకుండా ఉండటానికి ప్రజలకు దాహాన్ని తీర్చిన వారం అవుతామని ఆయన అన్నారు. ఎంపిటిసి కొట్ట మనోహర్ మాట్లాడుతూ ఏర్పాటు చేసిన చలివేంద్రంలో ఉదయం మజ్జిగ




మధ్యాహ్నం మంచినీళ్లు అందిస్తారన్నారు చదివేంద్రం ఏర్పాటు చేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షాహిద్, ఎంపీటీసీ కొత్త మనోహర్, ఎంపీపీ వల్లేపల్లి సునీత శ్రీనివాస్ రావు, శివరాజ్ దేశాయ్, కొల్లూరు కిషోర్, మాజీ ఎంపీటీసీ సలీం, కొత్తపల్లి సహకార సంఘం అధ్యక్షులు సునీల్ కుమార్ చౌదరి, కప్ప గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ మొదటి వారంలో ధాన్యం కోనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

–రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 26.

యాసంగి 2023-24 వరి పంట కోనుగోలు నిమిత్తం ధాన్యము కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం నుంచి మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, జిల్లా ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.యాసంగి ధాన్యం కొనుగోలు, సిఎంఆర్ డెలివరీ, తాగునీటి ఎద్దడి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సి. ఎస్. సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికారులు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని తెలిపారు. జిల్లాలో 347 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వీటిలో సహకార సంఘాల ద్వారా 325, ఐకెపి ఆధ్వర్యంలో 22 దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ మొదటి వారంలో బాన్సువాడ, బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పంట కోతలకు అనుగుణంగా ప్రారంభించాలని చెప్పారు.ఎక్కడ ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోకుండా చూడాలని, అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహిస్తూ రైతుల వద్ద నుంచి మద్దతు ధర పై ఎక్కడ ఇబ్బందులేకుండా కొనుగోలు ప్రక్రియ ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని సూచించారు.

జిల్లాలో 347 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం దిగుబడి మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని తెలిపారు. యాసంగి సీజన్లు గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాళ్ల 2 వేల 203 రూపాయలు, సాధారణ రకం ధాన్యానికి క్వింటాళ్ల 2 వేల 183 రూపాయల మద్దతు ధర చెల్లించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మౌళిక వసతులు, టార్పాలిన్లు, క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు ఏర్పాటు చేయాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం 17 లోపు ఉండాలనే అంశాలపై రైతులకు విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ తెలిపారు.

ధాన్యం కొనుగోలు నిమిత్తం అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైస్ మిల్లర్ల వద్ద హమాలీల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని తీసుకుని వచ్చే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతులకు సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖరీఫ్ 2023-24 సీజన్ కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ భారత ఆహార సంస్థకు సకాలంలో డెలివరీ చేసే విధంగా రైస్ మిల్లులను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ చందర్ నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ ఆర్డీవోలు రఘునాథరావు, ప్రభాకర్, రమేష్, సిపిఓ రాజారాం, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, సహాయ పౌరసరఫరాల అధికారి నిత్యానంద్, తాగునీటి శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు ఆస్తులకు రక్షణ కరువు

ఆధిపత్యం చెలాయిస్తున్న పలుకుబడి లేని నాయకుడు

బిచ్కుంద మార్చ్ 26 (ప్రజా జ్యోతి)

కోట్లాది రూపాయల వక్ఫ్ బోర్డు భూములు కబ్జా దారుల కోరల్లో చిక్కి అన్యాక్రాంతమవుతున్నాయి. బిచ్కుంద మండలంలో వందల ఎకరాలు కలవు. ఇవి చాలావరకు కబ్జాలు పాలయ్యాయి. మండలంలోని హజ్గుల్, శాంతాపూర్ గ్రామంలో ఓ వ్యక్తి వక్ఫ్



ఆస్తులకు తానే యజమాని అనుకుంటూ తన ఆధీనంలో ఉ ంచుకున్నాడని మండల మైనారిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా అమ్మకాలతో పదుల సంఖ్యలో ఎకరాలు భూములు హరించుకుపోయాయి. సదరు ఆ వ్యక్తి భూములను హరించడమే గాకుండా వాజిద్నగర్ గ్రామంలో దర్గా నిర్మాణ పేరుతో వక్ఫ్ బోర్డు నిధులతో సుమారు ఐదు లక్షల రూపాయలు వృధా చేసాడని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ నాయకులకు బురిడీ కొట్టించి వారి అండదండలతో అటూ మైనారిటీ ప్రజలకు ఇటు తనకు నమ్మి ఇచ్చిన పదవికి అన్యాయం చేసాడని తెలుస్తోంది. ఇకనైనా వక్ఫ్ బోర్డు ఆస్తులపై విచారణ జరిపి మైనారిటీ వక్ఫ్ ఆస్తులు వృధా కాకుండా అవినీతికి పాల్పడిన ఆ వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# కొండపాక జర్నలిస్ట్ సంఘం అధ్యక్షునిగా చిలుముల వెంకటేశం



ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక : కొండపాక మండల జర్నలిస్ట్ సంఘం నూతన పాలకమండలి ఎన్నికలు మంగళవారం రోజు జరిగాయి. దుద్దెడ రేణుక ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో సర్వ సభ్యుల సమావేశంలో రెండు సంవత్సరాల కాలపరిమితికి నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా చిలుముల వెంకటేష్(నమస్తే తెలంగాణ ), ఉపాధ్యక్షుడిగా వడ్లకొండ శ్రీనివాస్ ( ఆంధ్ర ప్రభ ), ప్రధాన కార్యదర్శిగా దేవీ కిరణ్(వార్త ), కోశాధికారిగా కృష్ణారెడ్డి( తెలుగు ప్రభ ), సహాయ కార్యదర్శిగా సాగర్(ఎస్ఎస్సి), సలహాదారుగా శ్రీహరి(ఈనాడు) లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. సంఘం అభివృద్ధి కోసం పాటు పడతామన్నారు. కుకునూర్ పల్లి , కొండపాక మండలాల పరిధిలోని జర్నలిస్టుల సమస్యల సాధనకు తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కుసుంబ శ్రీనివాస్,నర్రసాయి, నాగరాజు, బాల్రెడ్డి, సంపత్ , బుచ్చిరెడ్డి , భాస్కర్, యాదగిరి,పురుషోత్తం, పాషా తదితరులు పాల్గొన్నారు.

# దోభీఘాట్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటా

* ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మార్చి 26, (ప్రజాజ్యోతి): జ్యోతినగర్ లోని దోభీఘాట్ లో నెల కొన్న సమస్యల పరిష్కా రానికి తగిన చర్యలు తీసుకుంటామని మల్కా జిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి మంగళవారం ఆయన మల్కాజిగిరి పార్ల మెంట్ నియోజక వర్గం బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మీరెడ్డి,స్థానిక కార్పొరేట ర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి దోభి ఘాట్ స్థలాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు రజక సంఘం నేత లతో సమావేశమైనారు. రజకులుకున్న సమస్యల పై చర్చించారు. సమస్యల న్ని విన్న తర్వాత వారు సానుకూలంగా స్పందిం చారు.ఈ దోభిఘాట్ కు సంబంధించిన సమస్య లన్ని తాము పరిష్కరిస్తా మని ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మీరెడ్డి స్పష్టమైన హామీ నిచ్చా రు. అనంతరం తెలంగాణ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు.ఈ కార్యక్రమం లో జవహర్ నగర్ కార్పొరే టర్ ఏకే. మురుగేశ్, జెఏ సీ నేత వెంకన్న, మల్లేష్ యాదవ్, నర్సింగరావు, పరమేష్, కాటంరాజు, బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళ, యువజన సంఘాల నేతలు, రజక సంఘం నేతలు సత్యానారాయణ, కాసర్ల నాగరా జు, యాదగిరి, శ్రీకాంత్, తిరుపతి, లక్ష్మణ్, శంకర్, పెద్దలు, సతీష్, ప్రవీణ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సెలవు దినాల్లో నూ లైబ్రరీ ఓపెన్ చేయాలి

* కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన నిరుద్యోగ అభ్యర్థులు
* సానుకూలంగా స్పందించిన కలెక్టర్



సిద్దిపేట, మార్చి 26 (జనజాగృతి): ఉద్యోగ నియామకాల పోటీ పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున పండుగ సెలవుల్లోనూ జిల్లా గ్రంథాలయాన్ని తెరిచి ఉంచాలని నిరుద్యోగులు కోరారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయంలో తాము గత కొన్ని నెలలుగా గ్రూప్స్, డీఎస్సీ, యూపీఎస్సీ, ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నామన్నారు. పండుగ సెలవుల్లో లైబ్రరీ తెరవకపోవడం తో తమ చదువుకు ఆటంకమవుతుందని, లైబ్రేరియన్ తో మాట్లాడి రోజూ లైబ్రరీ ఓపెన్ ఉండేలా ఆదేశించాలని కోరినట్టు వారు తెలిపారు. నిరుద్యోగుల సమస్య ను విన్న జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తమ సమస్య పరిష్కరిస్తానని చెప్పారని వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు నిరుద్యోగులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కోమటి చెరువు యూనిట్ మేనేజర్ గా ఎం గంగారాం నియామకం



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : సిద్దిపేట కోమటి చెరువు తెలంగాణ టూరిజం శాఖ మేనేజర్ గా గంగారాం నియమితులయ్యారు. ఇప్పటివరకు పని చేసిన బి ఎం రెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించారు. టూరిజం కు చెందిన వివిధ విభాగాల్లో సేవలకు, సర్వీస్ కొరకు తనను సంప్రదించాలని ఈ సందర్భంగా కొత్త మేనేజర్ గంగారాం సూచించారు.

# టెట్ ఫీజ్‌ను తగ్గించాలి

* డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి
* డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు



రాయపోల్ మార్చి 26( ప్రజా జ్యోతి) విద్యార్థుల ఆర్థిక పరిస్థితిలను పరిగణలోకి తిసుకొని టెట్ ఫీజును గతంలో మాదిరిగానే ఫీజ్ రుసుమును పైనల్ చేయాలని అధికంగా పెంచడం వలన విద్యార్థులకు అధిక బారం పడే అవకాశ మున్నందున ఫీజ్ ను తగ్గించాలని మంగళవారం నాడు ఏర్పాటు డిబిఎఫ్ జిల్లా ప్రధాక కార్యదర్శి బ్యాగరి వేణు లు కలిసి ఏర్పాటు చేసిన ఒక ప్రకటనందు ప్రభుత్వాన్ని కొరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో పేపర్_1 కు 200, రెండు పేపర్ల ఫీజ్ 300 ఉన్నటువంటి ఫీజ్ ను ప్రస్తుతం పేపర్_1 కు 1000 రూ.లు, రెండు పేపర్ల ఫీజ్ 2000 పెంచడం వలన విద్యార్థులకు అదనపు బారం పడే అవకాశముందన్నారు.టెట్ పరీక్ష కేంద్రాలను పూర్వపు 11 జిల్లాల్లో నిర్వహించాలని ప్రభుత్వం ఆలొచిస్తున్నందున విద్యార్థుల ప్రయాణాలను,పెళ్ళై పిల్లున్న వారు సుదూర ప్రయాణం చేసి పరిక్షలు వ్రాయలంటే ఇబ్బందులు పడే పరిస్థులున్నందున 33 జిల్లా కేంద్రాలలో పరిక్షకేంద్రాలను ఏర్పాటు చేసి ఎడులక్షల మంది విద్యార్థుల సమస్యలను పరిగణలోకి తిసుకొని పరిక్ష నిర్వహించాలని కొరుతున్నాం ఈ కార్యక్రమంలో నాయకులు బాబు తదతరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆలయ వార్షికోత్సవాలు



కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి26. మండల కేంద్రమైన కౌడిపల్లి లో నీ శ్రీ శివ పంచాయతన నవగ్రహ సహిత శ్రీ దాసాంజనేయ స్వామి శ్రీ పోచమాంబ, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయాల ప్రథమ వార్షికోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నేత్రపర్వంగా సాగింది. గ్రామ పురోహితులు కోలచల రాజేశ్వర శర్మ, అర్చకుల బృందం నేతృత్వంలో ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయాల్లో పంచామృత అభిషేకం, అలంకరణ నిర్వహించారు అలాగే హోమం నిర్వహించి శ్రీ ఆంజనేయ స్వామి వారికి సామూహిక శతుర్ధ సహస్ర 14 వేల నాగవల్లి పత్రార్చన ,బలి ప్రధానం, మహా పూర్ణాహుతి శాంతి కళ్యాణం, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ , అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వార్షికోత్సవానికి హాజరైన శ్రీ మాధవానంద స్వామి, ఎమ్మెల్యే సునీత రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆలయాల వార్షికోత్సవాలను పురస్కరించుకొని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మిరెడ్డి, రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవ నంద స్వామి ,తాజా మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి హాజరై ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా మాధవానంద స్వామి భక్తులకు దర్శనం ఇచ్చి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ భక్తితోనే మోక్షం లభిస్తుందని ప్రజలంతా ప్రేమ, భక్తి ,కరుణ మార్గాలలో నడవాలని సూచించారు. దేవునికి పూజ చేస్తే ఆ పూజ ఫలం ప్రపంచానికి మొత్తం దక్కుతుందన్నారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ ఆంజనేయ స్వామి కృపతో ఈ ఏడు వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు స్వామివారి కృపతో కౌడిపలి ్లలో మిగిలి ఉన్న దేవాలయాలు పూర్తి చేయడానికి సంకల్పం కల్పించాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సునీత రెడ్డిని గ్రామ పెద్దలు సాలువాలతో ఘనంగా సత్కరించారు ఆంజనేయ స్వామి కృపాకటాక్షా లతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కాలేరు మంజుల శివాంజనేయులు, ఎంపీపీ రాజు నాయక్, వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా పీఏసిఎస్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ చిలుముల చిన్నంరెడ్డి మాజీ సి డి సి చైర్మన్ దుర్గా రెడ్డి, గ్రామ పెద్దలు చిలుముల రాజీవ్ రెడ్డి, చిన్నంరెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యు లు కౌడ శ్రీనివాస్ గుప్తా, ఉడుత రాజు గుప్తా, కాంట్రాక్టర్ రాజు యాదవ్,డా పురుషోత్తం, దుర్గా గౌడ్ ,అంపటి సత్యనారాయణ ,దర్జీ చంద్రం ,మోతిలాల్ గౌడ్ బుజరంపే ట మల్లేశం, మహిళా నాయకురాలు మట్ట నీరజ రెడ్డి, తుని కి మాజీ ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, చేల్ల మల్లేశం, మాజీ వైస్ ఎంపీపీ సున్నం సతీష్ ,మండల నాయకులు, శ్రీనివాసరావు ,అమర్ సింగ్ రాథోడ్,కొండల్ రెడ్డి,కిరణ్ కుమార్ గుప్తా, వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు జరగబోయే భారత రాజ్యాంగ హక్కుల పథకాలు

* నాయకత్వ లక్షణాల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి.
* డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు



రాయపోల్ మార్చి 26( ప్రజా జ్యోతి): అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ భారత రాజ్యాంగం హక్కులు చట్టాలు,సంక్షేమం పథకాలు నాయకత్వ లక్షణాల పై దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు కోరాడు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ మంగళవారం నాడు రాయపోల్ మండల్ అనాజిపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీలతో కలిసి నేడు జరగబోయే అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం భారత రాజ్యాంగ హక్కులు చట్టాలు సంక్షేమ పథకాల నాయకత్వ లక్షణాలపై బుధవారం అనగా నేడు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సుకు వచ్చి ఉపాధి హామీ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎన్ఎంఎ ఎస్ యాప్ ను ఆధార్ కార్డు లింక్ ను ఉపసంహరించుకోవాలని పాత విధానాన్ని కొనసాగించాలని,అలాగే మూడు నెలల నుండి ఎర్రటి ఎండలో పనిచేస్తున్న కూలీలకు ఇంతవరకు కూలీల ఖాతాలో రని నయా పైస అని అన్నాడు, నేడు జరగబోయే ఈ సదస్సుకు ఉపాధి హామీ కూలీలు అత్యధికంగా వచ్చి ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవాలని కోరాడు,సదస్సుకు మహిళా నాయకురాలు శ్రామిక కూలీలు పెద్ద సంఖ్యలో వచ్చి సదస్సును విజయవంతం చేయాలని కోరాడు.ఈ కార్యక్రమంలో అనాజిపూర్ ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిలో యజ్ఞంలా కోటి తలంబ్రాల దీక్ష



గోటి తలంబ్రాల్లో రిటైర్డ్ ఎంఈఓ సుఖేందర్ సార్ దంపతులు

రాయపోల్ మార్చి 26 ప్రజా జ్యోతి: శ్రీరామనవమికి భద్రాచలంలో జరిగే కల్యాణానికి గోటితో ఒలిచి తలంబ్రాలు మాత్రమే ఉపయోగిస్తారు. ఈ అద్భుత కార్యక్రమానికి గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవాసంస్థ గోటి తలంబ్రాలకు శ్రీకారం చుట్టింది. భద్రాచల దేవస్థానం అందించిన 150కిలోల ఓడ్లను ఒలిపించి అందించే బాధ్యత సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు అప్పగించింది. రామ నామమే ప్రాణంగా భావించి భక్తుల సేవయే భగవంతుని సేవగా భావించిన రామకోటి రామరాజు గారు గ్రామ, గ్రామాన తిరిగి భక్తులందరిని గృహాల్లో గాని, దేవాలయాల్లో గాని సామూహికంగా ఏర్పాటు చేసి భక్తులచే రామనామ స్మరతో చేపించి గోటితో ఓడ్లను ఒలిచి తలంబ్రాలుగా తయారు చేపిస్తున్నాడు.ఈ ఆధ్యాత్మిక అద్భుత కార్యక్రమంలో కులమతాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా, చిన్న, పెద్ద తేడా లేకుండా గోటి తలంబ్రాల్లో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు ఎంఈఓ యెలగందుల సుఖేందర్ సార్ దంపతులు పాల్గొని ఓడ్లను తలంబ్రాలుగా తయారుచేసి రామకోటి రామరాజుకు మంగళవారం నాడు అందజేశారు.భద్రాచల రామయ్య తలంబ్రాల్లో మమ్మల్ని పాల్గొనే అదృష్టాన్ని మాకు కల్గచేసినందుకు భక్తులు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను కలిసిన గౌడ సంఘం ప్రతినిధులు



కొమురవెల్లి,మార్చి 26,(ప్రజాజ్యోతి): రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను మంగళవారం హైదరాబాద్ లోని స్వగృహంలో కొమురవెల్లి మండల గౌడ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి శేషవస్త్రం, లడ్డు ప్రసాదన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్,మాజీ ఎంపీటీసీ ముత్యం లక్ష్మయ్య గౌడ్,గౌడ సంఘం ప్రతినిధులు ముత్యం నర్సింలు గౌడ్, బూడిగే గురువయ్య గౌడ్, దొడ్ల బిక్షపతిగౌడ్,దొమ్మాట సత్తయ్య గౌడ్,మారగోని బిక్షపతి గౌడ్,ముత్యం ఉప్పలయ్య గౌడ్,ముత్యం పర్శరాములు గౌడ్,ముత్యం యాదగిరి గౌడ్,ముత్యం నాగరాజు గౌడ్,ముత్యం నర్సింలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# పోలింగ్ సిబ్బంది మొదటి విడత రాండమైజేషన్ పూర్తి

* జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి : పోలింగ్ సిబ్బంది మొదటి రాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు రాహుల్ రాజ్ పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించి పూర్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను,769 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం 4,164 మందిని మొదటి విడత ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని అన్నారు.అందులో 1041 మంది ప్రిసైడింగ్ అధికారులు,1041 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 2082 మంది ఇతర పోలింగ్ అధికారులున్నారు. ప్రతి టీములో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇద్దరు అదర్ పోలింగ్ ఆఫీసర్లు ఉంటారన్నారు. ర్యాండమైజేషన్ ద్వారా నియమించిన వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియలో పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ , జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ దయతో గ్రామ ప్రజలు అందరూ బాగుండాలి

* రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కళ్యాణ మహోత్సవం-
* రామారం గౌడ సంగం నాయకులు



రాయపోల్ మార్చి 26 ప్రజా జ్యోతి: రాయపోల్ మండలంలోని రామారం గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్ధోగం పండుగను మంగళవారం రేణుక ఎల్లమ్మ పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారు శ్రీ రేణుక ఎల్లమ్మ దయతో అందరూ బాగుండాలని గౌడ సంఘం నాయకులు అన్నారు, మంగళవారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం రామారం గ్రామంలోని గౌడ కులస్తులకు ఆరాధ్యదైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట, గౌడ సంఘం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు, అనంతరం,హోమం జరిపించి, రేణుక ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేశారు. జాతర కోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు పందిళ్లతో పాటు రంగురంగుల తోరణాలతో అలంకరించగా విద్యుద్దీపాలతో ఆలయం మెరిసిపోతోంది. జాతర సమీపించడంతో గ్రామంలో పండుగ వాతావరణం మొదలైంది. తదుపరి బుధవారం జమదగ్ని ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం జరుగును సాయంత్రం ఎల్లమ్మకు బోనాలు తీసుకొచ్చి సమర్పిస్తారు.

# అశ్రునయనాల మధ్య సి హెచ్ ఓ శ్రీనివాస్ రెడ్డి అంత్యక్రియలు

* శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి పలువురు నేతల పరామర్శ
* సిహెచ్ఓ శ్రీనివాస్ రెడ్డి పాడేమోసిన మాజీ డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్ కాశీనాథ్

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి: వైద్య ఆరోగ్య శాఖలో సీనియర్ ఎంటమాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న కొండపాక మండలం మర్పడగ గ్రామానికి చెందిన సి హెచ్ ఓ ఏర్వ శ్రీనివాస్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పలువురు నాయకులు అధికారులు మంగళవారం పరామర్శించారు. ఆయన అంత్యక్రియల్లో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. డిసిసి అధ్యక్షుడు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నరసారెడ్డి, డిసిసిబి అధ్యక్షుడు చిట్టి దేవేందర్ రెడ్డి , మాజీ జిల్లా వైద్య అధికారి కాశీనాథ్,డాక్టర్ చందర్ నాయక్ డాక్టర్ భాస్కరరావు వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు పూజల చంద్రశేఖర్, మురళీధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి ,సిబ్బంది వైద్యఉద్యోగుల సంఘం ప్రతినిధులు, చక్రధర్ తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ హెచ్ వన్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి మహేందర్,కుకునూరు పల్లి ,నంగునూరు,రాజగోపాల్ పేట, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, సిద్దిపేట ఫైలేరియా సిబ్బంది తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి తెలిపారు.

# మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్

కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చ్ 26: వరి చిరు పొట్ట దశలో కాండం తోలుచు పురుగుకు గురికాకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్ అన్నారు మంగళవారం మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గ్రామ రైతు భూదయ్య వరి పొలాన్ని ఆమె ఏ ఈ ఓ రాజశేఖర్ గౌడ్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో వరి పంట గింజ పాలు పోసుకునే దశలో కొన్ని ఎకరాలు చిరు పొట్ట దశలో కొన్ని ఎకరాలు గింజ గట్టిపడిన దశలో మరికొన్ని ఉన్నాయని చిరు పొట్ట గింజపోసుకునే దశలో ఉన్న వరి పైరు పై కాండం తలుచు పురుగు ఉధృతి గమనించడం జరిగిందన్నారు ఇందుకు రైతులు తీసుకోవలసిన నివారణ ప్రోఫేనోపాస్ 400 మిల్లీలీటర్లు ఎకరాకు లేదా కార్ పర్ హైడ్రోక్లోరిడ్ 400 గ్రాములు ఎకరాకు 200 లీడర్ నీటిలో కలుపుకొని పిచ్చికారి చేసుకుంటే పురుగు ఉధృతి నుండి పంటను రక్షించుకోవచ్చని రైతులకు సూచించారు.

# సీ.ఎం రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన

**చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి చౌడపూర్ మండల్**

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చి 26 :
వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎల్పటి అశోక్ కుమార్ మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్రం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థ రంజిత్ రెడ్డి పరిగి మ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ ముక్యనాయకుల సమావేశం సందర్బంగా ముఖ్య అతిథి గౌరవ తెలంగాణ రాష్ట్ర సీ.ఎం రేవంత్ రెడ్డి ని కలిసినా చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ సీ.ఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పరిగి అభివృద్ధితో పాటు చౌడాపూర్ నూతన మండలం కావడంతో ఎం.పీ.డీ.వో కార్యాలయం, పోలీస్ స్టేషన్ లేనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఉ



ఒడడంతో,అలాగే పలు అభివృద్ధి పనుల విషయంలో సీ.ఎం రేవంత్ రెడ్డితో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ తెలపడం జరిగింది.

# ఎన్నికల విధుల కేటాయింపు మొదటి దశ ర్యాండ మైజేషన్ పూర్తి

– జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మార్చి 26(ప్రజా జ్యోతి):
జిల్లాలో జరిగే సాధారణ లోకసభ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ విధులు నిర్వహించే పిఓ,ఎపిఓ, ఓపిఓ ల విదుల కేటాయింపునకు మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం ఐ డి ఓ సి ఎన్ ఐ సి వీడియో కాన్ఫరెన్సు హాలు నందు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నియోజకవర్గాలకు




సిబ్బంది కేటాయింపునకు ఆన్లైన్ ద్వారా మొదటి విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు కోడంగల్ , పరిగి, తాండూర్, వికారాబాద్ నియోజకవర్గాలకు పి ఓ , ఏ పి.ఓ , ఓ పి .ఓ పోలింగ్ సిబ్బందిని మొదటి దశ ర్యాండ్ మైజషన్ ద్వారా విదులు కేటాయించినట్లు తెలిపారు. ప్రక్రియ పూర్తి చేసి స్క్రీన్ ద్వారా చూపించారు. మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ తదుపరి మాస్టర్ ట్రైనర్స్ పిఓ, ఏపిఓ లకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్ , ఎన్నికల సెక్షన్ సుఫరింటెండెంట్ శ్రీనివాష్, ఈ.డి.ఎం మహమ్మద్ సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు అండగా ఉంటాం

**-రంజాన్ పండుగకు 200కిట్స్ పంపిణీ చేసిన**

**-ఏ.ఎస్.జి.ఏమ్.కే చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు**

**-హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు ఉపాధ్యాయులు**

తాండూరు మార్చి 26 ప్రజా జ్యోతి:–
రంజాన్ పండుగను పురస్కరించుకొని పేద కుటుంబాలకు చెందిన 200 మందికి రంజాన్ పండుగకు సరిపోయే కిట్స్ అందజేశామని ఏ.ఎస్.జి.ఏమ్.కే చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ కలీమ్ పేర్కొన్నారు . మంగళవారం రోజు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పాత తాండూరులోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో ఎ ఎస్ జి ఎం కే చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం మైనారిటీ విద్యార్థులకు ఉచితంగా 200 మందికి రంజాన్ పండుగ కిట్లున్ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ కలీం ముసేబ్ మాట్లాడుతూ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రధాన లక్ష్యంగా నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపడమేనని చెప్పారు. మేము ఎల్లపుడూ ప్రజా సేవలోనే ఉంటామని అన్నారు. రంజాన మాసంలో ప్రతి ఒక్కరూ కూడ భక్తి పారవశంతో ఉ ంటూ సమయపాలనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చాలా



మంది నిత్యావసర సరుకులను కొనలేకపోతున్నారన్నారు. అలాంటివారికి మా ట్రస్ట్ ద్వారా వారందరికీ నిత్యవసర సరుకులు అందించే బాధ్యత మా సంస్థ తీసుకుంటానని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే రంజాన్ కిట్స్ పంపిణీ చేయడంతో విద్యార్థులు,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఓటు ప్రాముఖ్యత తెలియజేయడానికి నేటి ఉదయం 5కె రన్

వికారాబాద్ ప్రతినిధి,మార్చి 26(ప్రజా జ్యోతి):
ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, అందరికి అవగాహనా కలిగే విదంగా స్వీప్ కార్యక్రమం లో భాగంగా 5కె రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం ఎన్ ఐ సి ,వి సి హాలు నందు ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమం లో బాగంగా జిల్లా లో ఎన్నె పల్లి చౌరస్తా నుండి అలంపల్లి చౌరస్తా వరకు రేపు ఉదయం 6 గంటలకు 5%ని% రన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఏర్పాటు చేసిన 5కే రన్ లో పాల్గొనాలని, జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్, మెడికల్, నర్సింగ్ కళాశాల ల విద్యార్థులు, యువత పెద్ద సంఖ్య లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు.ఈ కార్యక్రమములో జిల్లా అధికారులు , ఉద్యోగులు , విద్యార్థిని , విద్యార్థులు , తదితరులు పాల్గొనేలా చూడాలనిసంబంధిత అధికారులకు ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, ఆర్ డి ఓ తాండూర్ శ్రీనివాస రావు, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ , మైనార్టీ అధికారి సుధారాణి, డి వై ఎస్ ఓ హనుమంత రావు, అడిషనల్ డి అర డి ఏ సరోజ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వాలి

**-పంచాయతీ కార్మికుల సంఖ్యను పెంచాలి**

**-సిఐటియు డిమాండ్**




తాండూర్ మార్చి 26 ప్రజా జ్యోతి :–
గ్రామపంచాయతీ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలంటూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజు సిఐటియు ఆధ్వర్యంలో తాండూర్ ఎంపీడీవో కార్యాలయం ముందు నిరాశన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం కార్మిక సంఘం నాయకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తాండూర్ మండలం చంద్రవంచ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల చెల్లింపు విషయంలో రూ 8500ల వేతనాల చొప్పున ప్రతి కార్మికుడికి ఇస్తామని చెప్పి సంబంధిత అధికారులు మోసం చేసి రూ 3వేలు రూ 5 వేలు ఇస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. తాండూరు ఎంపిఓ, గ్రామపంచాయతీ కార్యదర్శి అవినీతికి పాల్పడ్డాడని గుర్తు చేశారు. అలాగే గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల వేతనాలు గత ఏడు నెలల వరకు వేతనాలు చెల్లించకపోవడంతో పంచాయతీ కార్మికులు ఇబ్బందులకు గుతున్నరన్నారని చెప్పారు. అంతేకాకుండా మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి జీవో నెంబర్ 51ని సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
గత ప్రభుత్వం పంచాయతీ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేసిందని ప్రస్తుత ప్రభుత్వం జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులకు కూడా వేతనాలు పెంచాలని కోరారు. అదేవిదంగా కారోబార్ బిల్ కలెక్టర్ ఉద్యోగులకు రూ 5లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. దౌర్జన్యానికి పాల్పడుతూ అధికారుల ఆధిపత్యంతో గ్రామపంచాయతీ కార్మికులను తొలగించె విధానాన్ని ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు భీమయ్య,వెంకట్, మాణిక్యమ్మ, వెంకటేష్, లక్ష్మి, తదితరులు ఉన్నారు.

# పరిశుభ్రతలో అధికారుల నిర్లక్ష్యం.

**- పైన పటారం లోన లోటారం,**

**- అధ్వానంగా మురుగునీటి కాలువల పరిస్థితి.**

నవాబు పేట్ మార్చి 26 (ప్రజా జ్యోతి)
మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామంలో మురుగునీరు పరిశుభ్రత విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామ ప్రజలు తెలిపారు.గ్రామంలో అండర్ డ్రైనేజీ వెయ్యడంతో ఎక్కడ మురుగునీరు కనిపించకపోయినా ఆ డ్రైనేజ్ నుంచి బయటికి వస్తున్న నీరు గ్రామం చివరిలో ఉన్న కొన్ని ఇండ్ల మధ్యలో పేరుకుపోవడం జరుగుతుందన్నారు.ఈ మురికి నీటిలో చెత్త పిచ్చి గడ్డి పేరుకుపోవడం వల్ల అక్కడ నివసిస్తున్న ఆ చుట్టుపక్కల ఇండ్లవారికి దుర్వాసన వస్తుందని తెలిపారు. గ్రామంలో చూస్తే పరిశుభ్రంగా ఉన్న గ్రామ చివరిలో ఉన్న ఇండ్లలో మాత్రం ఈ మురుగు నీరు ద్వారా సమస్యలు ఎదుర్కోవడం జరుగుతుందని తెలిపారు.గ్రామం లోపల నుంచి వచ్చిన మురుగునీరు ఇక్కడే పెరుగుపోవడం జరుగుతుందన్నారు. గ్రామమంత చూస్తే పరిశుభ్రంగా అనిపిస్తుంది,కానీ చివరి ఇండ్లలో మాత్రం



అపరిశుభ్రత అనేది ఇంకా ఉందని తెలిపారు.పైన పటారం లోన లొటారం లాగా కనిపిస్తుందని ప్రజలు అంటున్నారు.ఈ విధంగా కొనసాగితే ఈ మురికి నీరు దుర్వాసన ద్వారా అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి అంటున్నారు. అదేవిధంగా ఇందులో విష సర్పాలు కూడా తిరిగి అవకాశం ఉందన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామానికి అందుబాటులో ఉన్న ఈ పరిస్థితి నెలకొనడం చాలా బాధాకరమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఈ మురుగునీరు చెత్తను ఈ పిచ్చి మొక్కలను తొలగించి నీరు ఇక్కడి నుంచి ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలని ,పరిశుభ్రత విషయంలో సహకరించి గ్రామ అభివృద్ధికి ఉన్నత స్థాయి అధికారులు తోడ్పడాలని గ్రామస్తులు మనవి చేస్తున్నారు.

# తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

**- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

వికారాబాద్ ప్రతినిధి, మార్చి 26(ప్రజా జ్యోతి):
గ్రామాలు, పట్టణాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లాల లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. మంగళవారం హైద్రాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో గ్రామాలు, పట్టణాల్లో త్రాగునీటి సరఫరా, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, సిఎంఆర్ లక్ష్యాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ ఎన్.ఐ.సి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు రాహుల్ శర్మ, రెవెన్యూ లింగ్యా నాయక్ , సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ సి. నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలో నాలుగు పురపాలక సంఘాలు, (565) గ్రామ పంచాయితీల్లో త్రాగు నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యచరణ ప్రకారము చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని,ఐకెపి ఆధ్వర్యంలో మొత్తం (122) కేంద్రాలు ఏర్పాటు చేయడం




జరుగుతుందన్నారు, అట్టి కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ప్యాడి క్లీనర్, టార్పలిన్స్ , గన్నిబ్యాగులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కస్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. సమావేశం లో డిఎస్ఓ రాజేశ్వర్ ,డి ఎం సుగుణ బాయ్ అడిషనల్ డి ఆర్ డి ఏ సరోజ , మిషన్ బగీరథ బాబు శ్రినివాష్, చెల్మా రెడ్డి, డి పి ఓ జయసుధ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణ ల కు అధికారుల అండ

**-మూడు అంతస్తులకు అనుమతులు ఆరు అంతస్తుల నిర్మాణాలు.**

**-సెట్ బ్యాక్స్ లేకుండానే బహుల అంతస్తుల నిర్మాణాలు.**

**-వడక్ పల్లి, ఇంద్రేశం,కిష్టారెడ్డి, ఇస్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు,**

ప్రజాజ్యోతి/పటాన్ చెరు
పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్ పూర్ మండలం కిష్టారెడ్డిపేట, వడక్ పల్లి, పటాన్ చెరు మండలం ఇంద్రేశం, ఇస్నాపూర్, గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యదర్శిలు ఆడింది..ఆట పాడిందే పాటగా మారింది. అనుమతులు లేకుండా బహుళ అంతస్తులు నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు ప్రోత్సహిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ముందుగా నోటీసులు జారీ చేసి, తర్వాత అక్రమార్కులతో బేరసారాలు సాగిస్తు జేబులు నింపుకుంటున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అంతా మా ఇష్టం నియోజకవర్గ పరిధిలో విచ్చలవిడిగా నిబంధనకు విరుద్ధంగా కట్టడాలు కడుతున్న పంచాయతీరాజ్ యంత్రాంగం మాత్రం కళ్ళుండి చూడలేకపోతుందని, విమర్శలు వినిపిస్తున్నాయి, అనుమతులు ఒకలా తీసుకొని మరోల నిర్మాణం చేపడుతున్న పట్టీ పట్టనట్లు



వ్యవహరిస్తుంన్నారని, మమ్మల్ని అడిగే వారెవ్వరంటూ అక్రమార్కులు రెచ్చిపోతున్న చర్య లు తీసుకోవడం మానేసి వారితోనే చేతులు కలుపుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి, అంతేకాకుండా కోర్టు కెళ్ళి స్టే ఆర్డర్ తిసుకొమ్మని వారికి ఉచిత సలహాలు కూడా ఇస్తున్నారని, ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు,

పర్యవేక్షణ లేకపోవడమే అసలు సమస్యలు

క్రింది అంతస్తు పార్కింగ్ కు, పైన మూడంతస్తులు అనుమతులు తీసుకొని ఐదంతస్తుల భవనాలు నిర్మిస్తున్న పట్టించుకునే అధికారి పటాన్ చెరు నియోజకవర్గంలో కరువయ్యారు, అనుమతి ఇచ్చిన మేరకు భవన నిర్మాణం జరుగుతుందో... లేదో అన్న విషయాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి తరచు పర్యవేక్షించాలి కానీ ఇలాంటివేమీ ఇక్కడ కానరావు, దీంతో భవన నిర్మాణదారులు అడ్డగోలుగా అక్రమ



నిర్మాణాలను నిర్మిస్తున్నారు, కార్యదర్శి పట్టించుకోకపోయినా మండల, డివిజన్ స్థాయి అధికారులు తరచూ తనిఖీలు చేయాలి, సెంట్రల్ ఎక్సైజ్ అండ్ సర్వీస్ టాక్స్ తదితర విభాగాల అధికారులు తనిఖీ చెయ్యాలి, కానీ ఇక్కడ ఇలాంటివి ఏమీ లేకపోవడంతో భవన నిర్మాణదారులు చిలరేగిపోతున్నారు, నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు సాగుతున్న పట్టించుకోని అధికారులు తీర భవన నిర్మాణం పూర్తయిన తర్వాత రంగంలోకి దిగుతున్నారు భవన నిర్మాణదారుల వద్ద లక్షల రూపాయల దండుకొని కిమ్మనకుండా ఉంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

నిబంధనలు గాలికి

బహుళ అంతస్తుల నిర్మాణంలో నిబంధనలు ఏమాత్రం పాటించడం లేదు నాలుగు వైపులా ఖాళీ స్థలం సెట్ బ్యాక్ రెండు అడుగులకు మించి లేదు అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు జాడే లేదు, భవనం చుట్టూ గ్రీన్ జోన్ (మొక్కల పెంపకం) కు స్థలం కూడా లేకుండా ప్రహరిని ఆనుకునే విధంగా అపార్ట్ మెంట్ నిర్మిస్తున్నారు బిల్డర్ గా ఏ ప్రభుత్వ విభాగం నుంచి లైసెన్స్ లేకపోయినా పంచాయతీ కార్యదర్శి ఇబ్బడి ముబ్బడిగా అనుమతులు ఇచ్చేస్తున్నారు, సెంట్రల్ ఎక్సైజ్ అండ్ సర్వీస్ టాక్స్ విభాగం నుంచి అమ్మకం లైసెన్స్ ఉందా లేదా అన్న విషయాలను పరిశీలించకుండానే అనుమతులను ఇచ్చేస్తు భవన నిర్మాణంలో ఉన్న నిబంధనలు గాలికి వదిలేస్తున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకుడు

**-కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు అభినందించిన సీఎం**

తాండూర్ మార్చ్ 26 ప్రజా జ్యోతి :–
రానున్న పార్లమెంట్ ఎన్నికలలో యువత కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శ్రమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాండూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీష్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందిస్తూ పలు సూచనలు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని



కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక సామాన్య కార్యకర్తకు సైతం వెన్ను తట్టి ధైర్యం ఇచ్చే మహానేత అని కొనియాడారు. సోమవారం హైదరాబాదులోని ముఖ్యమంత్రి కార్యాలయంలో జరిగిన చేవెళ్ళ ముఖ్య కార్యకర్తల సమావేశానికి వెళ్ళమని గుర్తు చేశారు. ఒక మామూలు కార్యకర్తగా ఉన్న నేను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసే భాగ్యం నాకు లభించడం నా జన్మలో కూడ మర్చిపోలేని ఘటన అని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి ప్రస్తుత ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నె నాగప్ప, సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, ఉత్తమ్ చంద్,యూత్ కాంగ్రెస్ నాయకులు పూరషోత్తం రెడ్డి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాల కు ఆర్థిక సహాయం చేసిన

ప్రజాజ్యోతి/పటాన్ చెరు
జిన్నారం మండల కేంద్రం లో ఇటీవల మరణించిన శ్రీనంగారం నర్సమ్మ,ఈదిగాని భూమిక, కుటుంబాల కు జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ పది వేల చొప్పున,జిన్నారం ఎంపీటీసీ లావణ్య నరేష్ మరియు కాంగ్రెస్ నాయకులు నరేందర్ గౌడ్ ద్వారా అందజేశారు,ఇ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్



పార్టీ పేదల పక్షణ నిలబడే పార్టీ అని నిరంతరం పేదల సంక్షేమ నికి పాటుపడుతున్నదని అన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోరబోయిన నరేష్,ఎర్రవల్లి ప్రవీణ్, రొయ్యపల్లి రవి, కోరబోయిన నర్సింలు, బాలు, మల్లేష్ యాదవ్, బాలయ్య ,తదితరులు పాల్గొన్నారు

## ముఖ్య కార్యకర్తల సమావేశంలో చేవెళ్ల బిజెపి అభ్యర్థి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్

శేరిలింగంపల్లి,మార్చి26 (ప్రజాజ్యోతి): పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పూడూరు మండలం, మన్నేగూడ గ్రామంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్బంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..పూడూరు మండలంలో ఉన్న ప్రతి గ్రామం 5 సార్లు తిరిగిన,ఇప్పుడు ఉన్న ఎంపీ కనీసం ఒక్క సారైనా వచ్చిండా అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఓట్లు టిఆర్ఎస్ పార్టీ కోపం మీద వేసినారు తప్ప ప్రేమతో కాదు.ఇప్పుడు బిజెపి పార్టీకి మంచి అనుకూల వాతావరణం ఉంది.కాబట్టి కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై కాషాయం జెండా ఎగురవేయాలి అని అన్నారు.ఎక్కడి నుంచో వచ్చిన రంజిత్ రెడ్డికి ఈ ప్రాంత ప్రజల యొక్క కష్ట సుఖాలు ఎట్లా తెలుస్తాయి.నేను ఇక్కడ పుట్టిన,పెరిగిన, మీతోనే ఉంటా అని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె. ఎస్. రత్నం,మండల అధ్యక్షులు రాఘవేందర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి,సెంట్రల్ సెన్సార్ బోర్డ్ మెంబర్ మల్లేష్ పటేల్, జిల్లా ఉపాధ్యక్షులు వివేక్ రెడ్డి, యువ నాయకులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటయ్య, మహిళా మోర్చా నాయకురాలు మాధవి బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## జువాడి కాంగ్రెస్ పార్టీలో చేరిన శివాజీనగర్ యూత్ సభ్యులు



**మెట్‌పల్లి ప్రతినిధి మార్చి 26 ( ప్రజాజ్యోతి) :** మెట్‌పల్లి పట్టణంలో శుక్రవారం కొట్టాల రవి, కందుల శ్రీను ఆధ్వర్యంలో శివాజీ నగర్ కు చెందిన పలువురు యూత్ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సీనియర్ పార్టీ కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి నర్సింగరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నరసింగరావు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థుల కొరకు తమ వంతు బాధ్యతగాఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓంకారి చిన్న అంజయ్య ఓంకారి గంగారెడ్డి కందుల లక్ష్మణ్ కొట్టాల శేఖర్ మార్గం శ్యామ్ లతోపాటు నాయకులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీలో చేరిన పద్మశాలి

## పట్టణ అధ్యక్షుడు జక్కుల ప్రసాద్ దంపతులు

– పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింహారావు



**కోరుట్ల మార్చ్ 206 ప్రజా జ్యోతి:** కోరుట్ల పట్టణ పద్మశాలి కులోన్నత సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు జక్కుల ప్రసాద్ దంపతులతో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన వాజీద్ లు మంగళవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారినీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా జువ్వాడి నర్సింహారావు ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు జక్కుల ప్రసాద్ అన్నారు. నరసింగరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ప్రభుత్వం కొనసాగుతుందని కావున ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు కుల సంఘాల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, మహిళా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడేపు మధు, ఎంబేరి సత్యనారాయణ, మార్గం ప్రతాప్, పోతుగంటి శంకర్ గౌడ్, తుపాకుల బాజన్న ,అవునురి కాశీరెడ్డి, పసుల కృష్ణప్రసాద్ కటుకం దివాకర్, పెంట అశోక్, అంజిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణరుక్మిణిల కళ్యాణ మహెూత్సవం

– ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



**కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మార్చి 26:** మండల కేంద్రంలోగల శ్రీ కృష్ణ ఆలయంలో యాదవ కులస్తుల ఆధ్వర్యంలో సోమవారం రోజున శ్రీకృష్ణ రుక్మినీల కళ్యాణ మహెూత్సవ కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేపట్టారు అనంతరం ఎమ్మెల్యేను యాదవ కులస్తులు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడుగా జన వీణసదయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీం ఖాన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు సబ్బని రాజమల్లు మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ మాజీ ఎంపిటిసి పొట్యాల మొండయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యాదవ కులస్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుమ్మడి భేషరతుగా క్షమాపణ చెప్పాలి

– నేతకాని మహర్ సామాజిక వర్గం జాతీయ స్టీరింగ్ కమిటీ చైర్మన్ కనకయ్య



**గోదావరిఖని, మార్చి 26 (ప్రజా జ్యోతి)** నేతకాని సామాజిక వర్గాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామి భేషరతుగా క్షమాపణ చెప్పాలని నేతకాని మహర్ సామాజిక వర్గం జాతీయ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బంగారు కనకయ్య ,రాష్ట్ర అధ్యక్షులు రాజమల్లు డిమాండ్ చేశారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ పై విమర్శలు చేసిన గుమ్మడి తమ సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఆయన వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏదైనా ఉంటే రాజకీయంగా ఆరోపణలు చేసుకోవాలని, రాజకీయాలను అడ్డం పెట్టుకొని కులాలను మధ్యలోకి తీసుకురావడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. చరిత్ర తెలియకుండా గుమ్మడి మాట్లాడారని, అనేక ఉద్యమాలలో నేతకాని సామాజిక వర్గం పాల్గొన్నదని, తెలంగాణ ఉద్యమంలో ముగ్గురు తమ సామాజిక వర్గానికి చెందినవారు అమరులయ్యారని, భద్రాచలం ,ఏటూరి నాగారం, ఉట్నూర్ తదితర గిరిజన పోడు భూములపై ఉద్యమించామని ,తాము స్పందించి సమావేశం ఏర్పాటు చేయడంతోనే అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ స్పందించారని గుర్తు చేశారు. ధర్మపురి నుంచి వలస వచ్చిన గుమ్మడి స్థానికతపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఘనమైన చరిత్ర కలిగిన నేతకాని సామాజిక వర్గంపై అవగాహన లేకుండా లేనిపోని ఆరోపణలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. వైసీపీలో ఉన్నప్పుడు కాకా కుటుంబాన్ని విమర్శించిన గుమ్మడి ఇప్పుడు వత్తాసు పలకడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గుమ్మడి పై తాము కేసు పెడతామని, ఇప్పటికైనా గుమ్మడి తన వైఖరి మార్చుకోవాలని, మరోసారి ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. విలేకరుల ఈ సమావేశంలో నాయకులు దుర్గం ఎల్లయ్య , నర్సయ్య, ప్రభాకర్, ప్రకాష్, ముడిమడుగుల మల్లన్న, రాజమల్లు, దుర్గం నగేష్, జాడి రాజయ్య, కామర శ్రీనివాస్, కామెర పద్మ ,రామ్ టెంకి శ్రీనివాస్ పాల్గొన్నారు.

### యువత పెడదారి పట్టకుండా

## చూసుకునే బాధ్యత తల్లిదండ్రులదే: ఎస్సై సందీప్

– త్రిబుల్ డ్రైవింగ్, మితిమీరిన వేగంతో పట్టుబడితే జైలుకే




**కొడిమ్యాల,మార్చి26,(ప్రజాజ్యోతి):** యువత పెడదారి పట్టకుండా చూసుకునే బాధ్యత తల్లిదండ్రులదేనని కొడిమ్యాల ఎస్సై సందీప్ అన్నారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,ఈ విషయంలో తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. యువకులు మితిమీరిన వేగం, ట్రిపుల్ రైడింగ్‌తోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని,మైనర్లు బైక్ నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారని, ఎంతో మంది ప్రాణాలు కోల్పోయి తల్లిదండ్రులకు కడుపుకోతను మిగులుస్తున్నారని అన్నారు.ట్రిపుల్ రైడింగ్,మితిమీరిన వేగం చట్టరీత్యా నేరమని పట్టుబడితే జైలుకెళ్లడం ఖాయమని హెచ్చరించారు.

# చలివేంద్రం ఏర్పాటు



**కథలాపూర్, మార్చి 26(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని తాండ్రియాల ఎక్స్ రోడ్ వద్ద ప్రయాణికుల దాహార్తీ తీర్చేందుకు అరుణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవికాలంలో పాదచారులకు, ప్రయాణికులకు దాహార్తిని తీర్చేందుకు పానుగంటి అరుణ్ పుట్టిన రోజు సందర్భంగా తన జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు శ్యామ్ తెలిపారు. ప్రయాణికులు చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడీల గంగప్రసాద్, ఉరుమల్ల చారీ, పానుగంటి భుమగంగారం, పానుగంటి సాగర్, పంజాల మారుతి, నక్క నర్సయ్య, పాలేపు రాజేష్, పానుగంటి గంగాధర్, మామిడిపెల్లి గంగాధర్, మైస రెడ్డి, ప్రేమ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో విద్యార్థులు రాణించాలి

– అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్ లాల్

– ఎన్టిపిసీ సీఎస్ఆర్ – సీడిద్వారా చేపట్టిన

గ్రామీణ ఆటల పోటీలను ప్రారంభించిన అదనపు కలెక్టర్





**జ్యోతినగర్, (ప్రజా జ్యోతి), మార్చి -26:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో సైతం రాణించాలని,ఆటల పోటీల యందు ఆసక్తి గల వారు పాల్గొంటూ దేశం గర్వ పడేలా పేరు సాధించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ రామగుండంలోని ఎం.జి. స్టేడియంలో ఎన్టిపిసి సిఎస్ఆర్ - సి.డి ఆధ్వర్యంలో 20 జిల్లా ప్రజా పరిషత్ విద్యార్థినీ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన గ్రామీణ ఆటల పోటీలను ఎన్.టి.పి.సి (ఆర్%డ%టి) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, క్రీడలపై ఆసక్తి ఉన్నవారిని ప్రోత్సహించడం వలన అద్భుతమైన ప్రతిభ ప్రదర్శిస్తూ విజయం సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యతో పాటు క్రీడలపై సైతం విద్యార్థులు శ్రద్ధ వహించాలని ప్రతిరోజు కొంత సమయం క్రీడలకు కేటాయిస్తే మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. విద్యార్థుల క్రీడాభివృద్ధికి జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తూ అండగా ఉంటుందని అన్నారు . ఎన్.టి.పి.సి సి.ఎస్.ఆర్.(కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) క్రింద అనేక కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తుందని అన్నారు. క్రీడల పోటీలలో పాల్గొనే విద్యార్థినీ, విద్యార్థులకు ట్రాక్ సూట్స్, భోజన సదుపాయం కల్పించడం జరిగిందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్.టి.పి.సి (ఆర్%డ%టి) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు మాట్లాడుతూ, ఎన్టిపిసి సిఎస్ఆర్ ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని, ముఖ్యంగా విద్య, వైద్యం, ప్రాథమిక సౌకర్యాల కల్పన, ఒకేషనల్ ట్రైనింగ్, కళలు, నీరు, శానిటేషన్ పై కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. గ్రామీణ క్రీడా పోటీలలో 20 పాఠశాలల నుంచి సుమారు 800 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొంటున్నారని, నిరంతరం వివిధ క్రీడా పోటీలలో పాల్గొనడం వల్ల విద్యార్థులు ఉత్సాహవంతంగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం తహసిల్దార్ కుమార స్వామి, రామగుండం మండల విద్యాశాఖ అధికారి సంపత్ రావు, ఎన్టిపిసి జనరల్ మేనేజర్ ప్రశాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీగా గెలిస్తే జగిత్యాల

## నుండి డిల్లీకి రైల్వే లైన్ వెయిస్తా: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి





**జగిత్యాల టౌన్, మార్చి 26 (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని అంగడి బజార్ లోని మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ నివాసంలో పద్మశాలి సంఘ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కారేక్రమానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ జగిత్యాల నుండి ఢిల్లీకి రైల్వే లైను వేయిస్తానని ఎంపీగా కొట్లాడే అవకాశం ఇవ్వండని ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం మంచంలో పడుకొనైనా ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు. యావర్ రోడ్డు విస్తరణకు 100 కోట్లయినా కేటాయించి విస్తరిస్తాం నా ప్రతి విజయంలో జగిత్యాల ప్రజలు వెంట ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అండగా నిలువాలని పిలుపునిచ్చారు. జగిత్యాల ప్రజల రుణం తీర్చుకోలేనిది యుద్ధంలో కొట్లాడేందుకు ఓటు హక్కుతో అవకాశం ఇవ్వండని ప్రజల తరుపున కొట్లాడుతానని అన్నారు. జగిత్యాల అభివృద్ధికి చేయి చేయి కలువండి నా ప్రతి విజయంలో జగిత్యాల పట్టణ ప్రజల మద్దతు ఉందని గుర్తు చేసుకున్నారు. 1996లో రాజకీయాలకు అతీతంగా 54 వేలకు పైగా మెజార్టీతో గెలిచానని అన్నారు. అందరికి ఆపదలో అందుబాటులో ఉండి సేవలందిస్తానని అందరూ తమ బిడ్డగా భావించి ఎన్నికల్లో అండగా ఆపదలో ఉన్న వారికి నా వంతు సాయం అందించానని సమస్య పరిష్కారం కోసం మార్గం చూపుతున్నానని ఎమ్మెల్సీ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో సమస్యల పరిష్కారం కోసం వారధిగా పనిచేసే అవకాశం ఉంది. ఎంపీ ఎన్నికల్లో గెలిస్తే మరింత మెరుగైన సేవలందిస్తా జగిత్యాల పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్య ఏర్పడకుండ చర్యలు చేపట్టవలసిన బాధ్యత మున్సిపల్ చైర్ పర్సన్ పై ఉందని అన్నారు. ఎంపీగా గెలిస్తే జగిత్యాల నుండి మంచిర్యాల మీదుగా ఢిల్లీకి రైల్వే లైను వేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, గిరి నాగభూషణం, దేశాయి, గాజంగి నందయ్య కౌన్సిలర్స్ వివిధ హెూదాలో ఉన్న నాయకులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంతోనే రాజకీయంలో ఉన్నారని మర్చిపోయారా..!

– రాజ్యాంగం మారుస్తాం అంటే ఊరుకునేది లేదు

– జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు చంద్ర



**గంభీరావుపేట మార్చి 26 (ప్రజా జ్యోతి):** బిజెపి నాయకులు 400 సీట్లు వస్తే రాజ్యాంగం మారుస్తాం అని ప్రస్తావించడం సిగ్గుచేటు. కర్ణాటక ఎంపీ ఆనంత్ కుమార్ హెగ్డే రాజ్యాంగంపై మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం రోజున గంభీరావుపేట మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాజన్న సిరిసిల్ల జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్ర ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మారుస్తాం అంటేనే ప్రభుత్వం కూలిపోయింది. ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఇచ్చిన ఓటు హక్కు వల్లే ఈనాడు మీరు రాజకీయంగా పార్లమెంట్లో ఉన్నారు. అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం పై ప్రమాణం చేసిన తర్వాతనే చట్టసభల్లో కూర్చున్నారు. అది మరిచి బిజెపి నాయకులు రాజ్యాంగాన్ని మారుస్తాం అని అనడం దేశానికి తలవంచనియం వారి వ్యాఖ్యలపై ప్రధాని ఎందుకు? ముక్కున వేలు వేసుకొని ఉన్నారు. అలాంటి వాక్యాలు చేసిన వారిని రాజకీయంగా రానివ్వకుండా అడ్డుకుంటాం. నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు పోరాడుతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రెడ్డి మల్ల రాజనర్స్ దోశల ఉపేందర్ నల్ల రాజకుమార్ హిట్లర్ మండల నాయకులు గాదం శంకర్ టేకుమల్ల బాలయ్య తోడేటి సుదర్శన్ దోసల రాజు గాదం రాజేందర్ రాములు ముత్తయ్య పాశం లింగం మద్యల రాజు మద్దెల శంకర్ దుబాసి నాంపల్లి దాసరి చంద్ర సురేష్ నల్ల శ్రీధర్ తదితరులు ఉన్నారు.

### 6 రోజుల ముందుగానే

## ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించిన ఓసీ 5

– అభినందించిన సింగరేణి అర్జీవన్ జీఎం



**గోదావరిఖని, మార్చి 26 (ప్రజా జ్యోతి)** 2023-24 ఆర్థిక సంవత్సరం సింగరేణి బొగ్గు అర్జీవన్ ఓసి5 ఆరు రోజులు ముందుగానే ఉత్పత్తి లక్ష్యాలను సాధించింది.సోమవారం అత్యధికంగా ఉత్పత్తి ఉత్పాదకతా సాధించింది. 30 లక్షల టన్నులకు గాను 34,25,895 అదనంగా 116% ఉత్పత్తి సాధించింది.రవాణాలో ఇప్పటివరకు రోజుకు 10 టన్నుల నుంచి 12 టన్నుల బొగ్గు మాత్రమే రవాణా చేసేదని సోమవారం అత్యదికంగా 16119 టన్నుల బొగ్గు రవాణా చేయడంలో సఫలికృతం అయినట్లు సింగరేణి అర్జీవన్ జీఎం చింతల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఓసిపి 5 అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు, మహిళా కార్మికులు సూపర్వైజర్ స్టాఫ్,కాంట్రాక్టు ఉద్యోగుల సమిష్టి కృషి శిక్షాలను అధిగమించినట్లు చెప్పారు. సత్ఫాలితాలు సాధించిన ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, డీజీఎం రామస్వామి, మనేజర్ అనిల్ గాబలే, గని యాక్టింగ్ మేనేజర్ గంధం రాములు తో పాటు కార్మికులకు జీఎం అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో అధికారులు, ఉద్యోగులు రక్షణతో విధులు నిర్వహిస్తూ లక్ష్యాలను అధిగమించాలని ఆకాంక్షించారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే లక్ష్యాలు నెరవేరుతాయి

● పడి పూజలో మొక్కులు తీర్చుకున్న వొడితల ప్రణవ్





**జమ్మికుంట,మార్చి26( ప్రజా జ్యోతి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న 25వ వార్షికోత్సవ ద్వితీయ పుష్కర కుంభాభిషేక మహెూత్సవంలో భాగంగా పడిపూజ మహెూత్సవంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వోడితల ప్రణవ్ అయ్యప్ప స్వామి పడి పూజా కార్యక్రమంలో పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి పుట్టినరోజున పడిపూజ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆధ్యాత్మిక చింతన తోనే అనుకున్న లక్ష్యాలు కోరికలు నెరవేరుతాయని, మనిషి జీవితంలో తప్పకుండా భగవంతుని నామస్మరణ చేయడం జరుగుతుందన్నారు. అయ్యప్ప దీక్ష కఠినమైన నిర్ణయాలతో కూడుకొని ఉండి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను జరిగయని , మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమాలు నిర్వహించిన అయ్యప్ప కమిటీ సభ్యులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధికి దీప దూపా నైవేద్యాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, తాను ఏ స్థాయిలో ఉన్న జమ్మికుంట అయ్యప్పను మరవపోనని అన్నారు.ఈ పడి పూజ కార్యక్రమంలో బ్రహ్మ శ్రీ వెంకటేశ్వర్లు గురు స్వామి ఆధ్వర్యంలో పడిపూజ మహెూత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు సిరిమల్లె జయేందర్, మామిడాల మనోహార్ ,అనుమాస రాజేందర్, ప్రతాప్ రెడ్డి,మిల్కురి తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, ప్రభాకర్ రావు, ఇమ్మడి భాస్కర్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలి

– మున్సిపల్ కమిషనర్ తిరుపతి



**కోరుట్ల మార్చి 26 ప్రజా జ్యోతి:** దుకాణదారులు పండ్ల వ్యాపారులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడవద్దని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ తిరుపతి అన్నారు. మంగళవారం పట్టణంలోని పండ్ల దుకాణాలు, కూరగాయల దుకాణాలు, వీధి వ్యాపారులు మరియు కిరాణా షాపులు మొదలగు వాటిని తనిఖీ చేసి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉపయోగిస్తున్న వారికి జరిమానాలు విధించారు. వీరిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ, వీధి వ్యాపారులు మరియు పండ్ల దుకాణాలు, కూరగాయల దుకాణం యజమానులు, కిరాణా షాపుల వారు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను బహిష్కరించి, పర్యావరణానికి మేలు కలిగే విధంగా సహకరించాలని కోరారు. లేనియెడల భారీ జరిమానాలు విధించి దుకాణాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ అంజయ్య మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## డయాలసిస్ బాధితుడికి వాసవి క్లబ్ ఆర్థిక సాయం

మణుగూరు రూరల్, మార్చ్ 26, ప్రజాజ్యోతి

మణుగూరు పట్టణానికి చెందిన శ్రీనివాసరావు (వేణు) ఫ్లెక్సీ షాప్ లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. డయాలసిస్ కారణంగా అనారోగ్యంతో బాధపడుతూ కాలం వెళ్లదీస్తూ ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతుండగా ఈ విషయం




తెలుసుకున్న మణుగూరు వాసవీ క్లబ్, వాసవీ వనితా వైభవ్ ఆధ్వర్యంలో బాధితునికి 5 వేల ఆర్థిక సాయాన్ని దొసపాటి నాగేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేదలకు శక్తి మేరకు సాయం అందించడంలో వాసవీ క్లబ్ మణుగూరు ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్, వాసవీ వనితా వైభవం ప్రతినిధులు ఐపీసీ బండారు నరసింహారావు, జోన్ చైర్మన్ చిట్టూరి శేషుకుమార్, కేసా రాజేంద్ర ప్రసాద్, బొగ్గవరపు అంజలీ, మిట్టపల్లి శ్యామ్, దింటకుర్తి బ్రహ్మయ్య, చిత్తలూరి రమేశ్, మురహరి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రమాదాలకు యజమాన్యమే బాధ్యత వహించాలి

ఐఎన్టీయుసీ మణుగూరు బ్రాంచ్ ఉపాధ్యక్షులు కృష్ణంరాజు

మణుగూరు, మార్చి 26, ప్రజాజ్యోతి

సింగరేణి లో జరుగుతున్న ప్రమాదాలకి యజమాన్యమే బాధ్యత వహించాలని మణుగూరు ఏరియా ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు కృష్ణంరాజు ప్రకటనలో తెలిపారు. మంగళవారం స్థానిక ఐఎన్టీయూసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో గత నెల రోజులుగా జరుగుతున్న వంటి వరుస ప్రమాదాలకు సింగరేణి యాజమాన్యమే పూర్తి



భాధ్యత వహించాలని అన్నారు. సింగరేణిలో కొంత కాలంగా రక్షణ కమిటీలు నిర్వహించడ%శీ% లేదని, పలురకలా సకులతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. గత కొంతకాలంగా మణుగూరు ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ కు, ఇతర అన్ని విభాగాల అధికారులకు సేఫ్టీ కమిటీలు నిర్వహించాలని చెబుతున్నప్పటికీ ఎవరు స్పందించడం లేదన్నారు. అధికారులకు ఉత్పత్తి పై వున్న శ్రద్ధ కార్మికుల భద్రత పై లేదన్నారు. కొన్ని డిపార్ట్మెంట్ గనులలో కార్మికులు తక్కువగా ఉన్నారని సకుచూపుతు సేఫ్టీ కమిటీ నిర్వహించడం లేదన్నారు. ఇకనైనా కార్మికుల భద్రత దృశ్య, జరుగుతున్న ప్రమాదాల దృశ్య తక్షణమే భద్రతా కమిటీలు నిర్వహించాలని అధికారులను డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ కార్యదర్శులు గట్టయ్య యాదవ్, ఎస్ రాములు, షబిద్దాన్, చీఫ్ ఆర్గనైజర్ సెక్రెటరీ జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## వేబిడ్జ్ కోల్ లారీ లోడింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మణుగూరు, మార్చి 26, ప్రజాజ్యోతి

సింగరేణి వేబ్రిడ్జ్ కోల్ లారీ లోడింగ్, అన్ లోడింగ్ లెవలింగ్ వర్కర్స్ యూనియన్ కార్మికులను సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులుగా గుర్తించి వారికి ఇస్తున్న వేతనాలను అలాగే మెడికల్, ఎంవీటిసి నీ ఉచితంగా సింగరేణి సంస్థ చేయించాలని, సీఎంపిఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరుతూ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ



సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ను వారికి కేటాయించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు జక్కుల రాజబాబు, కృష్ణ, సిహెచ్ శంకర్, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకీ నవీన్, గాండ్ల సురేష్, సుధాకర్, టౌన్ ప్రెసిడెంట్ భువనగిరి శివ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాద్ రెడ్డికి యంపి టికెట్రో ఇవ్వాలని పూజలు

ఇల్లందు, మార్చి 26, ప్రజాజ్యోతి:

కాంగ్రెస అధిష్టానం అలోచించి ఖమ్మం యంపి టికెట్ పొంగులేటి ప్రసాద్



రెడ్డికి కేటాయించాలని కోరుతూ మంగళవారం పిఎస్ఆర్ ఉమ్మడి జిల్లా నాయకులు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలన అద్భుతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ 9 సీట్ల గెలుపులో పొంగులేటి కృషి ఎంతో ఉందని తెలిపారు. కాంగ్రెస్ అధిష్టానం ఆలోచించి పొంగులేటి ప్రసాద్ రెడ్డికి ఖమ్మం ఎంపీ టికెట్ కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఆర్ నాయకులు ఆవునూరు గణేష్, కాంగ్రెస్ నాయకులు సుమిత్ కోరి, పోడుగు రాంబాబు, కొండూరు రాజీవ్ గాంధీ, అయ్యప్ప, ఎర్రబెల్లి రాజశేఖర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు అండగా తుమ్మల తనయుడు యుగంధర్

ఖమ్మం మార్చి 26 ప్రజా జ్యోతి:

ఖమ్మం నగరం లోని 51 వ డివిజన్ ప్రాంత నివాసి ఐనా బత్తుల శ్రీను గారు బెంగుళూర్ లో శ్రికంటిరవా అథ్లెటిక్ స్టేడియంలో 2024 మార్చి 24 వ తేదీ నుండి 26 వ తేదీ వరకు జరిగిన 6 ఇండియన్ ఓపెన్ పారా అథ్లెటిక్ ఛాంపియన్షిప్ - 2024 పోటీలలో పాల్గొనడానికి ఆర్థిక సహాయం కోసం శ్రీ డాక్టర్ తుమ్మల యుగంధర్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి తగిన సహాయం చేసి విజయం తో తిరిగి రా అని ఆశీర్వదించారు..ఐతే బత్తుల శ్రీను గారు ఆ పోటీలలో %ఖీ% -35 విభాగం లో షాట్ పుట్ లో సిల్వర్ మెడల్ సాధించారు.. తన విజయానికి సహకరించిన శ్రీ డాక్టర్ తుమ్మల యుగంధర్ కి ఎంతో ఋణపడి ఉంటానని బత్తుల శ్రీను కృతజ్ఞతలు తెలిపారు.




## జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి

ఖమ్మం ప్రతినిధి మార్చి 26 ప్రజా జ్యోతి

యాసంగి 2023-24 ధాన్యం వరి కోతల షెడ్యూల్ ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు, వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళికపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.



నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, యాసంగి పంట కోతలకు వస్తున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వరి కోతల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరిస్తూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, అధికారులు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం చేయాలని, ఎక్కడా ప్రజా ప్రతినిధులు పాల్గోనవద్దని అన్నారు. ప్రతి జిల్లాలో వరికోతల ననుసరించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు షెడ్యూల్ రూపొందించుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కల్పించాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ తెలిపారు.

యాసంగి పంట కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా 7149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా, టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు సన్నద్ధం చేసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో రైస్ మిల్లులకు రవాణా చేసేందుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎక్కడ తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన అవసరం లేదనే సందేశం రైతుల వద్దకు వెళ్లేలా అవగాహన కల్పించాలని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తేమ శాతంపై విస్తృత అవగాహన కల్పించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైస్ మిల్లర్ల వద్ద హమాలీల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని తీసుకుని వచ్చే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో వరిసాగు చేస్తున్న రైతులకు సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సిఎంఆర్ రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు.

వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డు స్థాయిలో త్రాగునీటి సరఫరాకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, త్రాగునీటి పైప్ లైన్ లీకేజీలు అరికట్టాలని తెలిపారు. జిల్లాలో త్రాగునీటి అవసరాల మేరకు బోరు బావులను, పాత త్రాగునీటి సరఫరా మోటార్లను పునరుద్ధరించాలని, త్రాగునీటి సరఫరా నిమిత్తం అవసరమైన పనులను వెంటనే చేపట్టాలని, ఎక్కడ నిధులకు ఆటంకం లేనందున అత్యంత ప్రాధాన్యతతో త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలని అన్నారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ పరిధిలో ఉన్న త్రాగునీటి వ్యవస్థను ఒకసారి పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు పూర్తిచేయాలని తెలిపారు. త్రాగునీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు సన్నద్ధం కావాలని ప్లాన్ బీ తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి మున్సిపాలిటీలో చివరి వార్డ్, గ్రామాలలో చివరి ప్రాంతం వరకు త్రాగునీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సరఫరాకు సంబంధించిన ప్రతి అంశాన్ని రోజు పర్యవేక్షించాలని, ప్రజలకు నీటి సరఫరా లో అంతరాయం ఏర్పడితే ప్రత్యామ్నయ ఏర్పాట్లు సత్వరమే చేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్య కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మేర ప్యాడి క్లీనర్లు వేయింగ్ యంత్రాలు , తేమ యంత్రాలు, ఇతర సామాగ్రి సన్నద్ధం చేస్తున్నామని, వేసవి దృష్ట్యా అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని, ఎన్నికల దృష్టిలో ఉంచుకొని ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఖరీఫ్ 2023-24 సీజన్ కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ సకాలంలో పూర్తి చేసే విధంగా రైస్ మిల్లులను పర్యవేక్షిస్తా మని అన్నారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు పూర్తి స్థాయి సామర్థ్యంతో నడిచి ప్రతి రోజూ నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు భారత ఆహర సంస్థకు రా రైస్ డెలివరీ సరఫరా చేస్తామని అన్నారు. త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బోర్ వెల్ రిపేర్లు, ఫ్లషింగ్ చేపట్టినట్లు తెలిపారు. హ్యాండ్ పంప్ లు పూర్తి స్థాయిలో పనిచేయునట్లు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్త గా 302 బోర్లు మంజూరు చేశామన్నారు. పాలేరు రిజర్వాయర్ నుండి ఖమ్మం పట్టణానికి నీటి సరఫరా ఉన్నట్లు ఆయన తెలిపారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేనిచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు ఆయన అన్నారు.

ఈ వీడియో సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, డిపిఓ హరికిషన్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, డిఎమ్ సివిల్ సప్లయిస్ శ్రీలత, ఎఫ్సిఐ ఆర్ఎం రంగ ప్రసాద్ నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండలంలో ఇజిఎస్ పనులపై సామాజిక తనిఖీ

కారేపల్లి, మార్చి26, ప్రజా జ్యోతి :

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబందించి సింగరేణి మండల ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం సామాజిక తనిఖీ ఎంపీ ఓ పర్వీన్ కైసర్ అధ్యక్షతన ప్రారంభమైంది. సీతారాంపురం, చిన్నమడంపల్లి ,ఉసిరికాయలపల్లి, గంగారంతండా, గుట్ట కింద గుంపు, పోలంపల్లి, కొత్త కమలాపురం, పాత కమలాపురం, దుబ్బ తండా, వెంకటయ్య తండా, కొత్త తండా, గేట్ కారేపల్లి, రేగుల గూడెం, భాగ్యనగర్ తండా,అపాయి గూడెం పంచాయతీలకు సంబంధించి నివేదికలను సమర్పించారు. సామాజిక తనిఖీ బృందం ఆయా గ్రామాలలో పరిశీలించిన ఉపాధి పనుల పర్యవేక్షణ, నిర్వహణ,

రిజిస్టర్లు సక్రమంగా రాయకపోవడానికి సామాజిక బృందం గుర్తించారు అదేవిధంగా పలు గ్రామాల్లో జరిగిన పనులలో కొలతలు తేడాలలో గుర్తింపుతోపాటు ఇజిఎస్ పనులకు సంబందించి ఉపాధి హామీ కూలీల మస్టర్ల నిర్వహణ సరిగా లేనట్లు కనుగొన్నారు. కొన్ని పంచాయతీలలో నిర్వహించాల్సిన నిర్వహణ తీరు సరిగా లేనట్టు గమనించారు. . 18 పంచాయతీలకు సంబందించి పనుల నివేదికను అందజేసారు. సింగరేణి మండలంలో 41 గ్రామ పంచాయతీలు ఉండగా మిగిలిన గ్రామపంచాయతీలకు సంబంధించి బుధవారం సామాజిక తనిఖీ కొనసాగనున్నది ప్రధానంగా ఆయా పంచాయతీలలో సంబందిత కార్యదర్శులు తమ రికార్డులను సక్రమంగా రాయకపోవడంతో పాటు పరిశీలనకు వచ్చిన సామాజిక బృందం సభ్యులకు కార్యదర్శులు రికార్డులు అందజేయనట్లుగా గుర్తించారు. పంచాయతీలకు సంబందించి అధికారుల పర్యవేక్షణలో నివేదికలను పరిశీలించారు. హరితహారం పథకం కింద



ప్రకృతివనాలు, ఎవెన్యూ ప్లాంటేషన్లో నాటిన మొక్కలకు సంబందించి మొక్కలు చనిపోయిన విషయాన్నిగుర్తించిన తనిఖీ బృందం నివేదికలకు అనుగుణంగా నూతన మొక్కలు నాటాలని డిఆర్డి ఓ ఎడిబి. శిరీష ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి శ్రీదేవి, బి. పవన్ ఏ వి ఓ, ఏపీవో లు పి. అజయ్ కుమార్, డి. మురళి, ఈసీ సుధీర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుగ్రామము నుంచి ఢిల్లీకి ఎదిగిన దూదిపాళ్ల విజయకుమార్

కారేపల్లి, మార్చి 26, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని కొత్త కమలాపురం కుగ్రామం నుంచి ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గా(పీఆర్వో) దూదిపాళ్ల విజయ కుమార్ ఎదగడం అభినందనీయమని హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ పేర్కొన్నారు. హైదరాబాద్లో విజయ కుమార్ను



మంగళవారం కలిసిన డాక్టర్ అశోక్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ విజయకుమార్ చిన్ననాటి నుండి చదువులో, ప్రజా సంబంధాలలో వినూత్నమైన పద్ధతిలో చురుకుగా ఉండేవాడని, ఈనాడు జర్నలిజం స్కూల్కు ఎంపికై ఆసంస్థలో 17 ఏళ్ల పాటు వివిధ ప్రాంతాల్లో ఉప సంపాదకునిగా, స్టాఫ్ రిపోర్టర్గా పని చేశారని తెలిపారు. ఢిల్లీలో ఈనాడు అసిస్టెంట్ చీఫ్ రిపోర్టర్గా ఉన్న సమయంలో ముఖ్యమంత్రి కి పీఆర్వోగా నియామకం కావడం సింగరేణి మండల ప్రజలు, స్వగ్రామమైన కొత్త కమలాపురం ప్రజలందరికీ సంతోష దాయకమని పేర్కొన్నారు.

## ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామా

బి ఆర్ఎస్ జిల్లా నేత బత్తుల శ్రీనివాసరావు.

కారేపల్లి, మార్చి 26, ప్రజా జ్యోతి:

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఖమ్మం పార్లమెంటు నుండి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు పోటీలో ఉంటారని, ఎలాంటి అపోహలను కార్యకర్తలు, నాయకులు నమ్మవద్దని జిల్లా నాయకులు బత్తుల శ్రీనివాసరావు



అన్నారు. మంగళవారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో ఆయన మాట్లాడుతూ గతంలో ఖమ్మం పార్లమెంటు నుండి గెలుపొందిన నామ నాగేశ్వరరావు తిరిగి ఈసారి పార్టీ తరపునుండే పోటీ చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ మారారని అనేకమంది నామా మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారని ,కెసిఆర్ నామాను ఖమ్మం అభ్యర్థిగా ప్రకటించారని అన్నారు. ఈసారి మరింత భారీ మెజార్టీతో ఆయన గెలుపొందడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చీమలపాడు మాజీ సర్పంచ్ మాళోత్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది మొదటి విడత ర్యాండమైజేషన్ ను చేపట్టిను జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి మార్చి 26 ప్రజా జ్యోతి.

రానున్న లోకసభ ఎన్నికల నిర్వహణకై పోలింగ్ సిబ్బంది మొదటి విడత ర్యాండమైజేషన్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ మంగళవారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో చేపట్టారు.



ఈ సందర్భంగా జిల్లాలోని 1459 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి పీవో, ఏపీవో, ఎంవో ల జాబితా సిద్ధం చేయాలన్నారు. వాస్తవ సిబ్బంది ఆవశ్యకతతో పాటు, రిజర్వ్ సిబ్బంది జాబితాలో ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణకు 5840 మంది సిబ్బంది అవసరం ఉండగా, 20 నుండి 30 శాతం రిజర్వ్ సిబ్బందితో కూడిన జాబితా సిద్ధం చేయాలన్నారు. నిబంధనల మేరకు పే స్కెల్, కేటగిరిని బట్టి, పీవో, ఏపీవో, ఓపివో ల నియామకం చేయాలన్నారు. ఎంపికచేసిన సిబ్బందికి సమాచారం అందించి, శిక్షణలో పాల్గొనేలా చర్యలు చేపట్టి, మొదటి విడత శిక్షణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, ఏఎస్వో కిషోర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో భూసేకరణకు సంబంధించి ఇరిగేషన్ మరియు రెవెన్యూ సిబ్బందితో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

ఖమ్మం ప్రతినిధి మార్చి 26 ప్రజా జ్యోతి

జిల్లాలో నీటిపారుదల శాఖకు సంబంధించి భూసేకరణ చర్యలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సీతారామ లింక్ కెనాల్ కు మండలంలో పోలేపల్లి, ఎదులాపురం, గుర్రాలపాడు, గుడిమల్ల గ్రామాల్లో 190 ఎకరాల భూసేకరణ కు




పురోగతిలో ఉన్న ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో భూసేకరణకు సంబంధించి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీటిపారుదల శాఖకు సంబంధించి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్, మున్నేరు రిటెయినింగ్ వాల్ తదితర ప్రాజెక్టుల విషయంలో కావాల్సిన సంబంధించి జూలూరుపాడు, ఏన్కూరు ఎన్ఎస్పీ మెయిన్ కెనాల్ 22 కి.మీ. మేర నిర్మాణానికి 103 ఎకరాల అదనపు భూసేకరణ విషయమై ఎంజాయ్మెంట్ సర్వే చేయాలన్నారు. నాచారం, లింగన్నపేట, ఏన్కూరు గ్రామాల గుండా పోయే కెనాల్ కు భూ సేకరణ వేగవంతం చేయాలన్నారు. మున్నేరు రిటెయినింగ్ వాల్ నిర్మాణం కొరకు ఖమ్మం అర్బన్ మండలంలో ఖమ్మం, బురహాన్ పురం, దానవాయిగూడెం, మల్లెమడుగు, ఖమ్మం రూరల్ చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాయ్మెంట్ విషయంలో తిరిగి నీటిపారుదల, రెవిన్యూ శాఖల అధికారులు జాయింట్ సర్వే చేపట్టి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, నీటిపారుదల శాఖ సిఇ లు విద్యాసాగర్, శ్రీనివాస రెడ్డి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, నీటిపారుదల శాఖ ఎస్ఇ లు, ఇఇ లు, డిఇ లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి తాగునీటికి కొరత లేదు

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రంలో తాగునీటి సరఫరాకు ఏవిధమైన ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే బోరు బావుల ఫ్లషింగ్, పైపుల మరమ్మతులు చేపట్టడం పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. నిర్వహణ పరమైన లోపాలను ఎప్పటికప్పుడు వెంటనే సవరించి నీటి సరఫరాకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతీ రోజు గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సరఫరాపై సంబంధిత క్షేత్ర స్థాయి అధికారులు, నోడల్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించాలన్నారు. వేసవికాల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంజూరు చేసిన పనులన్నీ సకాలంలో పూర్తి చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా ఆపరేషన్, మెయింటెనెన్స్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఇతర రాష్ట్రాలలో ఎదురవుతున్న తాగునీటి సమస్యను



మన రాష్ట్రానికి కూడా అన్వయిస్తూ ఆందోళనకరమైన వార్తా కథనాలు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఈ సారి లోటు వర్షపాతం ఉన్నా, ఇక్కడి ప్రధాన జలాశయాలు, ఎస్సారెస్పీ, శ్రీపాద ఎల్లంపల్లి, నాగార్జున సాగర్‌తో గత సంవత్సరం మాదిరిగానే నీటి మట్టాలున్నందున ఆందోళన అవసరం లేదన్నారు. అయినప్పటికీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లను రూపొందించుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కొన్ని మున్సిపాలిటీలు, గ్రామాల్లో నిర్వహణపరంగా లోపాలొచ్చాయని.. లోపాలను పరిష్కరించినట్లు చెప్పారు. నీటి సమస్యలపై వివిధ మాధ్యమాల ద్వారా వచ్చే వార్తలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ రెండవ వారం అనంతరం రిజర్వాయర్ల నుండి ఎమ్జ్గ÷న్సీ పంపింగ్ ను చేపడతామని సి.ఎస్ తెలియచేసారు. హైదరాబాద్ మహా నగరంలో కూడా సరిపడా నీటి సరఫరా చేస్తున్నామని, అయితే, కమర్షియల్ అవసరాల నిమిత్తం డిమాండ్ ఎక్కువగా ఉందని జలమండలి అధికారులు తెలిపారు.

## నామినేషన్ దాఖలు చేసిన రాధికా శరత్ కుమార్

విరుదునగర్,మార్చి26: దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల తొలి దశలో పోలింగ్ ఏప్రిల్ 19న జరగనుంది. ఇప్పటికే నోటిఫికేషన్ కూడా రిలీజ్ అయ్యింది. ఈ క్రమంలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. తమిళనాడులో తొలి విడతలోనే పోలింగ్ జరగనుంది. దీంతో నామినేషన్ల సందడి మొదలైంది. ప్రముఖ సినీ నటి రాధికా శరత్ కుమార్ బీజేపీ తరఫున ఎన్నికల బరిలోకి దిగారు. ఆమె విరుదునగర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. రాధికా సమర్పించిన ఎన్నికల ఆఫిడవిట్ లో ఆసక్తికర అంశాలు వెల్లడయ్యారు. ఆమె తన ఆస్తుల విలువ 53 కోట్ల 45 లక్షల రూపాయిలుగా పేర్కొన్నారు. రాధికా శరత్ కుమార్ రాడాన్ మీడియా వర్క్స్ ఇండియా లిమిటెడ్ సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. తన వద్ద రూ.33 లక్షల నగదు ఉందని ఎన్నికల అఫిడవిట్ లో వెల్లడించారు. 75 తులాల బంగారం, 5 కిలోల వెడి ఆభరణాలు ఉన్నాయని ప్రకటించారు. 27 కోట్ల రూపాయల చరాస్తులు, 26 కోట్ల రూపాయల స్థిరాస్తులు ఉన్నాయని పేర్కొన్నారు. దాదాపు 14 కోట్ల 79 లక్షల అప్పు ఉందని వివరాలు తెలిపారు. రాధిక భర్త సినీ నటుడు శరత్ కుమార్ గతంలో ఆల్ ఇండియా సమతువ మక్కల్ కట్చి పేరుతో పార్టీని స్థాపించారు. ఇటీవల ఆ పార్టీని బీజేపీలో విలీనం చేశారు. ఈ నేపథ్యంలోనే రాధికాకు విరుదునగర్ లోక్ సభ సీటును కాషాయ పార్టీ ఇచ్చింది.విరుదునగర్ లోక్ సభ స్థానంలో ఆసక్తికర పోటీ నెలకొంది. ఇక్కడ నుంచే దివంగత సినీ నటుడు కెప్టెన్ విజయ్ కాంత్ కుమారుడు విజయ్ ప్రబాకరణ్ పోటీ చేస్తున్నారు. విజయ కాంత్ పార్టీ డీఎండీకేకు అన్నాడీఎంకేతో పొత్తు ఉంది. ఇప్పటికే విజయ్ ప్రభాకరన్ నామినేషన్ కూడా వేశారు. ఎన్నికల అఫిడవిట్ లో తన ఆస్తులను 17 కోట్ల 95 లక్షల రూపాయలుగా పేర్కొన్నారు. 11 కోట్లు 38 లక్షల చరాస్తులు, 6 కోట్ల 57 లక్షల స్థిరాస్తులు ఉన్నాయని ప్రకటించారు. అప్పులను కోటీ 28 లక్షల రూపాయలుగా చూపించారు. ఇప్పుడు విరుదునగర్ లో విజయం ఎవరిదనే అంశంగా హాట్ టాపిక్ గా మారింది. రెండు సినీ కుటుంబాల మధ్య పొలిటికల్ వార్ లో ఎవరు గెలుస్తారనే చర్చ జరుగుతోంది.

## అగ్రరాజ్యం అమెరికాలో ఘోర ప్రమాదం

### నౌక ఢీకొని ఒక్కసారిగా కుప్పకూలిన వంతెన 20 మందికిపైగా గల్లంతు!

బాల్టిమోర్,మార్చి26: మంగళవారం తెల్లవారుజామున అగ్రరాజ్యం అమెరికారులో ఘోర ప్రమాదం జరిగింది. ఓ భారీ నౌక ఢీకొనడంతో ఓ బ్రిడ్జ్ కుప్పకూలింది. దీంతో అందరూ చూస్తుండగానే పదల సంఖ్యలో మనుషులు, వాహనాలు నదిలో పడ్డాయి. అయితే ఈ ప్రమాదంలో ఎంత మంది మరణించారనే విషయం ఇంకా తెలియాల్సి ఉంది. మంగళవారం తెల్లవారుజామున ఒక్కసారిగా అమెరికా ఉలిక్కిపడింది. యూఎస్ లోని బాల్టిమోర్ లో ఉన్న ఫ్రాన్సిస్ స్కాట్ కీ బ్రిడ్ ఒక్కసారిగా కుప్పకూలింది. ఓ భారీ కంటైనర్ బోటు బ్రిడ్ ను ఢీకొట్టింది. దీంతో బ్రిడ్జ్ ఉన్నట్టుండి కూలిపోయింది. పటాపస్కో నదిపై ఉన్న బ్రిడ్జ్ ను సింగపూర్ జెండాతో ఉన్న ఆ నౌక ఢీకొట్టింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో బ్రిడ్జ్ పైన ఉన్న దాదాపు 20 మందితో పాటుగా.. పదుల సంఖ్యలో వాహనాలు నీట మునిగినట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సహాయకచర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అయితే ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు ఎంత మంది మరణించారనే విషయాన్ని అధికారులు ఇంకా వెల్లడించలేదు. సింగపూర్ జెండాతో ఉన్న ఆ నౌక బాల్టిమోర్ నుంచి శ్రీలంకలోని కొలంబోకు వెళ్తున్నది. ఆ నౌకను దాలి అనే పేరుతో పిలుస్తారు. అయితే ఈ దాలి అనే నౌక ఢీకొనడంతో బ్రిడ్జ్ కూలిపోవడంతో దానితో అనుసందానమైన అన్ని దారులను మూసివేసినట్లు మేరీల్యాండ్ ట్రాన్స్ పోర్టేషన్ అధికారులు వెల్లడించారు. రహదారుల మూసివేత కారణంగా భారీగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడినట్లు తెలిపారు. ట్రాఫిక్ ను మరో వైపు దారి మళ్లించారు. అయితే ప్రమాదం జరిగిన దృశ్యాలు దగ్గర్లోని సీసీటీవీలో రికార్డ్ అవ్వగా.. ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# బంగారు మైసమ్మ తల్లి రక్షించు!..

## ఆలయం పేరుతో అడ్డగోలుగా కబ్జా

**బోరున విలపిస్తున్న ప్లాట్ యజమానులు**

**కాపాడే తల్లి పేరుతో ప్లాట్లు స్వాధీనం**

**అంగ బలం, అర్థ బలంతో రెచ్చిపోతున్న స్థానిక నాయకులు**

**కోర్ట్ ఆర్డర్ వారికి కాలి గోటితో సమానం**

**బాధితుల తరుపున సామజిక ఉద్యమకారుల పోరాటం**

**బౌరంపేట్ సతీష్ లే అవుట్ పేరుతో గుడిని అడ్డం పెట్టుకొని దౌర్జన్యం**

కుత్బుల్లాపూర్ మార్చ్ 26(ప్రజా జ్యోతి )

తమకు అండగా ఉంటుంది అనుకున్న ఆ బంగారు మైసమ్మ తల్లి పేరుతో వున్న ఆలయ కమిటీ పెద్దలు తమ గూడు చెదరరగోడుతుంటే కడుపు మాడ్చుకొని రెక్కల కష్టంతో కాసింత భూమి జాగా కొనుకొన్న మధ్య తరగతి ప్రజలు ఆ తల్లి పేరు చెప్పి తమ ప్లాట్లను కబ్జా చేయడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. దుండిగల్ గండి మైసమ్మ మండలం బౌరంపేట్ సర్వేనెంబర్ 254 పార్ట్ టు సర్వేనెంబర్ 260 సతీష్ నగర్ లో రిజిస్ట్రేషన్ ప్లాట్ లలో కూడా దౌర్జన్యం చేస్తున్న భూ కబ్జాదారులతో వారికి సహకరిస్తున్న అధికార యంత్రంగం తో లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారు.



**భూ కబ్జాదారులకు సహకరిస్తున్న మున్సిపల్ సిబ్బంది**

దుండిగల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అత్యుత్సాహం వల్ల లక్షలు నష్టపోయిన సదరు భూ యజమానులు ఏ దిక్కు లేక ఆ బంగారు మైసమ్మ తల్లి అయినా తమ కుటుంబాలను కాపడుతుందా అని ఎదురు చూస్తున్నారు.కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గండి మైసమ్మ మున్సిపల్ పరిధిలో బరంపేట్ లో సర్వేనెంబర్ 254 పార్ట్ నుండి సర్వేనెంబర్ 260 పార్ట్ వరకు 1985లో సతీష్ లే అవుట్ వేయడం జరిగింది అప్పట్లో మధ్య బీద మధ్యతరగ ప్రజలు చాలామంది ప్లాట్లను కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అయితే ఇప్పుడు ఆ వెంచర్లో బంగారు మైసమ్మ గుడి స్థాపించి స్థానికులు పూజలు చేసుకుంటున్నారు అయితే ఇక్కడ ఈ ప్లాట్ యజమానులు అక్కడ ఏదో విధమైన కన్స్ట్రక్షన్ చేద్దామని పోతే లోకల్ నాయకుల చేత గుండాల చేత బెదిరించి వాటిని డెమోలిష్ చేయిస్తున్నారు. సదరు యజమానులందరూ కోర్ట్ కు వెళ్లి కోర్టు ద్వారా ప్రవేశం తెచ్చుకున్నా కూడా లోకల్ మున్సిపల్ అధికారుల చేత డిమాలిష్ చేయించి




నోటిఫికేషన్ జారీ చేస్తున్నారు.

ఈరోజు ప్లాట్ నెంబర్ జి 27 యజమాని రామచంద్రయ్య అనే వ్యక్తి సుమారు 78 సంవత్సరాల వయస్సు ఈ వ్యక్తి తన ప్లాట్లు కాంపౌండ్ వాల్ నిర్మించుకుందామని సామాగ్రి వేసి పనులు చేస్తున్నప్పుడు సదరు మున్సిపల్ అధికారులు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా ఎవరు చెప్తే వచ్చి డిమాలిస్ చేశారనేసి ఇట్టి విషయమై మున్సిపల్ కమిషనర్ దగ్గరికి వెళ్లి కంప్లైంట్ చేయగా కమీషనర్ కి తెలియకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు అని ప్లాట్ యజమాని రామచం ద్రయ్య వాపోయారు, జల్దీయాలి మున్సిపల్ పరిధిలో ఎన్ని భూకబ్జాలు జరుగుతున్నాయి ఎన్ని అనుమతి లేని అంతస్తులు నిర్మిస్తున్న పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు ఖాళీ కాంపౌండ్ వాల్ నిర్మిస్తే వచ్చి డిమాలిస్ చేస్తున్నారని ఇట్టి విషయమై పోలీస్ స్టేషన్లో కూడా కంప్లీట్ చేసి తమకు న్యాయం చేయాల్సిందిగా పత్రిక ముఖంగా తెలియజేశారు.

# టార్గెట్ 14 ఎంపీ సీట్లు..

మొదటిపేజీ తరువాయి..

సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఎన్నికలను రాష్ట్రంలో కాంగ్రెస్ 100 రోజుల పాలనకు రెఫరెండంగా తీసుకోవాలన్నారు. అన్నివర్గాలకు కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. సర్వేల ఆధారంగానే ఎంపీ అభ్యర్థులను ఎంపిక చేస్తున్నామని క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయం సేకరించామని తెలిపారు.సర్వేల ఆధారంగానే చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా రంజిత్‌రెడ్డి, మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థిగా సునీతా మహేందర్‌రెడ్డి, సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా దానం నాగేందర్ ను కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేసిందని రేవంత్ రెడ్డి చెప్పారు.



# తుది దశకు కాంగ్రెస్ అభ్యర్థుల లిస్ట్..

మొదటిపేజీ తరువాయి..

ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. కరీంనగర్ స్థానం తమకే కేటాయించాలని ప్రవీణ్ రెడ్డి, వెలిచాల రాజేందర్



పట్టుబడుతున్నారు. ఇద్దరిలో ప్రవీణ్ రెడ్డికి ఎక్కువ అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. వరంగల్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ మరోసారి రేసులో నిలిచారు. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ గూటికి చేరిన దయాకర్.. ఛాన్స్ ఇస్తే గెలుపుని కానుకగా ఇస్తానని ధీమాగా చెబుతున్నారు. అటు దొమ్మటి సాంబయ్య తనకే సిటివ్వాలని పట్టుబడుతున్నారు. ఖమ్మం బరిలో మంత్రి పొంగులేటి సోదరుడు ప్రసాద్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. హాట్ సీట్ కోసం కూల్‌గా ప్రయత్నాలు చేస్తున్నారట ప్రసాద్ రెడ్డి. అయితే ఇదే స్థానంలో పోటీ చేయాలని భావిస్తున్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని. ఇక భువనగిరి స్థానంపై చాలా ఆశలు పెట్టుకున్నారు చామల కిరణ్ కుమార్. మొన్నటిదాకా కోమటిరెడ్డి లక్ష్మి బరిలో ఉంటారని ప్రచారం జరిగినా.. అందులో ఏమాత్రం నిజం లేదని క్లారిటీ ఇచ్చారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఈ క్రమంలోనే నేనున్నానంటూ సీన్‌లోకొచ్చారు కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి. మల్కాజిగిరి సీటు ఆశలు గల్లంతు కావడంతో భువనగిరికి షిఫ్ట్ కావాలని డిసైడ్ అయ్యారట. దీంతో చామల, కంచర్ల మధ్య పోటీ నెలకొంది. మెదక్‌లో మైనంపల్లి హన్మంతరావు %--% నీలం మధు ఎవరి స్టైయిల్‌లో వాళ్లు సీటు కోసం పైరవీలు చేస్తున్నారట. అటు హైదరాబాద్ సెగ్మెంట్‌లో షబానా తబుస్సుం గట్టి ప్రయత్నాలే చేస్తున్నారట. అలాగే అలీ మస్కటి కూడా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారట. అభ్యర్థుల ఎంపికలో అధిష్ఠానం మాత్రం ఆచితూచి వ్యవహరిస్తోందంటున్నారు కాంగ్రెస్ పార్టీ నేతలు. వ్యక్తిగత పరపతి, ఆర్థిక పరిస్థితి, సామాజిక సమీకరణాలు, సర్వేల ఆధారంగా ఎంపిక ఉంటుందంటున్నారు. కాస్త లేట్ అయినా బీజేపీ, బీఆర్ఎస్‌లకు ధీటైన నేతలు బరిలో నిలుస్తారని నమ్మకంగా చెబుతున్నారు. ఫైనల్‌గా పార్లమెంట్ బరిలో ట్రయాంగిల్ ఫైట్ రసవత్తంగా మారడం ఖాయంగా కనిపిస్తోంది.

## జియోతో పోటీకి సిద్ధమవుతున్న అదానీ?

న్యూఢిల్లీ,మార్చి26: భారతదేశంలో ముఖేష్ అంబానీ జియో ప్రారంభించిన తర్వాత టెలికాం పరిశ్రమలో కొత్త చరిత్ర సృష్టించారు. అప్పటి నుంచి జియో ఏకపక్ష పాలన సాగిస్తోంది. జియో కనెక్షన్లు దేశంలోని ప్రతి మూలకు, గ్రామాలకు గ్రామాలకు చేరుకున్నాయి. జియోకు పోటీగా ఎవరూ లేరని తెలుస్తోంది. అయితే గౌతమ్ అదానీ కంపెనీ మార్కెట్లోకి ప్రవేశించే అవకాశం ఉంది. భారతదేశంలో స్పెక్ట్రమ్ వేలం మే 20 నుండి ప్రారంభమవుతుంది. దీనికి సంబంధించి మార్చి 8న వారికి డీఓటీ నోటీసు కూడా పంపింది. స్పెక్ట్రమ్ వేలంలో పాల్గొనేందుకు అదానీ గ్రూప్ సీఈవో గౌతమ్ అదానీ ఓ సమావేశంలో సూచన చేశారు. ఇందులో మేం పాల్గొంటున్నామని చెప్పారు. అటువంటప్పుడు గౌతమ్ అదానీ 5%+% ఇంటర్నెట్ సర్వీస్ హక్కులను పొందవచ్చని అంచనా. అదేంటంటే ఫాస్ట్ ఇంటర్నెట్ సర్వీస్‌లో అదానీ గ్రూప్ డైరెక్ట్ ఎంట్రీ ఇచ్చింది. దీనికి సంబంధించి గౌతమ్ అదానీ ట్విట్టర్‌లో ఓ ఫోటోను కూడా షేర్ చేశారు. టెలికాం రంగంలోకి ప్రవేశించడంపై ఆయన అధికారికంగా ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. కొన్ని నివేదికలు వారు కొత్త కంపెనీతో అడుగుపెట్టవచ్చని చెబుతున్నారు. అయితే దీనిపై అదానీ కంపెనీ నుంచి ఎలాంటి అధికారిక సమాచారం లేదు. టెలికాం మార్కెట్‌లోకి గౌతమ్ అదానీ ప్రవేశానికి సంబంధించి పెద్దగా ఎలాంటి అప్‌డేట్ లేదు. అయితే గౌతమ్ అదానీ ఇండస్ట్రీలోకి వస్తే ముఖేష్ అంబానీ, సునీల్ మిట్టల్ లాంటి వ్యాపారవేత్తలతో పోటీ పడతాడా? అలాంటి ప్రశ్న తలెత్తుతుంది. గౌతమ్ అదానీ 5%+% ఇంటర్నెట్ సర్వీస్ సెక్టార్‌లో భారీ వాటాను కొనుగోలు చేయాలని భావిస్తున్నారు. అత్యధిక బిడ్డర్ కూడా తదుపరి ప్రాసెస్ చేయడం జరుగుతుంది. అయితే ఇది ఖచ్చితంగా అదానీ గ్రూప్‌ని నేరుగా వేగవంతమైన ఇంటర్నెట్ సర్వీస్ ప్రాసెస్‌లోకి ప్రవేశించేలా చేస్తుంది. గౌతమ్ అదానీ ఈ మార్కెట్‌లోకి ప్రవేశించి ఉచిత ఇంటర్నెట్ సేవలను అందించడం ద్వారా కస్టమర్లను ఆకర్షిస్తారని అంచనా. వాస్తవానికి, ప్రస్తుతానికి, ఇవి కేవలం బయట వినిపించే మాటలేనని, మరో రెండు నెలల్లో పూర్తి స్పష్టత వస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు.

# 40 ఏండ్ల రాజకీయ జీవితంలో నిజాయితీగా ఉన్నా

మొదటిపేజీ తరువాయి..

తనపై కేసులు పెట్టాలని అనేకమంది ప్రయత్నాలు చేశారని తెలిపారు.మంగళవారం) హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శరణ్ చౌదరి అనే వ్యక్తి తనపై ఆరోపణలు చేసినట్లు మీడియాలో చూశానని, తన విచారణలో అతడు బీజేపీలో ఉన్నట్లు తెలిసిందన్నారు. భూముల దందాలు, మోసాలు చేస్తున్నాడని అతడిని బీజేపీ తొలగించిందని చెప్పారు. ఎన్నారైలను కూడా కోట్ల రూపాయాలు మోసం చేసినట్లు తెలిసిందన్నారు. అతని తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. విజయవాడకు చెందిన విజయ్ అనే ఎన్నారై దగ్గర శరణ్ చౌదరి రూ.5 కోట్లు తీసుకున్నాడని చెప్పారు. విజయ్ ఎవరో తనకు పరిచయం లేదని తెలిపారు ఎర్రబెల్లి. ఎన్నారైలు విజయ్‌ని తన దగ్గరికి తీసుకొచ్చారని, పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించాని తెలిపారు.



శరణ్ చౌదరిపై అనేక చీటింగ్ కేసులు ఉన్నాయని, అతనితోపాటు ఆయన భార్య పాస్ పోర్ట్ కూడా పోలీసులు సీజ్ చేశారని చెప్పారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ విజయ్ పంపించిన వీడియోను మీడియాకు చూపించారు. తనకు ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఎలాంటి సంబంధం లేదని విజయ్ అన్నారు. రూ.20 కోట్లు పెట్టుబడి పెట్టాలని శరణ్ చౌదరి కోరాడని, దొంగ డాక్యుమెంట్లు సృష్టించి తమను మోసం చేశాడని చెప్పారు. మా ఫ్రెండ్స్ పై పార్టీ మారమని ఒత్తిడి తెస్తున్నారని..ఎంత ఒత్తిడి తెచ్చిన నేను పార్టీ మారేది లేదని తేల్చిచెప్పారు. రాజశేఖర్ రెడ్డి హయంలో పార్టీ మారమని ఎంతో ఒత్తిడీ, కేసులు పెట్టారు. కావాలని వర్ధన్నపేట నియోజకవర్గాని ఎస్సీ రిజర్వ్డ్ చేశారు అయినా నేను పార్టీ మారలేదని తెలిపారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఓటు నోటుకు కేసు %ా ా% నాకు ఎటువంటి సంబంధం లేదు. వార్త డైవర్ట్ అవుతోందన్నా ఆయన%ా ా% ఓటుకు నోటు కేసు పై స్పదించనన్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌తో ఆఫీసర్ల సొంత పనులు

మొదటిపేజీ తరువాయి..

తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ ద్వారా అధికారులు భారీగా అక్రమ ఆస్తులు కూడబెట్టుకున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో పలువురు అధికారులపై ఎసిబీ ఫోకస్ చేసింది. ఫోన్ ట్యాపింగ్ చేసిన పోలీసు అధికారుల లిస్ట్‌ను ఇప్పటికే ఎసిబీ సిద్ధం చేసినట్లు తెలిసింది. హవాలా ముఠాలు, గోల్డ్ షాప్ వ్యాపారస్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఫోన్లను కూడా ప్రణీత్ రావు అండ్ టీమ్ ట్యాప్ చేసింది. కాల్ రికార్డింగ్స్ విని బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లు దర్యాప్తు బృందం తేల్చింది. బెదిరించడంతో పాటు కేసులు పెడతామని సిటీ పోలీస్ వింగ్ టీమ్ భయభ్రాంతులకు గురి చేసినట్లు కూడా చెప్తున్నారు. విలాసవంతమైన విల్లాల్లో ఈ అధికారులు నివాసం ఉంటున్నట్లు కూడా తెలుస్తోంది. ఆఫీసర్ల ఆర్థిక పరిస్థితిపైనా ఏసీబీ ఆరా తీస్తోంది. మరోవైపు 2018, 2019, 2023 ఎన్నికలతో పాటు ఉప ఎన్నికల్లోనూ ఫోన్లు ట్యాప్ చేసినట్లు తేల్చారు. ఇతర పార్టీలకు చెందిన నగదు ఫ్లోటింగ్‌ను ఎప్పటికప్పుడు ప్రణీత్ రావు అండ్ టీమ్ మానిటర్ చేసినట్లు నిర్ధారించారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో రెండో బాధితున్ని నేనే

మొదటిపేజీ తరువాయి..

ఈ కేసులో అనవసరంగా ఇరికించారన్నారు రఘునందన్ రావు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్‌పై న్యాయ విచారణకు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. పోలీసులు మాఫియాగా ఏర్పడి ట్యాప్ చేశారన్నారు. బీజేపీ ఆఫీస్ సిబ్బంది నుంచి అగ్రనేతల వరకు ట్యాపింగ్ జరిగినట్టు ఆధారాలు ఉన్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. పౌరుల హక్కులు భంగం కలిగేలా గత ప్రభుత్వ హయాంలో అధికారులు ప్రవర్తించారని తెలిపారు.అనుమతి లేకుండా ఫోన్ ట్యాపింగ్ చేశారన్నారు. బ్లాక్ మెయిల్ చేసి కోట్లు వసూళ్లు చేశారని స్పష్టం చేశారు. నారాయణగూడ బ్యాంక్‌లో డబ్బులు డ్రా చేసి వస్తుంటే, ఫోన్ ట్యాప్ చేసి మరీ తమ పార్టీ క్లర్క్‌లను పట్టుకున్నారని తెలిపారు. కేసీఆర్ నేర సామ్రాజ్యంపై సమగ్ర విచారణ చేపట్టాలి ఆయన డిమాండ్ చేశారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967